
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
కడప
బుధవారం 2 ఆగస్టు 2017



క్రిష్ణవేణి (ఫైల్)

భాష తెలియని దైన్యం

ఆరునెలల శిక్షకు... మూడేళ్లు సౌదీ జైల్లో

పుల్లంపేట మండలం మల్లంవారిపల్లెకు చెందిన పుటికల క్రిష్ణవేణి సౌదీలో హత్యానేరంపై జైలుకు వెళ్లింది. తమ వాదన వినిపించుకునేందుకు న్యాయమూర్తులు అవకాశం కల్పించినా కూడా తెలుగు తప్ప మరో భాషరాని ఈమె మూడేళ్లుగా జైలులో మగ్గుతోంది. ఇటీవల ఇస్లామిక్ షరియా న్యాయమూర్తులు తెలుగు మాట్లాడే అనువాదకుడి ద్వారా ఆమె వాదనను తెలుగు నుంచి అరబ్బీ భాషలోకి అనువదించి న్యాయస్థానానికి నివేదించారు. వాదనలు విన్న న్యాయస్థానం, యాజమాని హత్యానేరం ఆరోపణను తోసిపుచ్చింది. హత్యానేరం రుజువైతే సౌదీలో శిరచ్ఛేదనం విధిస్తారు. రోగిని చూసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందంటూ కృష్ణవేణికి 6 నెలలు శిక్ష విధించారు. ఇప్పుడు ఆమె శిక్షాకాలం పూర్తయి స్వదేశానికి రావడానికి ఎదురుచూస్తోంది.

వివరాలు మెయిన్‌ ఎడిషన్‌ లో

● మోక్షం కలగని ఝరికోన ప్రాజెక్టు కాల్వలు ● తొలుత రూ.52 కోట్లతో ప్రతిపాదనలు
● ఇప్పుడు మళ్లీ రూ. 90 కోట్లకు పెరిగిన అంచనా వ్యయం ● రూ.38 కోట్ల అదనపు భారం



జమ్ముతో నిండిన రిజర్వాయర్ తూము

కరువు ప్రాంతమైన సుండుపల్లె ప్రాంత రైతులకు సాగునీరు, సుండుపల్లె, రాయచోటి మండలాలకు తాగునీటిని సరఫరా చేయడానికి ఉద్దేశించిన ఝరికోన ప్రాజెక్టు ఎందుకూ కొరగాకుండా పోయింది. ఈ ప్రాజెక్టును మొత్తం రూ.32 కోట్ల వ్యయంతో పూర్తి చేయగా, కాల్వల నిర్మాణాన్ని అప్పట్లో వదిలేశారు. తర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాల్వల నిర్మాణానికి రూ. 52 కోట్లతో ప్రతిపాదించినా.. మోక్షం కలగలేదు. ఇప్పుడు తాజాగా రెండు నెలల కిందట మళ్లీ రూ. 90 కోట్ల వ్యయం అంచనాతో కాల్వల నిర్మాణానికి సంబంధించి అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే... ఈ ప్రతిపాదనలకూ మోక్షం లభించడం లేదు. కళ్లెదుట ప్రాజెక్టు ఉండీ.. అందులో నీళ్లుండీ కూడా రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోతోంది. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు కాల్వల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలకు ఆమోదం లభించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ప్రాజెక్టు వ్యయం రూ. 32 కోట్లు

కాల్వలకు కావాలి రూ. 90 కోట్లు

ఆంధ్రజ్యోతి, కడప ప్రతినిధి కథనం 6లో



గంగపేరూరులో విజృంభించిన అతిసారం

6 లో

● 50 మందికి పైగా అస్వస్థత
● వైద్యం కోసం పరుగులు తీస్తున్న బాధితులు



16 లో

కడపలో ఎమ్మార్ టీకాను ప్రారంభిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు

ఎమ్మార్ టీకాను ప్రారంభించిన కలెక్టర్

జిల్లాలో మంగళవారం నుంచి ప్రారంభమైన మీజల్స్, రూబెల్లా టీకా కార్యక్రమం జిల్లావ్యాప్తంగా మొదటిరోజు ప్రశాంతంగా ముగిసింది. కడప నగరంలోని గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ బాబూరావునాయుడు ఎమ్మార్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

తేనీటి గొడవ... యూసీఐఎల్‌లో సమ్మె

వేముల మండలంలోని యురేనియం కార్పొరేషన్‌ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) పరిశ్రమలో పనులు నిలిచిపోయాయి. ఈ పరిశ్రమలో ఒక టీ కప్పుతో తుఫాన్‌ చెలరేగింది. యూసీఐఎల్‌లో పనిచేసే ఓ ఉద్యోగి టీ బాగలేదని క్యాంటీన్‌ లో పనిచేస్తున్న బాయ్ ముఖంపై చల్లడం... యాజమాన్యం ఆ ఉద్యోగిని సస్పెండ్ చేయడం సమ్మె వరకు దారితీసింది. చినికిచినికీ గాలివానై యురేనియం కర్మాగారంలో శుద్ధి పనులు ఆగిపోయాయి.

తుమ్మలపల్లెలోని యురేనియం కర్మాగారం



6 లో

గాల్లో.. అయ్యవార్లు

● ఖాళీలు లేక డీఈవో పూలింగ్‌లో 175 మంది ● లాంగ్వేజీ పండిట్‌లే అధికం

కడప, ఎర్రముక్కపల్లె : ప్రభుత్వ విద్యావిధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తే ప్రామాణికం. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోస్టులు కొనసాగించే పరిస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన రేషనలైజేషన్ లో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో మిగులు ఉపాధ్యాయులు వచ్చారు. తాజాగా జరుగుతున్న బదిలీల్లో సర్దుబాటు చేసినప్పటికీ వందల సంఖ్యలో మిగులు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇదే కొనసాగితే కొత్త నియామకాలు జరగకపోవచ్చని తెలుస్తోంది. రేషనలైజేషన్ కారణంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలలను కొనసాగించడం, విలీనం చేయడంతో ఉపాధ్యాయుల మిగులు ఏర్పడింది. 2017-18 విద్యా సంవత్సరంలో రేషనలైజేషన్ కారణంగా ప్రాథమిక పాఠశాలల విలీనం, ప్రాథమికోన్నత పాఠశాలల అప్‌గ్రేడేషన్ చేయడంతో 422 మంది ఎస్‌జీటీలు మిగులు ఉన్నట్లు గుర్తించారు. వ్యాయామ ఉపాధ్యాయులు 23 మంది, లాంగ్వేజీ పండిట్లు 86 మంది మొత్తం 175 మంది మిగులు ఉపాధ్యాయులను గుర్తించారు. వీరంతా డీఈవో పూలింగ్‌లోకి చేరుకున్నారు.

భాషోపాధ్యాయులే అధికం

జిల్లా విద్యాశాఖాధికారి పూలింగ్‌లో భాషోపాధ్యాయులే అధిక సంఖ్యలో ఉన్నారు. అప్‌గ్రేడేషన్ పై ప్రభుత్వం అవకాశం కల్పించినా జిల్లాలో ఇంకా ఆ ప్రక్రియ జరగలేదు. దీంతో తప్పనిసరి బదిలీ అయి బదిలీ కావాల్సిన వారు కోరుకునేందుకు ప్రదేశాలు లేకపోవడంతో పూలింగ్‌లో ఉండాల్సి వస్తుంది. పదోన్నతి జరిగితే వారి స్థానాలు కోరుకునే అవకాశం దక్కేది. ముందుగా అప్‌గ్రేడ్ చేసి అనంతరం బదిలీలు చేపట్టి ఉంటే న్యాయం జరిగేదన్న అభిప్రాయాన్ని ఆయా ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులదీ అదే పరిస్థితి.

66 మంది ఎస్‌జీటీలు

2017-18 విద్యాసంవత్సరంలో రేషనలైజేషన్ కారణంగా ప్రాథమిక పాఠశాలలు విలీనం, ప్రాథమికోన్నత పాఠశాలల అప్‌గ్రేడేషన్ చేయడంతో 422 ఎస్‌జీటీలు మిగులు ఉపాధ్యాయులు వున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల్లో 232 మందిని సర్దుబాటు చేశారు. మిగతా 190లో మరో 124 మందిని వివిధ పాఠశాలల్లో కొనసాగించారు. అయినా 66 మంది ఎస్‌జీటీలు డీఈవో పూలింగ్‌లోకి వెళ్లక తప్పలేదు.

సబ్జెక్టుల వారీగా డీఈవో పూలింగ్‌లో

లాంగ్వేజీ పండిట్లకు సంబంధిత తెలుగు ప్రభుత్వ 9 మంది డీఈవో పూలింగ్‌లో చేరారు. ప్రభుత్వ హిందీ 2, తెలుగు జడ్పీ 44 మంది, హిందీ 31 మంది పూలింగ్‌లో వున్నారు. పీఈటీలకు సంబంధించి 23 మంది, ఎస్‌జీటీలకు సంబంధించి 66 మంది మొత్తం 175 మంది డీఈవో పూలింగ్‌లో ఉన్నారు.

ఆధారాలుంటే చుక్కల

పట్టా భూములకు పరిహారం

కడప ఆర్డీవో చినరాముడు



గాలివీడు: సోలార్‌కు కేటాయించిన భూముల్లో చుక్కల పట్టాల భూములకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సరైన ఆధారాలు ఉంటే పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కడప ఆర్డీవో చిన్నరాముడు తెలిపారు. తూముకుంటలో సోలార్‌కు కేటాయించిన భూముల రైతులతో చుక్కల పట్టాల భూముల పరిహారం చెల్లింపుపై మంగళవారం స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు ద్వారా భూములు కోల్పోయిన రైతులందరికీ పరిహారం అందించి న్యాయం చేస్తామని, రైతులు ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా ఇచ్చారు. ప్రధానంగా చుక్కల పట్టాల భూముల రైతులు వంశపారంపర్యంగా 12 సంవత్సరాలుగా సాగు చేసుకొంటూ రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేర్లు నమోదు అయిన వారికి ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. చుక్కల పట్టాల భూములను క్రయ, విక్రయాల ద్వారా పొందిన రైతులు రిజిష్టర్ నకల్లు ఉన్న ప్రస్తుతం అనుభవంలో ఉన్న రైతులకు పరిహారం అందుతుందన్నారు. అయితే ఈ చుక్కల పట్టాల భూములపై ప్రభుత్వం ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో కమిటీని నియమించిందని చుక్కల పట్టాలపై కమిటీల నిర్ణయం మేరకు తహసీల్దార్లు చర్యలు తీసుకొంటారని, రైతులందరికీ నష్టపరిహారం చెల్లించేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భవానీ, సర్వేయర్ బాలాజీ, వీఆర్‌వో శివ, మాజీ సర్పంచ్ వీరభద్రప్పనాయుడు, రైతులు కదిరినాయుడు, రామచంద్రారెడ్డి, గూడుసాబ్, రాంమోహన్‌నాయుడు, ఆంజనేయులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు క్రీడాపాఠశాల విద్యార్థులు



పతకాలు సాధించిన క్రీడాకారులతో ప్రత్యేకాధికారి

కడప, స్పోర్ట్స్ : గత నెల 28, 29వ తేదీలలో విశాఖపట్నం ఉక్క స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఎంపికలలో చక్కటి ప్రతిభ కనబరచిన క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 4 నుంచి 6 వరకు ఆగ్రాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరి ఎంపికపై పాఠశాల ప్రత్యేకాధికారి నటరాజరావు తైక్వాండో శిక్షకుడు బండారు చంద్రమోహన్ రావు, సిబ్బంది అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన వారిలో బి.నిత్యశ్రీ, ఎం.శైలజ, పి.ఝాన్సీ (బంగారు), దేవిశ్రీ (సిల్వర్), స్వామి, జ్యోతి, గౌతమ్‌నాయక్‌లు వున్నారు. జాతీయస్థాయికి ఎంపికైన వారిలో బి.నిత్యశ్రీ, ఎం.శైలజ, పి.ఝాన్సీ వున్నారు.

వచ్చే ఏడాది మార్చి వరకు

ఉచిత దివ్యదర్శనం

శంకర్‌బాలాజీ, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్



Interview ఇంటర్వ్యూ

కడప, సెవెన్‌రోడ్స్

ఈ సంవత్సరం మార్చి నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దివ్యదర్శనానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికి 21 మండలాల నుంచి భక్తులకు 8 పుణ్యక్షేత్రాలలో దర్శనం చేయించామని వచ్చే మార్చి నాటికి లక్ష్యం పూర్తి చేస్తామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్‌బాలాజీ తెలిపారు. రవాణా, వసతి, భోజనం ఉచితంగా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూ ఇలా...

ప్రశ్న : దివ్యదర్శనం విశిష్టత ఏంటి ?

జవాబు : ఎస్సీ, ఎస్టీ, బీసీ తెగలకు చెందిన భక్తులకు పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్ళి దైవదర్శనం చేయించడం దివ్యదర్శనం ఉద్దేశం. అందరికీ దైవదర్శనం చేయించే ఇలాంటి కార్యక్రమం ఎంతో విశిష్టతతో కూడుకున్నది.

ప్రశ్న : జిల్లాలో దివ్యదర్శనం ద్వారా ఎంతమందికి అవకాశం కల్పిస్తున్నారు ?

జవాబు : మండలం నుంచి 200 మందిని ఉచిత దర్శనం కోసం తీసుకెళుతున్నాం.

ప్రశ్న : లక్ష్యం ఎంత ?

జవాబు : మండలం నుంచి 200 మంది చొప్పున 50 మండలాల నుంచి పది వేల మందిని దర్శనానికి తీసుకెళ్లడం లక్ష్యం.

ప్రశ్న : ఏయే పుణ్యక్షేత్రాలలో దర్శనం చేయిస్తారు ?

జవాబు : రాష్ట్రంలోని ప్రధాన పుణ్యక్షేత్రాలైన మహానంది, శ్రీశైలం, త్రిపురాంతకం, విజయవాడ కనకదుర్గమ్మగుడి, పెద్దకాకాని, సింగరకొండ, తిరుమల, తిరుచానూరులలో దైవ దర్శనం చేయిస్తాం. ఒక్కొక్క మండలం నుంచి నాలుగు బస్సుల ద్వారా 200 మందిని ఉచితంగా వసతి, భోజనం కల్పిస్తూ దర్శనం చేయిస్తాం.

ప్రశ్న : ఇప్పటి వరకు ఎన్ని మండలాలు, ఎంత మందికి దర్శనం చేయించారు .

జవాబు : జిల్లాలో ఇప్పటి వరకు 21 మండలాల్లో పూర్తి చేశాం. 4200 మందికి దర్శనం చేయించాము.

ప్రశ్న : లక్ష్యం ఎప్పటికి పూర్తి కావచ్చు ?

జవాబు : ఈ సంవత్సరం మార్చి నుంచి ప్రారంభమైన ఈ దివ్యదర్శనం వచ్చే సంవత్సరం మార్చితో ముగుస్తుంది. అప్పటికి లక్ష్యం మేర పది వేల మందికి దివ్యదర్శనం చేయిస్తాం.

క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కడప, ఐటీఐసర్కిల్ : జిల్లాలోని షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం స్పెషల్ కమిషన్ గిరిజన శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆదివాసీ ఆరోగ్యం అనే కార్యక్రమాన్ని మంగళవారం పక్కీరుపల్లెలో ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివాసీ ఆరోగ్యం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గిరిజన విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి లలితాబాయి ప్రతినిధులు లక్ష్మీనరసయ్య, శౌరీరెడ్డి, సురేష్, ఉదయకుమార్, వసతి గృహ పర్యవేక్షకులు సుబ్బమ్మ, వెంకటసుబ్బయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

వత్తలూరు అడవుల్లో తమిళ తంబీలు

రెండు రోజుల కిందట అడవిలోకి ప్రవేశించారని సమాచారం

200 మంది కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు



తమిళ తంబీల కోసం గాలిస్తున్న పోలీసులు (పాతచిత్రం)

పుల్లంపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు ముమ్మర చర్యలు చేపట్టి పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంగా రైల్వేకోడూరు, తిరుపతి, కడప ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. అటవీ శాఖ, టాస్క్‌ఫోర్స్, లోకల్ పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించి తనిఖీ చేపడుతున్నారు. ఇంత కట్టుదిట్టమైన నిఘా తనిఖీలు పెట్టినా తమిళ కూలీలు అడవుల్లో చొరబడుతున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ పుల్లంపేట కేంద్రంగా ఉండి అంతర్జాతీయ స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి సహా ఆయన అనుచరులు ఎక్కువగా ఎర్రచందనం అక్రమ రవాణా చేసి కోట్లు గడించిన విషయం విదితమే. గంగిరెడ్డి సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని జైల్లో పెట్టారు. దీంతో ఈ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ పూర్తిస్థాయిలో నిలిచిపోయిందని అధికారులు అనుకున్న సమయంలో ప్రస్తుతం తమిళ కూలీలు మండలంలోని వత్తలూరులో చొరబడడం బట్టి చూస్తే స్మగ్లింగ్ అంతర్లీనంగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో పోలీసులు పలువురిని విచారించి కొందరిపై కేసులు కూడా నమోదుచేశారు. అప్పట్లో కొందరు తప్పించుకుని బయటపడినట్లు కూడా సమాచారం. ప్రస్తుతం తమిళ కూలీలు చొరబడడం చూస్తే స్థానికుల సహకారం ఉందని అనుమానాలు బలపడుతున్నాయి. రెండు రోజుల క్రితం చెన్నై నుంచి వచ్చే ఎగ్మోర్ ట్రైనX లో 200మంది తమిళ కూలీలు రాజంపేటలో దిగి వత్తలూరు వైపు వెళ్ళారని పోలీసుల సమాచారంలో బయటపడింది. ఓ తమిళ కూలీ పట్టుబడడంతో అతన్ని విచారిస్తే వత్తలూరు ప్రాంతం వైపు వెళ్ళినట్లు పోలీసులు తెలుసుకున్నారు. దీంతో పుల్లంపేట ఎస్ఐ చెన్నకేశవులతో సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి కొందరు సిబ్బందితో కలిసి వత్తలూరు అడవుల్లోకి వెళ్ళి గాలింపు చర్యలు ముమ్మరంగా చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్ పోలీసులకు సవాల్‌గా మారడంతో స్థానికంగా గతంలో స్మగ్లింగ్‌కు పాల్పడిన వారిని కూడా ప్రస్తుతం పూర్తిస్థాయిలో విచారిస్తారని విశ్వసనీయసమాచారం. పుల్లంపేట పరిసర ప్రాంతంలో ఇప్పటికీ కొందరు స్మగ్లర్లు తిరుగుతున్నారని, ముందుగా వారిని విచారిస్తే నిజానిజాలు తెలిసే అవకాశం ఉంది. గ్రామంలో పెద్దమనుషులుగా చలామణి అవుతూ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారనే ఆరోపణలపై కూడా పూర్తిగా విచారించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ఇటువంటి వారిపై కూడా పోలీసులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. ఏదేమైనా పూర్తిగా పుల్లంపేట మండలంలో తమిళ కూలీలు వత్తలూరు అడవుల్లో చొరబడడం పోలీసులకు సవాల్‌గా మారింది చెప్పవచ్చు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

మైలవరం: బోదపల్లె వాసి 17 ఏళ్ల బాలికకు ఆగస్టు 2న వివాహం జరుగుతుందన్న సమాచారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సైరాభాను, ప్రభావతమ్మ, రెవెన్యూ సిబ్బంది వివాహాన్ని అడ్డుకున్నారు. బోదపల్లె బాలికకు అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువకుడితో వివాహం చేయనున్నట్టు పెద్దలు నిశ్చయించారు. విషయం ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందడంతో బాలిక తల్లిదండ్రులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఐసీడీఎస్ సిబ్బంది కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లు దాటిన తర్వాతే వివాహం జరిపించాలన్నారు. లేని పక్షంలో చట్టపర చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భార్యను హత్యచేసిన కేసులో భర్త అరెస్టు



నాగేష్‌ను అరెస్టు చేసిన కొండాపురం సీఐ, ఎస్ఐలు

కొండాపురం: ఏకలవ్యనగర్‌కు చెందిన నాగమ్మ (30) అనే మహిళను హత్యచేసిన కేసులో నాగేష్‌ను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య, ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి సర్కిల్ కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగమ్మకు నాగేష్‌తో 2003లో ప్రేమ వివాహమైందన్నారు. వీరిద్దరూ కొంతకాలం అన్యోన్యంగా గడిపేవారన్నారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు సంతానం కలిగారన్నారు. పందుల వ్యాపారం చేసే నాగేష్ ఎక్కువభాగం బయట గడిపేవారన్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని ఓ వ్యక్తితో భార్య వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు నాగేష్ గుర్తించాడు. ఈ నేపథ్యంలో అతనితో తరచూ బయటకు వెళ్లేది. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన నాగేష్ 2016 జూనX 2న నాన్న సుబ్బన్న, అన్నకుమారుడు రమేష్‌తో కలిసి పొట్టిపాడు-బెడుదూరు మధ్య చిత్రావతి నదిలో నాగమ్మను గొంతు నులిమి చంపి నదిలోనే పూడ్చారు. నాగమ్మ కనిపించకపోవడంతో తరచూ మరొక వ్యక్తితో వేరేచోట ఉందని నాగేష్ చెబుతుండేవాడు. నాగమ్మ సోదరునికి అనుమానం రావడంతో ఈ ఏడాది జూలై 11న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో నాగేష్‌ను విచారించిన పోలీసులు కేసుఛేదించి నాగమ్మను నాగేష్ హత్యచేశాడని ఇందుకు మరో ఇద్దరు సుబ్బన్న, రమేష్ సహకారం తీసుకున్నాడని సీఐ, ఎస్ఐలు విరించారు. నాగేష్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ఈ హత్యలో నాగేష్ వాడిన బైకును కూడా స్వాధీన పరుచుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తాల్లప్రొద్దుటూరు ఎస్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇవీ కార్మిక సంక్షేమ ఫలాలు



కడప, అర్బన్: ఆంధ్రప్రదేశX రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమార్థం ఆంధ్రప్రదేశX కార్మిక సంక్షేమనిధి చట్టం (1987) ద్వారా నిధిని ఏర్పాటు చేసింది. దానిని నిర్వహించేందుకు సంక్షేమ మండలిని ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలు, మోటార్ రవాణా సంస్థలో సొసైటీలు, ట్రస్టుల్లో పని చేస్తున్న కార్మికులను ఈ చట్టం పరిధిలోకి తెచ్చింది. సంక్షేమనిధికి చట్ట పరిధిలో వున్నప్రతి సంస్థ యజమాని, కార్మికుని తరపున రూ. 100 వార్షిక చందా కింద సంక్షేమ నిధికి యజమాని వాటా రూ. 10 కార్మికుని వాటా రూ. 30 చెల్లించేలా చట్టాన్ని రూపొందించారు. ఈ విధమైన చెల్లింపుతో వచ్చిన మొత్తాన్ని కార్మిక సంక్షేమ మండలి అర్హులైన కార్మికులకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది.

సంక్షేమ పథకాలు ఇలా...

కార్మికుల కుమార్తె లేదంటే మహిళ కార్మికురాలు వివాహ సందర్భంగా రూ. 20 వేలు మూడేళ్ల వరకు ఫిక్సెడ్ డిపాజిట్టు రూపంలో అందజేస్తారు. కార్మికుడు, కార్మికురాలు ప్రమాదంలో మరణించినచో రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తారు. కార్మిక సంక్షేమ మండలి నుంచి రూ. 3 లక్షలు, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం నుంచి రూ. 2 లక్షలు అందించబడుతుంది. సహజ మరణం పొందిన కార్మికుని కుటుంబ సభ్యులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయ అందించబడుతుంది. అంత్యక్రియల ఖర్చులకు రూ. 10 వేలు చెల్లిస్తారు. కార్మికుడు ప్రమాదవశాత్తు అంగవైకల్యం కలగితే రూ. 2.50 లక్షలు పాక్షికంగా అంటే 25 శాతం నుంచి 40 శాతం అంగవైకల్యం కలిగితే రూ. లక్షా 25 వేలు 41 నుంచి 49 శాతం జరిగితే రూ. లక్షా 75 వేలు 450 శాతం ఆపైన జరిగితే రూ. 2.50 లక్షలు సహాయం అందిస్తారు. మహిళా కార్మికురాలికి ప్రసూతి సహాయం రూ. 10 వేలు అది ఇద్దరు పిల్లల వరకు మాత్రమే అందిస్తారు. కార్మికులకు దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స నిమిత్తం వైద్య సహాయం కోరకు ఆపరేషనX లేదంటే చికిత్స రూ. 50 వేలు ఆర్థిక సహాయ అందిస్తారు. దీర్ఘకాలిక వ్యాధులంటే గుండె, కాలేయం, క్యాన్సర్, బ్రెయినX ట్యూమర్, పక్షవాతం, కిడ్నీ, హిస్ట్రోక్టమి, ట్రామా, ఎయిడ్స్ వ్యాధులకు ఈ ఆర్థిక సహాయం అందిస్తారు. కార్మికుల పిల్లలకు విద్య ప్రోత్సాహంగా ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు పాలిటెక్నిక్‌కు రూ. 5 వేలు, ఇంజనీరింగ్, మెడిసినX , లా, అగ్రికల్చర్, మెటర్నిటీ నర్సింగ్, హార్టికల్చర్‌లో బీఎస్సీ, బీఎంఎంఎస్, బీడీఎస్, డీయామ్ఎల్‌టీ, ఎయ్ఎల్‌టీ, బివిఎస్‌సి, బిఫార్మసి, ఎంపార్మసి, బీసీఎ, ఎంసీఎ, బీబీఎ, యంబీఎ, డీహెచX ఎంఎస్ చదివిన విద్యార్థులకు రూ. 10 వేలు ఉపకార వేతనంగా అందిస్తారు. వికలాంగులైన కార్మికుల పిల్లలను ప్రోత్సహించేందుకు ఏ తరగతి లేదంటే కోర్సు చదువుతుంటే ఏడాదికి రూ. 10 వేలు స్కాలర్‌షిప్ అందజేస్తారు. కార్మికుడు లేదంటే కార్మికుడి భార్య, లేదంటే కార్మికురాలి భర్త కుటుంబ నియంత్రణ ఆపరేషనX చేయించుకుంటే రూ. 5 వేలు ప్రోత్సాహం కింద ఇస్తారు. కార్మికుల్లో స్ఫూర్తిని నింపేందుకు ఏటా క్రీడోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మేడేకి బహుమతులు అందిస్తారు.

ఇంట్లో అగ్నిప్రమాదం

మంటలు ఆర్పిన అగ్నిమాపకసిబ్బంది



ప్రమాదంలో కాలిపోయిన టీవీ, కంప్యూటర్ తదితర వస్తువులు



మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రైల్వేకోడూరు: పట్టణంలోని కొత్తజబజారు వీధిలో మందల సుబ్రహ్మణ్యం ఇంట్లో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపకేంద్రం అధికారి నెల్లూరుసుబ్బరాజు తన సిబ్బందితో హుటాహుటిన వచ్చి మంటలు పక్కఇంటికి వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఇంట్లోని విద్యుత్ తీగలు షార్ట్‌సర్క్యూట్‌కావడంతో మంటలు చెలరేగాయి. ఇంట్లోని సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు భయపడి వెలుపలికి వచ్చేశారు. ఇంట్లో కంప్యూటర్, టీవీ, బట్టలు, తదితర వస్తువులు కాలిపోయాయని బాధితుడు వివరించారు. సుమారుగా రూ.25వేలు నష్టం వాటిల్లిందని అగ్నిమాపక కేంద్రం అధికారి సుబ్బరాజు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ శ్రీనివాసులు, సిబ్బంది శివయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తసంజీవరాయుడికి ప్రత్యేక పూజలు

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ క్షేత్రపాలకుడిగా కొలువు దీరి ఉన్న భక్తసంజీవరాయుడికి శ్రావణ మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారిని పంచామృతాలతో అభిషేకించి నూతన పట్టువస్త్రం, పూలమాలలు, వడమాలలతో అలంకరించారు. నివేదన సమర్పించి సహస్ర నామార్చనలు, ఆకుపూజలు, మహామంగళ హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు, యాత్రికులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.



వారిది రామలక్ష్మణుల బంధం

● విధి వక్రీకరించిన వేళ.. ● ఏడాదిలోనే గునిపాటి రామయ్య, కేశవులు కిడ్నీ వ్యాధితో కన్నుమూత

రాజంపేట : మాజీపార్లమెంట్ సభ్యుడు గునిపాటి రామయ్య సోదరులంటే తెలియనివారుండరు. రామయ్య సోదరుడు మాజీ సర్పంచX గునిపాటి కేశవులు రెండు రోజుల కిందట అనార్యోంతో మరణించడంతో బుధవారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ముగ్గురాళ్ళ గనులకు తల్లిలాంటి మంగంపేట గ్రామంలో అత్యంత నిరుపేద కుటుంబంలో మాజీ ఎంపీ గునిపాటి రామయ్య, ఆయన అన్న మాజీ సర్పంచX గునిపాటి కేశవులు జన్మించారు. గునిపాటి కేశవులు మంగంపేట గ్రామ సర్పంచX గా, గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూనే రైల్వేకోడూరు నియోజకవర్గంలో మంచి గుర్తింపు కలిగిన నాయకులుగా ఎదిగారు. ఆయన సోదరుడు గునిపాటి రామయ్య ఎంపీగా గెలుపొంది పార్లమెంట్‌లో అడుగు పెట్టడంతో అప్పటి నుంచి వారి కుటుంబం ఉన్నత స్థాయికి ఎదిగింది. వారి తల్లి దోశల అంగడి పెట్టి వారిని పోషించారు. అటువంటి కడుపేద కుటుంబం నుంచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రముఖ కాంట్రాక్టర్ ముగ్గురాళ్ళ వ్యాపారస్తునిగా గునిపాటి రామయ్య మంచి గుర్తింపు పొందారు. ఈ సమయంలో వారిపై రాష్ట్ర రాజకీయ నేతల దృష్టి పడింది. వెనువెంటనే గునిపాటి రామయ్యకు రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. తెలుగుదేశం పార్టీ నుంచి గునిపాటి రామయ్య మాజీ కేంద్ర మంత్రి ఎ.సాయిప్రతాప్‌పై గెలుపొంది రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు. గునిపాటి రామయ్య కిడ్నీ వ్యాధితో అకాల మరణం చెందగా అది జీర్ణించుకోలేక ఆయన అన్న మాజీ సర్పంచX గునిపాటి కేశవులు అనారోగ్యంతో అసువులుబాసారు. అన్న కేశవులకు ముందు కిడ్నీ వ్యాది సోకగా ఆ తరు వాత తమ్ముడు రామయ్యకు సోకింది. అయితే ముందు తమ్ముడు రామయ్య ఆ వ్యాధితో మరణించగా తదనంతరం కేశవులు చనిపోయారు. గత ఎంపీ ఎన్నికల్లో టీడీపీ తరపున రామయ్యకే టిక్కెట్టు ఖరారు కాగా ఆఖరు నిమిషంలో ఆ స్థానాన్ని బీజేపీకి కేటాయించడంతో ఆయన పోటీ చేయలేకపోయారు. ఉచ్ఛస్థితికి చేరుకునే సమయంలో ఒక్క సారిగా ఆ కుటుంబాన్ని విధి వక్రీకరించడంతో ఇరువురు అన్నదమ్ములు దివంగతులైయ్యారు.



గునిపాటి రామయ్య, కేశవులు (ఫైల్‌ఫొటో)

గునిపాటి సోదరులది రామలక్ష్మణుల సంబంధం

అన్న కేశవులు అంటే తమ్ముడు రామయ్యకు పంచప్రాణాలు. ఒక సారి ఒంటిమిట్ట కల్యాణోత్సవం జరిగే సమయంలో రామయ్య ఎంపీగా అక్కడికి హాజరయ్యారు. అక్కడ జరిగే వేడుకలను శ్రీవారి కల్యాణాన్ని, ఆలయాన్ని రంగురంగుల విద్యుతX దీపాలతో అలంకరించిన వైనాన్ని వచ్చినజన సమూహాన్ని చూసి మా అన్న చూస్తే ఎంత సంతోషపడతాడో అని అంటూనే తన వాహనాన్ని మంగంపేటకు పంపి గంట లోపల తన అన్నను ఆలయానికి పిలిపించుకున్నాడు. తనకు ఎక్కడ సన్మానాలు జరుగుతున్నా తన అన్నను పక్కనే పెట్టుకొని నా ఉన్నత స్థితికి మా అన్నే కారణం.. అంటూ కీర్తించేవాడు. అదే క్రమంలో తమ్ముడు రామయ్య ఎంపీ అయ్యాడంటే అతని కష్టమే ఈ స్థానానికి చేర్చిందంటూ తమ్ముడు గురించి ఎన్నో గొప్పలు చెప్పుకునేవాడు. ఈ విధంగా మంగంపేట అభివృద్ధిలోనూ, రైల్వేకోడూరు రాజకీయాల్లోనూ అన్నదమ్ములు అందరి తలలో నాలుకలగా మారారు. ఈ స్థితిలో వారి మరణం ఈ ప్రాంతంలోనే కాక జిల్లాలోనూ కంటతడి పెట్టించింది.

అర్హులను గుర్తించేందుకే హౌసింగ్ గ్రామసదస్సులు

సుండుపల్లె: అర్హులను గుర్తించేందుకే హౌసింగ్ గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ మోహన్‌క్రిష్ణ తెలిపారు. మండలంలోని చిన్నగొల్లపల్లె, పొలిమేరపల్లె గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన హౌసింగ్ గ్రామ సదస్సులో 40 దరఖాస్తులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గతంలో వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పంచాయతీల పరిధిల్లో సర్వే నిర్వహించారు. అందులో భాగంగా నిజమైన అర్హులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సదస్సులు నిర్వహించిందన్నారు. ఈ గ్రామ సదస్సులో గతంలో దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలు సక్రమంగా ఉన్నాయా? లేదా? బ్యాంకు ఖాతాలు ఉన్నాయా? లేదా? అని నిజమైన అర్హులను గుర్తించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బుధవారం ఉదయం మడితాడు జిల్లా పరిషత్ హైస్కూల్ (ఉర్దూ)లో కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

ఒంటిమిట్టలో 4న వరలక్ష్మీ వ్రతం

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఈ నెల 4వ తేదీన సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ పర్యవేక్షకుడు లక్ష్మీనాగ రాజు తెలిపారు. 2వ శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కావున మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి వ్రతంలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలని ఆయన కోరారు.

భర్తను హత్య చేసిన భార్యకు రిమాండ్

రాజంపేట టౌన్ : రాజంపేట పట్టణంలోని బలిజపల్లె గంగిరెడ్డిపాలెంలో నివాసమున్న ధర్మిశెట్టి హరి(38)ని భార్య సుజాత రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసిన కేసులో మంగళవారం పట్టణ పోలీసులు సుజాతను అదుపులోకి తీసుకొని అనంతరం కోర్టుకు హాజరుపరిచారు. కోర్టు ఆమెను రిమాండ్‌కు తరలించమని ఆదేశించిందని పట్టణ పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజంపేట టౌన్ : మండల పరిధిలోని ఎర్రబల్లి హైవేపై సోమవారం కారు, లారీ ఢీకొన్న సంఘటనలో ఓ గుర్తు తెలియని మృతి చెందినట్లు మన్నారు ఎస్ఐ మహేష్ మంగళవారం తెలిపారు. ఈ ఘటనలో సంఘటనా స్థలంలోనే ఒకరు మృతి చెందగా తాళ్ళపాక గ్రామానికి చెందిన వెంకటేశ్వరరాజు అనే వ్యక్తి గాయపడి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తూ ఉండగా చనిపోయాడని ఎస్ఐ తెలిపారు. అయితే సంఘటనా స్థలంలో అక్కడికక్కడే మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలియరాలేదని, అతనికి సంబందించి సెల్‌ఫోనX , షర్టుపె సింబల్ ఏమీ లేదన్నారు. ఇతను వయసు 40 నుంచి 45సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతదేహాన్ని రాజంపేట ఆసుపత్రిలోని మార్చురీ గదిలో ఉంచామని ఇతనికి సంబందించిన బంధువులు వస్తే మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు.

నేడు గునిపాటి కేశవులు అంత్యక్రియలు

ఏర్పాట్లపై చర్చించిన కుటుంబీకులు, గ్రామపెద్దలు



కేశవులు అంత్యక్రియలకు స్థల పరిశీలనపై చర్చిస్తున్న గ్రామపెద్దలు, కుటుంబసభ్యులు

ఓబులవారిపల్లె : సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మంగంపేట మాజీ సర్పంచX గునిపాటి కేశవుల అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నారు. ఆమేరకు మంగళవారం గ్రామ పెద్దలు, కుటుంబీకులు స్థల పరిశీలన చేశారు.

రాజంపేట మాజీ పార్లమెంట్ సభ్యుడు స్వర్గీయ గునిపాటి రామయ్య సమాధి పక్కనే కేశవులు కోరిక మేరకు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. రాష్ట్ర నాలుగో నెంబర్ రహదారి శ్రీ చెన్నకేశవ ఆలయం వద్ద సుమారు ఎకరా స్థలం గునిపాటి కుటుంబీకులు కేటాయించారు. ఈ స్థలంలోనే మాజీ ఎంపీ రామయ్య సమాధి నిర్మించారు. రామయ్య మృతి సందర్భంగా నామరణాంతరం తమ్ముడి సమాధి పక్కనే తనకూ ఏర్పాటు చేయమని అప్పట్లో బంధువులకు కేశవులు తెలిపారు. అన్నదమ్ముల అనుబంధానికి, ఆత్మీయతకు అనుబంధానికి మారు పేరుగా సమాధి నిర్మించనున్నారు. ఇప్పటికే ఆ స్థలంలో రూ.50లక్షల వ్యయంతో సుందరంగా అలంకరించి యత్రాస్థలంగా ఏర్పాటు చేశారు. గునిపాటి కేశవులు కోరిక మేరకు వాస్తు పరిశీలకుని పిలపించి స్థలాన్ని పరిశీలించారు. వాస్తు ప్రకారం రామయ్య సమాధి పక్కనే కేశవులు అంత్యక్రియలు జరిపి సమాధిని సుందరీకరించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఇందుకోసం గ్రామ పెద్దలు గల్లా శ్రీనివాసులు, కల్లా చలపతి, అనుమలగుండం చంద్రమోహనX , రైల్వేకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జోగినేని మణి, కేశవులు తనయుడు గునిపాటి చెన్నరాయుడు, రామయ్య తనయుడు గునిపాటి కిరణ్‌కుమార్‌లతో చర్చలు జరిపారు. గ్రామ పెద్దల సలహాలు సూచనలు మేరకు సమాధి ఏర్పాటుకు సంసిద్దత వ్యక్తంచేశారు. గునిపాటి సోదరుల కాంస్య విగ్యహాలు ఏర్పాటు చేసి ఘాట్‌ను సుందీరకరంచాలని గునాపాటి తనయులు స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

నందలూరు : కువైతX లో రోడ్డు ప్రమాదంలో ఊటుకూరు వాసి చింతల క్రిష్ణయ్య మృతి చెందిన విషయం విదితమే. దీంతో బాధితుడి కుటుంబానికి కువైతX ఆంధ్ర సేవా సమితి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షుడు ఎద్దల విజయసాగర్ చేతుల మీదుగా 30వేల రూపాయలను ఆర్థిక సాయాన్ని మృతుడి భార్య భార్య చింతల వెంకటలక్షుమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆంధ్ర సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ 5నెలల క్రితం కువైతX లో ఆంధ్ర సేవా సమితిని ఎద్దల విజయసాగర్ ప్రారంభించారనిఈ సంస్థ ద్వారా పేద ప్రజలకు, అనాథలకు, భర్తను కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. వృద్ధాశ్రమాలలోనూ హత్యరాల పుణ్యక్షేత్రంలో ఉత్సవ సమయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆంధ్ర సేవా సమితి అధ్యక్షుడు భైరిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, గౌరవ సలహాదారుడు కోడూరు వెంకట్, కన్వీనర్ కాతోళ్ల సుబ్ర మణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర సేవా సమితి కువైతX సభ్యులు రెడ్డితేజ, వెంకటసాయి వరప్రసాద్, సాయికృష్ణ, చందు, మస్తానX , విశ్రాంతి ఉపాధ్యాయులు జంగంశెట్టి సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ రాయితీని కొనసాగించాలి

రాజంపేట రూరల్ : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ రాయితీని కొనసాగించాలని రాజంపేట కాంగ్రెస్ ఇనX చార్జి పూలభాస్కర్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం రోజుకొక కొత్త కొత్త నిర్ణయాలతో పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, వంట గ్యాస్‌కనెక్షనX ఆర్భాటంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1000రూపాయలు ఇచ్చి, ఇప్పుడు గ్యాస్ రాయితీని నిలుపుదల చేయడం దారుణమన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల బతుకులతో ఆట్లాడుకుంటోందని ధ్వజమెత్తారు.

వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాలు

రాజంపేట టౌన్ : ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాలు తప్పవని ఎంఆర్‌పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు రాజంపేటలో ఎంఆర్‌పీఎస్ నాయకులు చేస్తున్న దీక్ష మంగళవారానికి 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోవడం బాధాకరమన్నారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.


దీక్షలో ఎంఆర్‌పీఎస్ నాయకులు

చిన్నారుల సంక్షేమానికే ఎంఆర్ వ్యాక్సినX


రాజంపేటలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై మాట్లాడుతున్న ఆర్డీవో వీరబ్రహ్మం

రాజంపేట : చిన్నారుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సినX వేస్తున్నట్లు రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం పేర్కొన్నారు. రాజంపేట పట్టణంలోని రాజు స్కూల్, రీజెన్సీ నలందా పాఠశాలలో మంగళవారం మీజిల్స్, రూబెల్లా టీకాను విద్యార్థులకు మెడికల్ అధికారి డాక్టర్ సానె శేఖర్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది వేశారు. ముందుగా రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం ఎంఆర్ వ్యాక్సినX ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సినX ను వేయించాలన్నారు. అనంతరం నర్సరీ నుంచి పదవవ తరగతి వరకు ప్రతి విద్యార్థికి వ్యాక్సినX ను వేశారు. 13టీములతో 52మంది వైద్య సిబ్బందిచే టీకాను వేశారు. వేసిన విద్యార్థులకు మార్క్ గుర్తు, సర్టిఫికెట్లు ఇచ్చామని మెడికల్ అధికారి డాక్టర్ సానె శేఖర్ తెలిపారు. అలాగే అన్ని పాఠశాలలో ఈ టీకాను వేస్తామన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ డీఎంహెచX వో డాక్టర్ నాగరాజు, డాక్టర్లు శేఖర్, శివకుమార్, వైద్యసిబ్బంది, డాక్టర్ సుధాకర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెనX వడ్డె రమణ, రీజెన్సీ నలందా సీఏవో ప్రవీణ్‌కుమార్, టీడీపీ పట్టణాధ్యక్షులు సంజీవ రావు, అబ్దుల్లా, రీజెన్సీ పాఠశాల ఉపాధ్యాయులు, రాజు పాఠ శాల హెచX ఎం మోహనX రెడ్డి, రాఘవరాజు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు వేయించాలి

సిద్దవటం : 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ తప్పకుండా ఎంఆర్ టీకా వేయించాలని సొసైటీ అధ్యక్షుడు జగదీష్ కుమార్‌రెడ్డి పీహెచX సీ వైద్యాధికారి వర్ధనX రెడ్డికోరారు. మండల పరిధిలోని పి.కొత్తపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మీజిల్స్, రూబెల్లా టీకా కార్యక్రమాన్ని సహకార సంఘం అధ్యక్షుడు ప్రారంభించారు. అనంతరం ఆ పాఠశాలలో విద్యార్థులు 140 మందికి ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విలువైన టీకాను ప్రభుత్వం పిల్లల కోసం ఉచితంగా మంజూరు చేసిందని టీకా వేయించుటలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కోరారు.

1021 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

సుండుపల్లె: మిజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణలో భాగంగా మంగళవారం సుండుపల్లె పీహెచ్‌సీ పరిధిలో 1021 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు సుండుపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సమీరా తెలిపారు. ఈ సందర్భంగా సుండుపల్లె, జీకేరాచపల్లె ఉన్నత పాఠశాలతో పాటు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌పై ఎటువంటి అపోహలు వద్దని సెప్టెంబర్ 8వ తేదీ వరకు వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. రాయవరం పీహెచ్‌సీ పరిధిలో 81 మంది పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను వేశారు.

నందలూరులో 12వందల మంది విద్యార్థులకు..

నందలూరు : మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోని దాదాపు 1200మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినX వేసినట్లు తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల నందలూరు జిల్లా పరిషతX ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, నందలూరు ప్రాథమిక పాఠశాల (మెయినX) అరుంధతవాడలలోని పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినX విద్యార్థులకు వేశామన్నారు. 100మంది విద్యార్థులకు ఒక్కొక్క టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీడీఎంహెచX వో నాగరాజు, సీహెచX వో పిల్లిపిచ్చయ్య, పీహెచX ఎనX షంషాద్‌బేగం, హెల్త్ సూపర్‌వైజర్ జయరామయ్య, విజయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.


ఒంటిమిట్టలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న అధికారులు


సుండుపల్లె ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారులు


నందలూరులో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది


సిద్దవటంలో ఎంఆర్ టీకా ప్రారంభిస్తున్న జగదీష్‌కుమార్‌రెడ్డి

తట్టు, రూబెల్లా వ్యాధులను తరిమికొడదాం

ఒంటిమిట్ట : పిల్లలకు ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధులను తరిమికొట్టేందుకు అందరూ సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎంపీడీవో వెంకటప్రసాద్, వైద్యాదికారి రాజశేఖర్, ఎంఈవో వెంకటసుబ్బయ్యలు పిలుపునిచ్చారు. ఒంటిమిట్టలోని జడ్పీ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం వారు ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి పిల్లలకు తప్పకుండా ఎంఆర్ వ్యాక్సినX వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎనX ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత కోసమే దివ్యదర్శన యాత్ర


జెండా ఊపి దివ్య దర్శనం యాత్రను ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారి సుబ్బారావు

సిద్దవటం: ప్రజల్లో భక్తిభావం పెంపొందించి ఆధ్యాకత నెలకొల్పేందుకే ప్రభుత్వం దివ్వదర్శనం యాత్రను చేపడుతోందని దేవాదాయ దర్మాదాయ సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్య సమరసత సేవా ఫౌండేషనX జిల్లా ప్రచారక్ బి.వి.కృష్ణలు పేర్కొ న్నారు. సిద్దవటంలోని రంగనాయకస్వామి ఆలయం నుంచి దివ్యదర్శనం యాత్ర మంగళవారం ప్రారంభమైంది. హిందువులలోని పేద భక్తులు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలను దర్శించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం దివ్యదర్శనం యాత్ర అమలు చేసిందని వారన్నారు. దేవాదాయ శాఖా ఆధ్వర్యంలో సిద్దవటం నుంచి దివ్యదర్శన యాత్రకు దాదాపు 196మంది భక్తులతో 4బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. మొదట రంగనాయక స్వామి ఆలయంలో భక్తులకు పలుసూచనలు, సలహాలు ఇచ్చి మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బారావు, దేవాదాయ శాఖ అధికారులు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ జిల్లాలో 4నెలల మునుపు సుండుపల్లె మండలంలో దివ్యదర్శన యాత్ర ప్రారంభమైందన్నారు. ఇప్పటికే జిల్లాలో 21వ యాత్రగా సిద్దవటం నుంచి మహానంది, శ్రీశైలం, త్రిపురాంతకం, విజయవాడ, సింగరాయికొండ, తిరుమల, తిరుచానూరు ప్రాంతాలలోని ఆలయాలను దర్శించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క భక్తుడికి 3500రూపాయలు ఖర్చు అవుతుందని, ఇది ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. సేవా ఫౌండేషనX జిల్లా ధర్మా ప్రచారక్ పలు ఆలయాల కార్యదనిర్వహణాధికారులు శ్రీధర్, శేషారెడ్డి, మధుసూధనX రెడ్డి పాల్గొన్నారు.

ఏపీఎస్పీ ఆర్‌ఎస్‌ఐ సుబ్బరాజు సేవలు మరువలేనివి

సిద్దవటం : మండల పరిధిలోని ఏపీఎస్పీ 11వ బెటాలియనX రిజర్వ్ ఇనX స్పెక్టర్ సుబ్బరాజు సేవలు మరువలేనివని 11వ బెటాలియనX కమాండెంట్ రాజకిశోర్‌బాబు తెలిపారు. ఏపీఎస్పీ 11వ బెటాలియనX రిజర్వ్ ఇనX స్పెక్టర్ పదోన్నతి పొందిన నెలరోజులకే పదవీ విరమణ చేశారని. చిట్వేలి మండలంకు చెందిన ఈయన 1978 నిజాంబాద్ 7వ బెటాలియనX లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారన్నారు. 1997లో హెడ్‌కానిస్టేబుల్‌గా సిద్దవటం శివారులోని 11వ బెటాలియనX కు బదిలీ అయ్యారని 2009లో ఆర్‌ఎస్‌ఐగా జూలై 1వ తేదీన పదోన్నతి పొందారన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి బెటాలియనX లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో బెటాలియనX కమాండెంట్ రాజాకిశోర్‌బాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మంచి సేవలు అందించినప్పుడు ఉన్నత అధికారుల నుంచి ప్రశంసలు పొందుతారన్నారు. సన్మాన సభలో కమాండెంట్ అసిస్టెంట్ కమాండెంట్ కేశవరెడ్డి మరికొందరు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు కుటుంబ సభ్యులు, బెటాలియనX సిబ్బంది పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు పట్టివేత

నందలూరు : ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి గుట్కా ప్యాకెట్లను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాయంత్రం 7.30గంటల సమయంలో నాయుడుపల్లె రైల్వేగేటు వద్ద బీటు తిరుగుతుండగా నాగిరెడ్డిపల్లెకు చెందిన బద్రిసూరి అనే వ్యక్తి మోటారు బైకుపై సంచుల్లో ఏదో తీసుకొని వెళుతుండగా తాము ఆపగా అక్కడి నుంచి పరారవ్వడానికి ప్రయత్నించాడని అన్నారు. దీంతో తాము వెంబడించి పట్టుకొని బ్యాగుల్లో పరిశీలించగా గుట్కా ప్యాకెట్లు ఉన్నాయని అన్నారు. దీంతో ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది రఘురామయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

రాజంపేట

సమద్ :నిన్నుకోరి
సుదర్శన్ :నాకు నేనే తోపు తురుము
పీవై : ఫిదా
బీఎస్: డిజె
(దువ్వాడ జగన్నాథమ్)
ఎన్ఎస్ఆర్:గౌతమ్‌నంద

ప్రాజెక్టు వ్యయం రూ. 32 కోట్లు
కాల్వలకు కావాలి రూ. 90 కోట్లు

కడప, ఆంధ్రజ్యోతి

కరువు ప్రాంతమైన సుండుపల్లె మండల రైతుల ప్రయోజనం కోసం నిర్మించిన ఝరికోన ప్రాజెక్టు పనులు పూర్తయి ఆరేడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు కాలువలకు మోక్షం లభించలేదు. ప్రాజెక్టు పూర్తయినా రైతుకు వీసమెత్తు ప్రయోజనం చేకూరడం లేదు. ఈ ప్రాజెక్టు కాలువ పనులు చేపట్టేందుకు అటు ప్రభుత్వం, ఇటు ప్రజాప్రతినిధులు కానీ సరైన దృష్టి పెట్టకపోవడమే ఇందుకు కారణం. తాజాగా రెండునెలల క్రితం రూ. 90 కోట్ల అంచనా వ్యయంతో కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే.. ఆ ప్రతిపాదనలు కూడా ప్రభుత్వామోదానికి నోచుకోలేదు. ఈ పరిస్థితుల్లో ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాయచోటి ప్రాంతంలోని సుండుపల్లె మండలానికి సాగునీటితో పాటు రాయచోటి, సుండుపల్లె ప్రాంతాలకు తాగునీరిచ్చేందుకు వీలుగా ఆరేడేళ్ల క్రితమే రూ. 32 కోట్ల వ్యయంతో ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయినా కూడా కాల్వల నిర్మాణం జరగకపోవడంతో రైతుకు ఏమాత్రం ప్రయోజనం చేకూరలేదు. ఈ ప్రాజెక్టుకు రెండు నెలల క్రితం రూ.90 కోట్లతో కుడి, ఎడమ కాలువలు నిర్మించేందుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే ఆ ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం ఆమోదానికి నోచుకోలేదు.


ఝరికోన ప్రాజెక్టు కట్ట

రూ.32 కోట్ల ప్రాజెక్టుకు రూ.90 కోట్లతో కాలువలు

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిధుల వ్యయం భారీగా పెరిగింది. రూ.32 కోట్లతో ఝరికోన ప్రాజెక్టు పూర్తయితే ఇప్పుడు కాలువలు తవ్వేందుకు రూ.90 కోట్లు వెచ్చించాల్సి వుంది. ప్రాజెక్టు పూర్తయిన తరువాత 2013లో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ కాలువ పనులు చేపట్టేందుకు రూ.52 కోట్లతో శిలాఫలకం వేశారు. అప్పటికీ సవరించిన అంచనాలతోనే ఈ ఎస్టిమేట్లు వేయడంతో కాలువ పనులు రూ.52 కోట్లకు చేరాయి. కాలువ పనులు శంకుస్థాపనకే పరిమితమై ఇప్పటి వరకు పనులు జరగలేదు. దీంతో రెండు నెలల క్రితం తాజాగా మరోసారి సవరించిన అంచనాలతో సుమారు రూ.90 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. కుడి, ఎడమ కాలువలు నిర్మించేందుకు రూ.90 కోట్లు, గేట్లు పటిష్టంగా లేకపోవడంతో వాటిని పటిష్టపరచేందుకు రూ.24 లక్షలతో కూడా ప్రతిపాదనలు పంపారు. కాలువలేలేని ప్రాజెక్టు గేట్ల పరిస్థితి అలా వుంచితే సుమారు ఆరేడేళ్ల క్రితం పనులు పూర్తయిన ఈ ప్రాజెక్టుకు కాలువలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఇప్పటికైనా ఈ కాలువ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి త్వరితగతిన పూర్తి చేయకపోతే ఈ అంచనాలు మరింత పెరిగే అవకాశాలు వున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టు కంటే మూడురెట్లు అధికంగా ప్రతిపాదించిన ఈ కాలువ పనులకు ముందు ముందు మరిన్నినిధులు వెచ్చించాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వుంది.

5 వేల ఎకరాలకు సాగునీరు

కరువు ప్రాంతమైన సుండుపల్లె మండలంలో సుమారు 5 వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందుతుంది. చిత్తూరు జిల్లాలో కూడా సమీప ప్రాంతానికి తాగునీరిచ్చేందుకు కూడా ఈ ప్రాజెక్టును ఉపయోగించుకోవచ్చు. సుండుపల్లె మండలంలో సాగునీరు అందించాలంటే కుడి కాలువ 9 కి.మీ. ఎడమ కాలువ 14 కి.మీ. పూర్తి చేయాల్సి వుంది. మరి ఇప్పటికైనా రైతాంగానికి ఝరికోన ప్రయోజనం కల్పించేందుకు ఈ ప్రాజెక్టు కాలువలను ప్రాధాన్యక్రమంలో తీసుకొని పూర్తి చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తారేమో వేచిచూడాలి.

గంగపేరూరులో విజృంభిస్తున్న అతిసారం


గంగపేరూరులో డయేరియా బాదితులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నాగరాజు

ఒంటిమిట్ట

ఒంటిమిట్ట మండలం గంగపేరూరు గ్రామంలో అతిసార వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధిబారిన పడి సుమారు 50 మంది వరకు అస్వస్థతకు గురయ్యారు. గ్రామంలోని కల్లూరిమల్లయ్య, కల్లూరి వెంకటమ్మ, కల్లూరి రోషయ్య, కొటారి సుబ్బరాయుడు, కె.లక్షుమ్మ, స్వర్ణలత, సుజాత, నీలమ్మ, వీరశేఖర్, విజయలక్ష్మీ, నాగసుబ్బారెడ్డిలతో పాటు మరో 40 మందికి పైగా బాధితులు వాంతులు, విరేచనాలతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఒంటిమిట్ట, కడపలోని ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. అలాగే బాధితులు కె.లక్షుమ్మ, కల్లూరి మల్లయ్య, స్వర్ణలతలకు వాంతులు, విరేచనాలు అధికం కావడంతో 108 ద్వారా కడప రిమ్స్‌కు తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. మరో 15 మంది బాధితులకు ఒంటిమిట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెలైన్‌ బాటిళ్లు ఎక్కించి వైద్యం చేశారు. కొందరు బాధితులకు వాంతులు, విరేచనాలు అధికం కావడంతో సొమ్మసిల్లి మంచానికే పరిమితమయ్యారు. ఒక్కో ఇంటిలో నలుగురు దాకా వ్యాధి బారిన పడిన వారు ఉన్నారు. అయితే నాగుల పుట్టకు పెట్టిన చలువపిండి తినడం వల్ల వాంతులు, విరేచనాలు అయ్యాయని కొందరు అంటుండగా, ఏటినీరు తాగడం వల్ల కలుషితమై అతిసార వ్యాధి ప్రబలుతోందని మరి కొందరు చెబుతున్నారు.

గంగపేరూరులో పర్యటించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నాగరాజు మంగళవారం మధ్యాహ్నం మండలంలోని గంగపేరూరు గ్రామాన్ని సందర్శించి వ్యాధిగ్రస్తులతో మాట్లాడారు. వ్యాధి నివారణకు మందులు అందజేశారు. కొందరు బాధితులను ఒంటిమిట్ట, కడపలోని ప్రభుత్వ ఆసుపత్రులకు 108 ద్వారా తరలించారు. అతిసార వ్యాధిని అరికట్టేందుకు రెండు రోజులపాటు గంగపేరూరులోనే ఉచిత వైద్యం ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యసిబ్బందిని ఆదేశించారు.

ముర్రుపాలతో శిశువుకు ఆరోగ్యం

కడప, రిమ్స్

అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రిపాలు ఇవ్వడం వలన ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరుగుతుందని చిన్న పిల్లల వైద్య నిపుణులు ప్రొఫెసర్ విజయఆనంద్‌బాబు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం రిమ్స్ శిశుసంజీవిని (ఎస్ఎన్‌సీయూ) విభాగంలో గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రిమ్స్ సూపరింటెండెంట్ గిరిధర్, ఆర్ఎంఓ వెంకటశివ, గైనకాలజీ విభాగాధిపతి లక్ష్మీసుశీల, పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీధర్‌ల ఆధ్వర్యంలో వారికి ముర్రిపాల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విజయ ఆనంద్‌బాబు మాట్లాడుతూ ప్రసవం అయిన అరగంట లోపు శిశువుకు తల్లిపాలు (ముర్రిపాలు) అందించాలన్నారు. గర్భిణీ సమయంలో తల్లి తీసుకున్న పోషక ఆహారం, ఔషధాలు తద్వారా శిశువుకు అంది ఆరోగ్యంగా ఉండేందుకు సహకరిస్తాయన్నారు. సాధారణంగా ప్రసవానంతరం తల్లికి 40 మిల్లీలీటర్ల ముర్రిపాలు వస్తాయని ముర్రిపాలను పిల్లలకు ఇచ్చినప్పుడే తల్లిలో పాల ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొన్నారు. అంతేగాకుండా తల్లికి కూడా ముర్రిపాలు ఇవ్వడం వలన ఆరోగ్యంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే శస్త్రచికిత్స నిర్వహించిన బాలింతలు శిశువుకు ముర్రిపాలు అందించవచ్చున్నారు. శస్త్ర చికిత్స సమయంలో పాల మీద ప్రభావం చూపిన మందులు మాత్రమే వాడతామని పేర్కొన్నారు. ఎటువంటి అపోహలకు పోకుండా శిశువుకు ముర్రిపాలను తప్పకుండా అందించాలని సూచించారు. తద్వారా శిశువుకు, తల్లికి శ్రేయస్కరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్స్ వైద్యులు మస్‌రూమ్, కరుణాకర్, పీజీ వైద్యులు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయ ఆనంద్‌బాబు

తేనీటి గొడవ.. యూసీఐఎల్‌లో సమ్మె

- టీ బాగాలేదని క్యాంటీన్‌ బాయ్‌పై చల్లిన ఉద్యోగి
- ఆ ఉద్యోగిని సస్పెండ్ చేసిన యాజమాన్యం
- సమ్మెకు దిగిన యూసీఐఎల్ ఉద్యోగులు
- ఆగిన యురేనియం శుద్ధి పనులు

పులివెందుల

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలం ఎం.తుమ్మలపల్లె వద్ద నిర్మించిన యూసీఐఎల్‌లో మరోసారి సమ్మె మొదలైంది. సోమవారం సాయంత్రం యూసీఐల్‌లో పనిచేసే ఓ ఉద్యోగి అక్కడే ఉన్న క్యాంటీన్‌ లో టీ తాగేందుకు వెళ్లాడు. టీ బాగాలేదని ఆ ఉద్యోగి అక్కడ పనిచేస్తున్న బాయ్ ముఖంపై దాన్ని విసిరికొట్టాడు. దీంతో గొడవ మొదలైంది. ఆ ఉద్యోగి చేష్టలను క్యాంటీన్‌ నిర్వాహకులు యూసీఐల్ దృష్టికి తీసుకెళ్లారు. దీనితో యూసీఐఎల్ ప్రతినిధులు ఆ ఉద్యోగిని సస్పెండ్ చేశారు. ఒక్కసారిగా ఉద్యోగుల్లో అలజడి మొదలైంది. అప్పటికే కొన్ని రోజుల క్రితం క్యాంటీన్‌ విషయమై ఉద్యోగులకు, యాజమాన్యానికి మధ్య కొంత ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంటూ వచ్చింది. వెంటనే యూసీఐఎల్ ఉద్యోగులు ఉన్నఫలంగా సోమవారం రాత్రి నుంచి సమ్మెకు దిగారు. దీనితో కర్మాగారంలో ముడియురేనియం శుద్ధి కార్యక్రమం ఆగిపోయింది. మంగళవారం ఉద్యోగులకు, యూసీఐఎల్‌కు మధ్య ఒకదఫా చర్చలు కూడా సాగాయి. చర్చలు విఫలం అవడంతో సమ్మె కొనసాగుతోంది. యూసీఐఎల్ యాజమాన్యం ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తోందని, ఉద్యోగుల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఇది తేలే వరకు సమ్మె విరమించేది లేదని తెగేసి చెబుతున్నారు. దీంతో సోమవారం రాత్రి నుంచి ఇప్పటి వరకు యూసీఐఎల్ సమ్మె కొనసాగుతోంది. గతంలో మొట్టమొదటిసారి ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలంటూ సమ్మెకు దిగారు. ఆ సమయంలో ఉద్యోగుల సమ్మెతో యూసీఐఎల్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పుడు మరోసారి సమ్మెకు దిగడంతో పరిస్థితి ఎలా దారితీస్తుందోనని అటు ఉద్యోగుల్లోను, ఇటు యూసీఐఎల్ ప్రతినిధులు భయపడుతున్నారు. చిన్న కారణానికి ఉద్యోగులు సమ్మెకు దిగడం చూస్తే దీనికి గతంలో జరిగిన మరికొన్ని సంఘటనలు ఊతమిస్తున్నట్లు తెలుస్తోంది.


యూసీఐఎల్ అధికారులతో మాట్లాడుతున్న కార్మికులు



కోటగోడలు తొలగించి ఆక్రమిస్తున్నారు



కోటగోడలను ఎక్సకవేటర్‌తో తొలగించిన దృశ్యం



కొటగోడ రాళ్లను తీసీ కుప్పగా పోసిన దృశ్యం

చిన్నమండెం: మట్లిరాజులు నిర్మించిన కోటగోడలను తొలగించి స్థలం ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు ప్రస్తుతం మల్లూరు ఉన్నత పాఠశాల ఉన్న ప్రాంతంలో పూర్వం మట్టిరాజులు కోటను నిర్మించుకుని రాజ్యపాలన చేసేవారట. రాజుల కాలం ముగిసినా వీరు నిర్మించిన కోట గోడలు, బురుజులు శిథిలమై అలాగే ఉన్నాయి. ఈ కోట గోడలను ఆనుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహారీ నిర్మించారు. ఈ గోడలకు ఉత్తరం వైపు మల్లూరుకు చెందిన ఒక వ్యక్తికి కొంతమేర స్థలం ఉంది. ఈ వ్యక్తి ఇటీవల ఎక్స్‌కవేటర్‌తో పురాతన కోటగోడల శిథిలాలను తొలగించి బండలను లాగేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు.

ఇప్పటికే గోడలను తొలగించారు. ఈ గోడ తొలగించడం వలన ప్రస్తుతం ఉన్న ప్రహారీ కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పందించి తొలగించిన గోడలను పునరుద్ధరించి ఆక్రమణలను తొలగించి ప్రహారీని రక్షించాలని కోరారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

కడప, క్రైం : కడప నగరం ప్రకాష్‌నగర్‌లో రాడ్‌బైండర్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి యువకుడు మృతి చెందినట్లు చిన్నచౌకు రైటర్ సుధాకర్ తెలిపారు. ఆయన వివరాల మేరకు సీకే దిన్నె మండలం విశ్వనాథపురంలో నివాసం వుంటున్న కర్రెళ్ల నరేష్ (19) రాడ్ బెండర్‌గా పనిచేస్తున్నాడు. ప్రకాష్‌నగర్‌లోని శివ అనే వ్యక్తి ఇంటి నిర్మాణానికి సంబంధించి రాడ్‌బెండింగ్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కడ్డీలు కట్ చేసే మిషన్ వైరు తగలడంతో నరేష్ తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం కొరకు మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

వసూళ్ల మొత్తం చేనేత కార్మికులకు చెల్లింపు

కడప, కోటిరెడ్డి సర్కిల్ : జిల్లాలో చేనేత కార్మికులకు ఫొటో గుర్తింపుకార్డు జారీ ప్రక్రియకు సంబంధించిన సర్వే బృంద ప్రతినిధులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులపై కలెక్టర్ బాబూరావునాయుడు స్పందించారు. ఈ నేపథ్యంలో జూలై 18వ తేదీ 'రూ.100 కొట్టు చేనేత కార్డు పట్టు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం వెలువడింది. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఆ మేరకు జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు పి.జయరామయ్య విచారణ చేపట్టారు. ప్రొద్దుటూరు, రామేశ్వరం, మైలవరం తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులను విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఉచితంగా వివరాలు సేకరించేందుకు హైదరాబాద్‌కు చెందిన కార్వే కన్సల్టెన్సీ తమ సంస్థ నుంచి ఆరు మంది ప్రతినిధులను జిల్లాకు పంపించింది. సర్వేకి సంబంధించి వచ్చిన ప్రతినిధులు రూ.100 చొప్పున ఒక్కొక్కరి నుంచి అక్రమ వసూళ్ళు చేపట్టడంపై కార్మికులు వాదించారు. ఈ లెక్కన సుమారు 3 వేల మంది కార్మికుల నుంచి వసూళ్ళు చేశారనే విషయం విచారణలో వెల్లడైంది.

నివేదికను కలెక్టర్‌కు సమర్పించగా ప్రతినిధులను పిలిపించిన కలెక్టర్ వారిని మందలించారు. అంతేకాకుండా కార్వే కన్సల్టెన్సీ నిర్వాహకులను కడపకు రప్పించిన కలెక్టర్ వారితో చర్చించారు. కార్మికుల నుంచి తీసుకున్న మొత్తాన్ని వారికే నేరుగా చెల్లించాలని లేదంటే ప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆ మేరకు ప్రతినిధులు తాము వసూళ్ళు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు ఒప్పుకున్నారు. కాగా ఇప్పటి వరకు చేపట్టిన సర్వేను రద్దు చేసి మళ్ళీ కొత్తగా వారంలో చేనేత కార్మికులకు ఫొటో గుర్తింపు కార్డుల జారీకి సర్వే చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ దిశగా చర్యలు తీసుకున్నట్లు చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు జయరామయ్య తెలిపారు.

విజయదుర్గాదేవి ఆలయంలో ఘనంగా రాహుకాల పూజలు





ప్రత్యేక అలంకరణలో విజయదుర్గాదేవి అమ్మవారు, రాహుకాల పూజలో పాల్గొన్న మహిళలు

కడప, మారుతీనగర్: కడప నగరం బిల్టప్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం ఘనంగా రాహుకాల పూజలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు సుధా మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరణు తల్లి అంటే నేనున్నానని అభయమిచ్చి కష్టాల నుంచి గట్టెక్కించి సంతోషాన్ని ప్రసాదించే తల్లి విజయదుర్గాదేవి అని, ఆమెకు ఇష్టమైన నిమ్మకాయలతో దీపాలను వెలిగించి పూజిస్తే అందరికీ శుభం కలుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం, పౌర్ణమి రోజుల్లో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, పూజలు నిర్వహిస్తామన్నారు. అమ్మవారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం, విశేష అలంకరణ నిర్వహిస్తారన్నారు. అనంతరం భక్తులు నిమ్మకాయ దీపాలతో మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ఆలయ ప్రధాన అర్చకుడు ఫణి భూషణశర్మ మంత్రోర్చారణల మధ్య రాహుకాల పూజలు చేశారు. రైల్వేకోడూరు నుంచి పూజకు వచ్చిన అనిత మాట్లాడుతూ తాను 8 ఏళ్ల నుంచి రాహుకాలపూజకు వస్తున్నానని ఆ తల్లిచలువ వల్ల మా కుటుంబం చల్లగా ఉందన్నారు.

విద్యార్థి భవితకు సోపానాలు

అంకితభావం క్రమశిక్షణ శ్రద్ధ

నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ శశిధర్

కడప, రిమ్స్

అంకితభావం, క్రమశిక్షణ, భక్తిశ్రద్ధలు అనే మూడు లక్షణాలు విద్యార్థుల భవిష్యత్X కు మూల స్తంభాలని, వీటిని పాటిస్తే బంగారు భవిష్యత్తు వారి సొంతం అవుతుందని రిమ్స్ డైరెక్టర్ శశిధర్ పేర్కొన్నారు. రిమ్స్‌లో చేరిన నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని మంగళవారం రిమ్స్ కళాశాలలోని కాన్ఫరెన్X్స హాలులో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ వైద్యవిద్యలో క్రమశిక్షణతో మెలిగి సేవా దృక్పధాన్ని అలవరుచుకోవాలని, అప్పుడే పరిపూర్ణత సాధిస్తారని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని సమకూర్చుకోవాలని, పుస్తకాల్లోని పాఠాలను చదవడం కాకుండా అర్థం చేసుకోవాలన్నారు. రిమ్స్ అభివృద్ధిని, పూర్వ విద్యార్థుల ఉత్తీర్ణతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిమ్స్‌లో ర్యాగింగ్ పూర్తిగా లేదని, ఇందుకు సీనియర్ విద్యార్థుల కృషిని అభినందిస్తున్నామన్నారు. ఫోరెన్సిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వం చాలా కీలకమని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. వైద్యోనారాయణోహరి సూక్తిని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వైద్యులు దైవంతో సమానమని, ఆ స్థానంలో వెళుతున్న మీరు ప్రజలకు అంకిత భావంతో సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆప్తమాలజీ ప్రొఫెసర్ ప్రసాద్‌లు తమ అభిప్రాయాలను, సూచనలను నూతన విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రిమ్స్ డైరెక్టర్ శశిధర్

నూతన విద్యార్థులతో వనం-మనం

రిమ్స్‌లో ఎంబీబీఎస్‌లో చేరిన నూతన విద్యార్థులతో రిమ్స్ అధికారులు వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ శశిధర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు రిమ్స్ కళాశాల ప్రాంగణంలో నూతన విద్యార్థులచే మొక్కలను నాటించారు. వాటిని సంరక్షించి ప్రాంగణంలో పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం కీలకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలను నాటాలని సూచించారు.



వైద్య విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులతో కలిసి రిమ్స్ ప్రాంగణంలో నూతన విద్యార్థినీ విద్యార్థులు

ఏటా ఇంతే



రమణమ్మ, గోపవరం

ప్రతి ఏటా వర్షాలు సక్రమంగా పడటం లేదు. వర్షాలను నమ్ముకొని పంటలు సాగుచేసి నీరందక పంటలు ఎండి పోవడం సర్వసాధారణంగా మారింది. ఎండి పోతున్న సజ్జపంట పశువులకు కూడా పనికిరావడం లేదు. పంటను ఎలా కాపాడుకోవాలో తెలియడం లేదు.


వ్యవసాయం భారమే



రమణారెడ్డి, భూమిరెడ్డిపల్లె

రానురాను వ్యవసాయం భారంగా మారుతోంది. వర్షాలు కురిస్తేనే పంటలు పండేది. వర్షాలు కురిసి చెరువులకు నీరు చేరితేనే రైతులకు పంట. చెరువుల్లో, బావుల్లో చుక్కనీరు లేకపోవడం, పెట్టుబడులు పెరగడంతో వ్యవసాయం భారంగా మారుతోంది.

పంట చేతికి వచ్చేలా లేదు



చెంచిరెడ్డి, భూమిరెడ్డిపల్లె

అప్పోసప్పోచేసి సాగు చేసిన సజ్జ పంట చేతికి వచ్చేలా లేదు. ఈ సంవత్సరం కరువు తప్పదే మోనని పిస్తుంది. పంటలు సాగు చేయడం, అవి చేతికి అందక పోవడంతోరైతులు అప్పులపాలయ్యారు. ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అడుగంటిన భూగర్భజలాలు　మండుతున్న ఎండలు　ఆందోళనలో రైతులు

ఎండుతున్న పంటలు

గోపవరం

మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొన్న రైతులు ఈ సంవత్సరం సకాలంలో రుతుపవనాలు రావడంతో కాస్త ఊరట చెందారు. గత నెలలో అడపా దడపా కురిసిన వర్షాలతో రైతులు సజ్జపంటను సాగు చేశారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా అప్పోసప్పో చేసి పంటలు సాగు చేసిన రైతాంగానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మేఘాలు దోబూచులాడుతూ వరుణుడు ముఖం చాటేయడంతో వర్షపు చుక్క అనేది లేకుండా పోయింది. దీనికితోడు కొన్ని రోజులుగా ఎండలు తీవ్రం కావడంతో ఇంకా వేసవికాలం పోలేదా అన్నట్లుగా ఉంది.మండలంలో సుమారు 600 ఎకరాలకుపైగా సజ్జపంటను సాగుచేశారు. ప్రస్తుతం 400 ఎకరాలకు పైగా పంట ఎండి పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో దిక్కుతోచని రైతన్న వర్షంకోసం మేఘాల వైపు ఆశగా ఎదురుచూస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర కరువుకాటకాలను ఎదుర్కొన్న రైతాంగం ఈ సంవత్సరమన్నా వర్షాలు రాకపోతాయా అనే ఆశతో పంటలను సాగు చేస్తే ఈ పంట కూడా చేతికి అందే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఏ చెరువులో కూడా చుక్కనీరు లేకపోగా, బోరుబావుల సైతం అడుగంటిపోయి బోర్లకు కూడా నీరు రావడం లేదు. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన రైతాంగానికి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదని ఆందోళన చెందుతున్నారు. రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రకటనలు గుప్పిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులకు సబ్సిడీ పథకాలను విరివిగా అందజేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



చుక్కనీరులేని చెరువు



ఎండుతున్న సజ్జ పంట

సన్నకారు రైతులకు వరం రైతురథం

దరఖాస్తు ఎలా చేయాలంటే ...

అర్హులైన రైతులు దరఖాస్తు ఫారాన్ని వారి మండల వ్యవసాయశాఖ అధికారి (ఏఓ) కార్యాలయం నుంచి తీసుకుని వివరాలు భర్తీచేయాలి. దరఖాస్తుతో పట్టాదారు పాసుబుక్కు, 1బి, ఆధార్‌కార్డు, రూ. 100 నోటరీ జతచేయాలి. మూడేళ్లలో ప్రభుత్వం నుంచి ట్రాక్టర్ తీసుకోలేదని ప్రస్తుతం రైతు రథం కింద ఇచ్చే ట్రాక్టర్ ఆరేళ్ల వరకు ఎవరికీ విక్రయించనని, పరిశీలన నిమిత్తం వచ్చే ప్రత్యేక బృందాలకు పూర్తిగా సహకరిస్తానని రైతు హామీ ఇస్తూ ఆ నోటరీని తయారు చేయాలి.



వెంకటరమణారెడ్డి వ్యవసాయశాఖ ఏడీ

రూ. 2 లక్షల సబ్సిడీపై 42 ట్రాక్టర్లు

పులివెందుల టౌన్

చిన్న, సన్నకారు రైతులకు రైతురథం పథకం వరంలాంటిది. ఈ పథకం కింద ఒక్కొక్క మండలానికి ఆరు చొప్పున పులివెందుల నియోజకవర్గానికి 42



ట్రాక్టర్లు మంజూరయ్యాయి. కనీసం రెండెకరాలు పొలం కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వం జారీచేసిన నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. అందులో ఒక్కో మండలానికి జనరల్ 5, ఎస్సీ 1 ట్రాక్టర్లు మంజూరయ్యాయి. పథకం కింద అర్హులైన ప్రతి రైతుకూ ట్రాక్టర్ కొనుగోలుపై రూ. 2లక్షల నుంచి రూ. 2.50లక్షల వరకు రాయితీ నేరుగా ట్రాక్టర్ డీలర్‌కే ప్రభుత్వం చెల్లిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని రైతు భరించాలి. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పులివెందుల ఏడీఏ వెంకటరమణారెడ్డి వివరించారు.

దరఖాస్తు ఎవరికి ఇవ్వాలంటే...

పూర్తిచేసిన దరఖాస్తును అవసరమైన పత్రాలను జోడించి సంబంధిత మండల వ్యవసాయశాఖ అధికారులతో ధ్రువీకరించుకున్న తర్వాత ఏడీఏ చేత సంతకాలు చేయించాలి. ఈ పత్రాలన్నింటినీ మీసేవ కేంద్రాలకు తీసుకెళ్లి అక్కడ రూ. 1000 ఫీజు, సర్వీస్ చార్జి రూ.100 చెల్లించి ఆన్X లైన్X లో అప్‌లోడ్ చేయాలి. అలా చేసిన తర్వాత దరఖాస్తు పత్రాలన్నింటినీ నాలుగు సెట్ల జిరాక్సు, ఒక సెట్ ఏఓ కార్యాలయంలోను, మూడు సెట్లు ఏడీఏ కార్యాలయంలోను అందించాలి. ఇందులో రెండు సెట్లు జేడీఏ కార్యాలయానికి పంపుతారు. ఎంపికైన లబ్ధిదారులు టూవీల్‌డ్రై, ఫోర్‌వీల్‌డ్రై రకాల ట్రాక్టర్లలో ఏదొక దానిని ఎంపిక చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వం సూచించిన కంపెనీల ట్రాక్టర్లను తీసుకోవాల్సి ఉం టుంది.

కలెక్టర్ క్రీడా పాఠశాల ఆకస్మిక తనిఖీ




క్రీడా పాఠశాలలో కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న ప్రత్యేకాధికారి



క్రికెట్ స్టేడియం పరిశీలిస్తున్న కలెక్టర్

కడప, స్పోర్ట్స్

కడప నగర శివారులోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా పాఠశాలను కలెక్టర్ బాబురావు నాయుడు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి క్రీడాకారులను విద్యావసతులు అడిగి తెలుసుకున్నారు. క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంశ్రద్ధ కనబరుస్తుందని, మీరు క్రమశిక్షణతో క్రీడల్లో, చదువులో రాణించి మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలకు అవసరమైన అన్ని వసతులు, సామగ్రి దుస్తులు త్వరలో అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రత్యేకాధికారి నటరాజ, కోచ్X లు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఆటల పోటీలు, వీడియోలను ప్రదర్శించాలని ఆదేశించారు. అదేదారిలోని వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానాన్ని పరిశీలించి అక్కడ గల వసతులను, పరిస్థితులను అడిగి తెలుసుకుని సిబ్బందికి తగిన సూచనలు చేశారు.



క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

వైద్య విద్యకు కొత్త రత్నాలు

వైద్యులు కావడమే లక్ష్యంగా.. సేవే ఆశయంగా...



కడప, రిమ్స్

సమాజంలో తమ చుట్టూ ఉన్న పరిణామాలు వారికో ఆశయాన్ని అందించాయి. ఆ ఆశయసాధనకు నిర్విరామ కృషి చేస్తూ తమ కల సాకారానికి జాతీయ స్థాయిలో పోటీ పడి విజయం సాధించి నేడు వైద్య విద్యార్థులుగా కళాశాలలో తమ ప్రయాణం ప్రారంభిస్తున్నారు. వైద్యులు కావడమే లక్ష్యంగా.. సేవే ఆశయంగా కొండంత ధైర్యంతో ముందుకు సాగుతున్నప్పుడు తమ అభిమతాన్ని వెల్లడించారు. వారి ఆశయాన్ని తమ ఊపిరిగా భావించిన తల్లిదండ్రులు అందించిన సహకారం వారిని మరింత ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్నాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న ఎన్నో కష్టనష్టాలు తమ ప్రయాణంలో నిర్విఘ్నంగా సాగేలా చేస్తున్నాయని రిమ్స్‌లో ఎంబీబీఎస్ విద్య 12వ బ్యాచ్X లో చేరిన నూతన వైద్య విద్యార్థులు ఆంధ్రజ్యోతితో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

రిమ్స్ ఎంబీబీఎస్ 12వబ్యాచ్X

కార్డియాలజిస్టు కావాలన్నది నా కల

- బాషిత్X , కర్నూలు



కార్డియాలజీ వైద్యునిగా ప్రజలకు సేవ చేయాలన్నది నా ఆశయం. అందుకు అనుగుణంగా నిరంతరం కృషిచేసి రాష్ట్ర స్థాయిలో 1800వ ర్యాంకు పొంది రిమ్స్‌లో ఎంబీబీఎస్ చేరాను. ప్లానెట్ డాక్టర్ అయిన మా తండ్రి సహాయ సహకారాలతో ఉన్నత విద్యను పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేయాలన్నదే నా అభీష్టం.

నిరుపేద కుటుంబం నుంచి వచ్చా

- యశస్విని, కర్నూలు



మా తండ్రి దామోదరాచారి ఓపీడీఎస్ఎస్ కర్నూలులో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ నా ఆశయానికి అనుగుణంగా వైద్యవిద్యకు అభ్యసించేందుకు చాలా కష్టపడ్డారు. నిరుపేద కుటుంబం నుంచి వస్తున్న నేను కార్డియాలజీ విభాగంలో పీజీ చేసి నిరుపేదలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఆశయంతో రిమ్స్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించి చేరాను.

చెప్పడం కాదు.. చేసి చూపిస్తా... - కె.ప్రగ్నా, నాయుడుపేట



వైద్య విద్య అభ్యసించాలన్నది నా కల. అందులో న్యూరోసర్జరీ అభ్యసించి పేదలకు సేవ చేయాలన్నది నా ఆశ. చెప్పడం కాదు చేతల్లో చూసి చూపించాలన్నదే నా అభిమతం. ఖరీదైన వైద్యాన్ని పేదలు అందుకోలేక అవస్థలు పడడం చూసి చలించా. పేదలకు సేవ చేసేందుకు నా తల్లిదండ్రుల సహకారం గొప్పది. అక్క ఎంబీబీఎస్ చదువుతోంది. ఇద్దరం సమాజ సేవ చేయాలన్నది మా అభిమతం.

సేవ చేయాలన్న ఆశయంతో వైద్యంలోకి

- దివ్యలక్ష్మి, కడప, చెన్నూరు.



వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను చిన్న నాటి నుంచి సేవ చేయాలన్న ఆశయంతో వైద్యురాలు కావాలనుకున్నాను. అప్పటి నుంచి ఆ దిశగా ఎంబీబీఎస్ విద్యకు అవసరమైన నీట్‌లో ర్యాంకు సాధించేందుకు కృషి చేసి విజయం సాధించా. రిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి గైనకాలజీలో పీజీ చేయాలన్నది నా ఆశయం. మహిళ ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించాలన్నది నా కోరిక.



ఆహ్లాదకరమైన వాతావరణంలో రిమ్స్ ప్రాంగణం (ఫైల్)

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. **చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. **విటమిన్ ఎ : రేచీకటి :: ------ : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. **పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. **ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. **రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. **పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్ టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. **రైతు : నాగలి :: సైనికుడు: ---------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. **పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. **బలం: వాట్ :: విద్యుత్ : --------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. **ముఖేష్: హాకీ :: చెస్ : -------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. **కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. **హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. **భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. **న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. **చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. **ఇండియా : రూపాయి :: జపాన్ : -------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. **గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. **ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. **స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. **మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. **పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. **కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. **హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. **ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. **వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. **భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. **హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. **తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. **సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. **రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. **ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. **ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. **శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్ సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్ సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్ సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్ సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ (డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్ వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్ ' గ్రంథ రచయిత ఎవరు?


హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్ పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్వడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్ దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్ జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లిన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మాంటేగ్
సి) హర్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్ ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లిన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సార్వభౌమం కింద ఉంటూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హర్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్వడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్ జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్ సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైస్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) బి	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) బి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)-కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబీసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్ కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్ సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలైతే ఎన్ సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్ (మేట్) 94, ఎంటీఎస్ 1, ధోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిప్లొమా/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

చెట్టే కదా అని నిర్లక్ష్యంచేస్తే...అంతే..

రైల్వేకోడూరు: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఒక గదికి మొక్క పెద్దదై పెద్ద వృక్షమైంది. దీంతో గదిగోడనే పెకిలిస్తోంది. బాగాఉన్న గోడ రోజురోజుకు దెబ్బతింటోంది. మొక్కదశ లోనే దానిని తొలగించి ఉంటే ఇంత సమస్య ఉండేదికాదు. పెద్దచెట్టుగా మారి దీంతో పాములు, ఎలుకలు, తేళ్లు గోడలోకి చేరుతున్నాయి. దీంతో రాత్రివేళల్లో రోగులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



మీజల్స్, రుబెల్లా వ్యాధులను తరిమికొట్టాలి



రైల్వేకోడూరులో ఎంఆర్‌వ్యాక్సిన్‌వేస్తున్న ఆరోగ్యకార్యకర్త



చిట్వేలి జడ్పీ ఉన్నత పాఠశాలలో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

రైల్వేకోడూరు: మీజల్స్, రుబెల్లా ప్రాణాంతకర వ్యాధులను తరిమికొట్టాలని రైల్వేకోడూరు తహసీల్దార్ చంద్రాయుడు తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరు పట్టణంలోని గౌరీశంకర్, అక్షర, విక్టరీ తదితర స్కూల్సులో మీజల్స్, రుబెల్లా వ్యాధులకు సంబంధించి విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజల్స్, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకరంగా ఉంటాయని, వాటిని రాకుండా చూసుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. ఆర్యోగ్యవిస్తరణాధికారి ఎస్ఎస్‌దాస్ మాట్లాడుతూ మీజల్స్, రుబెల్లా వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని ప్రభుత్వం వ్యాక్సిన్లు ఏర్పాట్లు చేసిందన్నారు. కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి పోతురాజురామయ్య, వీఆర్వో భుజంగరావు, గౌరీశంకర్‌స్కూలు అధినేత గోపీనాధ్ తదితరులు పాల్గొన్నారు.



ఓబులవారిపల్లెలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరరాజు

చిన్నారులకు ఎంఆర్ టీకా తప్పనిసరి

చిట్వేలి : తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శైలజ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని అర్హులైన విద్యార్థులకు తట్టు, రూబెల్లా నివారణకు టీకాలు వేశారు. మండలంలోని 9నెలల నుంచి 15సంవత్సరాల వయసున్న అందరికీ తప్పనిసరిగా టీకాలు వేస్తున్నట్లుడాక్టర్ బ్రహ్మకుమారి తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ పార్వతి, ఎంఈవో జయవేలు, ఎంపీడీవో మస్తానX వల్లీ, సర్పంచX మహేశ్వర్‌రెడ్డి, కో-ఆప్షనX సభ్యుడు గులాంబాషా, సీహెచX వో కుసుమకుమారి, ఎంపీహెచX ఈవో విజయకుమారి, ఏఎనX ఎంలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నరసరామయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

టీకాలపై తల్లిదండ్రులకు అవగాహన ఉండాలి

ఓబులవారిపల్లె : రూబెల్లా, మీజిల్స్ వ్యాధులను తరిమి కొట్టే ఎంఆర్ వ్యాక్సినX లపై తల్లిదండ్రులకు అవగాహన అవసరమని మండలాధ్యక్షుడు వెంకటేశ్వరరాజు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఆర్ టీకాలను మంగళవారం ఓబులవారిపల్లె జిల్లా పరిషతX ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్బిగారి వేణుగోపాల్ స్వామి అధ్యక్షతన ఎంఆర్ టీకాలపై అవగాహన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎంపీపీ మాట్లాడుతూ రూబెల్లా, మీజిల్స్ వ్యాధులకు గతంలో విడివిడిగా టీకాలు ఉండేవని ఈ వ్యాధులను సమూలంగా నిర్మూలించేందుకు ఇటీవల ఎంఆర్ టీకాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరూ ఈ వ్యాక్సిన్X ను తప్పనిసరిగా వాడాలన్నారు. అనంతరం ఎంఆర్ టీకాల గురించి వైద్యాధికారి డాక్టర్ శశిధర్ ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, సర్పంచX శ్రీధర్‌రెడ్డిలు ప్రసంగించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు సీహెచX వో సురేంద్రరాజు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

945మందికి ఎంఆర్ టీకాలు

పెనగలూరు : 9నెలల నుంచి 15సంవత్సరాల వయసున్న విద్యార్థులకు మంగళవారం పెనగలూరు పంచాయతీలో 945మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేసినట్లు పీహెచX సీ డాక్టర్ శ్రీహరిరావు తెలిపారు. పెనగలూరు పంచాయతీలో 1061విద్యార్థులుండగా 116మంది విద్యార్థులకు ఈ టీకాలు వేయలేదన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగనX వాడీ కేంద్రాల్లో ఈ టీకాల కార్యక్రమం జరిగిందన్నారు. పెనగలూరు పంచాయతీ స్థాయిలో 89శాతం టీకాలు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందితో పాటు అంగనX వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో ఎం.ప్రతాప్ ఎంఆర్‌టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

రైల్వేకోడూరురూరల్ : మండలంలోని ఉర్లగట్టుపోడు గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ కడపశ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు నారాయణ ఆసుపత్రి ఆరోగ్యమస్తు పథకంలో భాగంగా నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరంలో ఉర్లగట్టుపోడు, పరిసర ప్రాంతాల నుంచి సమారు 200మంది వైద్య చికిత్సలు పొందారు. కంటిలో శుక్లాలు, వరిబీజం, బుడ్డ, ఎర్నియా మొలలు, అపెంటిసైటిస్, చెవిలో చీముకారడం, చెవిలో రంధ్రాలు, స్త్రీ సంబంధిత వ్యాధులు, విష జ్వరాలు, బీపీ సుగర్ తదితర వాటికి చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి అపరేషన్లు అవసరమైన 30మందిని గుర్తించి వారందరిని బుధవారం ఉచితంగా నెల్లూరుకు తరలించి అపరేషన్ నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేస్తామని నెల్లూరు నారాయణ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. స్థానిక ఎంపీటీసీలు, పురప్రముకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యసేవలు అందిస్తున్న వైద్యురాలు

గరుగుపల్లెలో పశువైద్యశిబిరం

చిట్వేలి : రైల్వేకోడూరు వ్యవసాయమార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గరుగుపల్లెలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ ఉమ, చిట్వేలి పశువైద్యాధికారి సుబ్బయ్యలు పశువులకు చికిత్సలు చేశారు. అనంతరం పాడి రైతులకు దాతుపొడి, గొర్రెలు, మేకలకు లివర్‌టానిక్ మరియు దూడలకు నట్టల మందులను ఉచితంగా అందించారు. ఈ వైద్య శిబిరంలో మార్కెట్ కమిటీ చైర్మనX రామచంద్రయ్య, మండల దేశం పార్టీ అధ్యక్షుడు కోటేశ్వరచౌదరి, గ్రామ సర్పంచX నరసింహులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, పశువైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉచిత పశువైద్యశిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై నిఘా అవసరం

రాజంపేట : ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై నిఘా ఏర్పాటు చేయాలని టీఎనX ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.వేణుగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో ఆయన టీఎనX ఎస్ఎఫ్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పేద, బడుగు, బలహీన విద్యార్థులు ఉన్నతచదువులు చదవాలన్న ఉద్దేశంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఇస్తుంటే జిల్లాలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులు లేకుండా వారి ధృవీకరణ పత్రాలు తెప్పించుకొని విద్యార్థులకు 5 నుంచి 10వేల వరకు ఇచ్చి అడ్మిషనX ల ఆధారంగా ప్రభుత్వ ఇస్తున్న ఫీజు పొందుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా దోచుకుంటున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖామంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో టీఎనX ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, మహేష్, సురేంద్ర, సాయి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల కేసులో నిందితుడి అరెస్ట్

ఒంటిమిట్ట : ఒంటిమిట్టమండలం సాలాబాదుకు చెందిన ఓ వివాహితను వేధింపులకు గురిచేసిన కేసుకు సంబంధించి కడప ఖాదర్‌బాషా అనే నిందితుడిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ధనుంజేయుడు తెలిపారు. నిందితుడిని సిద్దవటం కోర్టుకు హాజరు పరచగా మెజిస్ట్రేట్ ఆదేశంతో రిమాండ్ నిమిత్తం కడప సెంట్రల్ జైల్‌కు తరలించామని చెప్పారు.

రేపు సత్యనారాయణ స్వామి వ్రతం

రైల్వేకోడూరురూరల్ : మండలంలోని గంగురాజుపురంలోని శ్రీ రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఈ నెల 3న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గిరిరావు తెలిపారు.

సినిమాగైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : ఫిదా
ఏఎస్ఆర్ :వాసుకి
శ్రీక్రిష్ణ : గౌతంనంద
లవ: దువ్వాడజగన్నాథం(డీజే)

ఏపీఎండీసీ ఔట్‌సోర్సింగ్ జీతాల పెంపుపై హర్షం

రైల్వేకోడూరు: ఏపీఎండీసీ ఔట్‌సోర్సింగ్ జీతాలు పెంపుపట్ల సీఐటీయూ జిల్లాకార్యదర్శి సీహెచ్‌చంద్రశేఖర్, మోడిసుబ్బరాయుడులు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఏపీఎండీసీ ఔట్‌సోర్సింగ్, ట్రైనీ, సెంట్రల్‌ఆర్డర్ వేజ్‌ను జీవో ప్రకారం జీతాలు పెంచి ఆర్డర్ విడుదల చేసిన ఎండీ వెంకయ్యచౌదరికి, ఈడీ హెడీనాగరాజు, హెఆర్‌డీ వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు. జనవరి 19నంచి జూన్‌నెలవరకు ఒకటిన్నరకోటి అరియర్స్ విడుదల చేశారని, పాతజీతం పైన రూ.3వేలు పెరుగుతుందని, పెరిగిన జీతం జూలైనెల జీతంలో కలుస్తుందని చెప్పారు.

ఏపీజర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఏపీవో

పెనగలూరు : సర్వశిక్షా అభియానX ఏపీవో విజయ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఎంఆర్‌సిలో ఏపీజర్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా 690మంది విద్యార్థులు ఏ పాఠశాలలోనూ నమోదు కాకుండా ఉన్నారు. వారిలో 552మంది విద్యార్థులకు సంబందించిన రికార్డులను సిద్ధం చేశామని ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. అనంతరం ఆయన గతంలో హెడ్ మాష్టర్‌గా పనిచేసిన కొండూరు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌పిలు నరసింహులు, బాదుషా, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ విజయ్‌కుమాంర్ పాల్గొన్నారు.

పక్కా గృహాల దరఖాస్తులు పరిశీలన

ఓబులవారిపల్లె : మండలంలో ఎనX టీఆర్ పక్కా గృహాల కోసం వచ్చిన దరఖాస్తులను గ్రామ సభల ద్వారా మంగళవారం అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహించిన స్మార్ట్ సర్వే నివేదికల ప్రకారం మండలం నుంచి 2988మంది పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నిజమైన లబ్ధిదారులను గుర్తించి నివేదికలు పంపామని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తొలి రోజు తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య రెండు బృందాలుగా ఏర్పడి ధరఖాస్తులు పరిశీలించారు. తహశీల్దార్ నరసిం హులు బృందం గాదెల, జి.వి.పురం పంచాయతీల్లో పరిశీలించగా ఎంపీడీవో వెంకటసుబ్బయ్య బృందం పెద్దవోరంపాడు, గొబ్బూరువారిపల్లె, రాళ్ళచెరువుపల్లె, చిన్నంపల్లె గ్రామపంచాయతీల్లో పక్కా గృహాల మంజూరుకు వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచX లు, పోలి పాపిరెడ్డి, దగ్గు మంజుల, హౌసింగ్ ఏఈ మురళీకృష్ణ, వర్క్‌ఇనX స్పెక్టర్ బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ళ పట్టాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

పెనగలూరు: పెనగలూరు మండలంలో ఒకే కుటుంబంలో నివసిస్తున్న తండ్రి తనయులు, ఇళ్ళు జాగా లేని అర్హులైన నిరుపేదలు ఇళ్ళ పట్టాల కోసం రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులను గుర్తించి త్వరలోనే స్థానిక గ్రామాల్లో ఇళ్ళ పట్టాలు ఇస్తామన్నారు. అనర్హులు దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను వెంటనే తిరస్కరిస్తామని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

లక్షలు వ్యయం - లక్ష్యానికి దూరం

పుల్లంపేట: ప్రభుత్వ కార్యాలయాలకు, సిబ్బంది క్వాటర్స్‌కు పక్కా భవనాలు ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి సొంత భవనాలు నిర్మిస్తోంది. ఈ భవనాల్లో ప్రభుత్వ కార్యా కలాపాలు సాగకుండా నిరుపయోగంగా మారిపోతు న్నాయి. ఏళ్ళతరబడి వీటిని పట్టించుకోకపోవడంతో అవి శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు ఈ భవనాలు నిలయంగా మారు తున్నాయి. పుల్లంపేటలోని ఆర్ఐ క్వాటర్స్, ప్రాధమిక ఆరోగ్య సిబ్బంది క్వాటర్స్, అటవీ శాఖా సిబ్బంది క్వాటర్స్ పక్కపక్కనే ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్నాయి. ప్రస్తుతం ఈ భవనాల్లో సిబ్బంది లేకపో వడంతో అవి శిధిలమైపోతున్నాయి. ప్రధాన రహదా రికి పక్కన ఉన్నా వీటిని పట్టించుకునే నాధుడు లేడు. ఆర్ఐ క్వాటర్స్ పదేళ్లకుపైగా నిరుపయోగంగా ఉన్నా యి. ఇక్కడ భవనం చుట్టూ ముళ్లచెట్లతో నిండిపో యి ఉంది. కిటికీలు తలుపులు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాగే ఆరోగ్య సిబ్బంది క్వాటర్స్ అయితే పూర్తిగా శిధిలమైపో తున్నాయి. వీటిని కూడా పట్టించుకున్న పాపా న పోలేదు. క్వాటర్స్ చుట్టూ ప్రహరీ నిర్మించారు. దాని చుట్టూ ముళ్ల చెట్లు పెరిగి పోయాయి. ఇక పోతే అటవీ శాఖ క్వాటర్స్ నిర్మించినా ఇప్పటికీ ప్రారంభా నికి నోచుకోలేదు. ప్రారంభానికి నోచుకోకముందే క్వాటర్స్ పూర్తిగా దెబ్బతిన్నాయి. లక్షల రూపాయలు వెచ్చించిన ఈ భవనాలను నిర్ల క్ష్యంగా వదిలేయడంతో ప్రభుత్వ నిధులు వృధా అయి ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. ఈ క్వాటర్స్‌లో కిటికీలు, తలుపులు, విద్యుతX సామగ్రి ఎప్పుడో మాయమైపోయాయి. ప్రస్తుతం ఈ భవ నాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. దీంతో సిబ్బంది అద్దె భవనాల్లో ఉంటున్నారు. ఈ భవనాలు ఉపయోగంలోకి తెస్తే ప్రభుత్వ నిధులు కొంత వరకు సధ్వినియోగమయ్యే అవకాశం ఉంది.


నిరుపయోగంగా ఆర్ఐ క్వాటర్స్


ముళ్ళ పొదల నడుమ ఆరోగ్య సిబ్బంది క్వాటర్స్

పండ్లతోటలపై ఏనుగుల దాడి

ఓబులవారిపల్లె: గాదెల ఎస్టీ కాలనీ సమీప పండ్ల తోటలపై ఏనుగులు దాడి చేశాయి. సుమారు 10ఎకరాల్లో అరటి, బొప్పాయి ధ్వంసం కాగా మామిడి చెట్లను నేలకూల్చాయి. శేషాచలం అటవీ ప్రాంత సమీపంలో గాదెల ఎస్టీ కాలనీ పంటపొలాలపై సోమవారం రాత్రి ఏనుగుల మంద దాడిచేశాయి. ఏనుగుల మంద అలికిడి విన్న కాలనీ వాసులు గాదెల గ్రామానికి సమాచారం అందించారు. దీంతో గాదెల రైతులు టపాకాయలు చప్పుడు, డప్పులతో గిరిజ కాలనీకి చేరుకున్నారు. అప్పటికే పొలాల్లోకి చేరిన ఏనుగుల గుంపు అరటి, బొప్పాయి పంటలను ధ్వంసం చేశాయి. రైతులు కాలనీ వాసులు పంట పొలల్లో రెండు బృందాలుగా ఏర్పడి టపాసుల పేలుస్తూ డప్పులతో పెద్ద శబ్దాలు చేశారు. దీంతో ఏనుగుల మంద శేషాచల అడవుల్లోకి పారిపోయాయని రైతులు తెలిపారు. ఏనుగుల దాడిలో చంద్రశేఖర్ అనే రైతుకు చెందిన అరటి, బొప్పాయి పూర్తిగా ధ్వంసం కాగా మామిడి చెట్ల కొమ్మలు విరిచివేశాయి. అదే గ్రామానికి చెందిన మరికొందరు రైతుల అరటి, మామిడి పాక్షికంగా దెబ్బతిన్నాయి. రైతులు గిరజన కాలనీ వాసులు ఏనుగుల మందను శబ్దాలతో అడవికి మళ్ళించకపోతే గ్రామంపై పడి దాడి చేసేవని భయాందోళన వ్యక్తం చేశారు. అడవి ఏనుగుల మంద పంట పొలాల వైపు రాకుండా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని గాదెల రైతులు కోరుతున్నారు.


మామిడి చెట్టును విరిచి వేసిన ఏనుగుల మంద

అరటి, బొప్పాయి ధ్వంసం


ఏనుగుల దాడిలో ధ్వంసమైన అరటి

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



ప్రతి సీజనX లో అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువ, అందు వల్ల ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టికి సారించాము. ప్రతి వారం పంచాయితీ కార్యదర్శులతో సమావేశమై పారిశుధ్యంపై చర్చిస్తున్నాము. పైపుల మరమ్మతులు, ఓవర్‌హెడ్‌ట్యాంకుల క్లీనింగ్ తదితర వాటిని చేయాలని ఆదేశాలు జారీ చేశాము. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఎంపీడీఓ ఎస్ఎండీ హుస్సేనX వెల్లడించిన వివరాల్లోకెళితే....

పుల్లంపేట

?: పారిశుధ్య పనులకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు

!: మండలంలో 20పంచాయాతీల్లో అన్ని గ్రామ పంచాయితీల్లో పారిశుధ్య పనులు చేయించాము. ప్రతి గ్రామ పంచాయితీకి పది వేలు నిధులు ఉండడంతో చెత్త ఎత్తివేయించి బ్లీచింగ్ చల్లించాము. సర్పంచX , కార్యదర్శి, ఏఎనX ఎంల సహకారంతో పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు చేపడుతున్నాము.

?: ఓవర్‌హెడ్‌ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తున్నారా

!: ప్రస్తుతం మండలంలోని చాలా ప్రాంతాల్లో డైరెక్ట్‌పంపింగ్ ద్వారా కుళాయిలకు నీటిని వదులుతున్నాం. ఓవర్‌హెడ్ ట్యాంక్ వినియోగించే ప్రాంతాల్లో క్లోరినేషనX వేయిస్తున్నాం. లీకేజీలు ఉన్నచోట్ల ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందిని పంపి మరమ్మతు చేయిస్తున్నాం. ఇటీవల అప్పయ్యరాజుపేటలో లీకేజీలు ఉంటే మరమ్మతులు చేయించాం.

?: పారిశుధ్యంపై ప్రజలకు ఎలా అవగాహన కల్పిస్తున్నారు

!: చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలోనే వేయాలని సూచిస్తున్నాం. ఎక్కువ రోజులు నిల్వ చేసుకోకుండా ఎప్పటికప్పుడు మార్చుకోవాలని వైద్యసిబ్బంది ద్వారా తెలియజేస్తున్నాం. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పాతనీటిని మొత్తంగా తీసివేసి కొత్తనీటిని పట్టుకుని వాడడంతో అంటు వ్యాధులు కొంత వరకు నివారించవచ్చని తెలియజేస్తున్నాం.

?: ఓడీఎఫ్ కింద ఎన్ని గ్రామాలు ఎంపికయ్యాయి.? ఇప్పటి వరకు వంద శాతం పూర్తైన గ్రామ పంచాయతీలెన్ని

!: ఓడీఎఫ్ కింద మొదటి ఫేస్‌లో పుత్తనవారిపల్లె పంచాయితీ ఎంపికైంది. ఈ పంచాయతీలో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. రెండో ఫేస్‌లో అనంతయ్యగారిపల్లె, దొండ్లోపల్లె గ్రామాలను ఎంపిక చేసి దొండ్లోపల్లెలో వంద శాతం మరుగుదొడ్లు సర్పంచX సహకారంతో నిర్మించాం. అనంతయ్యగారిపల్లె పంచాయితీ స్థలం లేకపోవడం, ప్రధాన గ్రామం గుట్టపై ఉండడంతో ఇక్కడ గుంతలు తవ్వడానికి వీలు పడడంలేదు. మూడో ఫేస్‌లో ఐదు గ్రామాలను ఎంపిక చేశాం. పుల్లంపేట, కొత్తపేట, జాగువారిపల్లె, రెడ్డిపల్లె, టి.కమ్మపల్లె గ్రామాలను ఎంపిక చేసి అధికారులతో సర్వే కూడా చేయించాం. మండల స్థాయి అధికారులను ఒక్కో గ్రామ పంచాయితీకి సూపర్‌వైజర్‌లుగా నియమించి పర్యవేక్షణ చేయిస్తున్నాం.

?: వ్యక్తిగత మరుగుదొడ్డికి ఎంత మంజూరు చేస్తారు.? ఎన్ని విడతలుగా ఇస్తారు

!: వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి కొలతలు బట్టి 12వేలు, 15వేలు మంజూరు చేస్తున్నాం. గుంత తీసి బేస్‌మెంట్ ఏర్పాటు చేసుకుంటే 6వేలు, ఆ తరువాత గుంత పక్కనే గది నిర్మించి పూడ్చేసుకుంటే 9వేలు ఇస్తున్నాం. స్వచ్ఛభారతX కింద వీటిని ఏర్పాటు చేస్తున్నాం.

ఎస్.ఎం.డీ హుస్సేన్, ఎంపీడీఓ, పుల్లంపేట

1777 మందికి ఎంఆర్ వ్యాక్సినX

పుల్లంపేట: మండలంలో 1777మంది విద్యార్థులకు మంగళవారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినX వేసినట్లు వైద్యాధికారి దేవేందర్‌రెడ్డి తెలిపారు. మొదటి రోజు 1805మందికి వ్యాక్సినX వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 1777మందికి వేసి 98శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. 5పాఠశాలలో విద్యార్థులకు ఈ వ్యాక్సినేషనX ను చేశామన్నారు. 11రూట్లలో సిబ్బందిని నియమించి ఎంఆర్ వ్యాక్సినేషనX చేపడుతున్నామన్నారు. పది రోజులు విద్యార్థులకు వ్యాక్సినేషనX వేస్తామన్నారు. డాక్టర్ దేవేందర్‌రెడ్డి, సీహెచX వో కృష్ణమోహనX , సూపర్‌వైజర్‌లు నాగవల్లీ, కుమారి, అరుణ, ల్యాబ్‌టెక్నీషియనX , హెల్త్ అసిస్టెంట్లు, ఏఎనX ఎం పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బదిలీల జాగరణ

తెల్లవారే వరకు కౌన్సెలింగ్ ● ఉపాధ్యాయులకు తప్పని ఇబ్బందులు





కౌన్సెలింగ్‌లో ఆర్జేడీ, డీఈవో తదితరులు, బదిలీల కోసం ఎదురు చూస్తున్న ఎస్‌జీటీలు

ఆప్షనX్స కేటాయింపులో ఆలస్యం వద్దు

ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి

బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ సంబంధించి ఉపాధ్యాయులు ఎంచుకునే ఆప్షనX్స కేటాయింపులో ఆలస్యం చేయొద్దని కౌన్సెలింగ్ రాష్ట్ర పరిశీలకుడు ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కౌన్సెలింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అధికారులను సిబ్బందిని రెండు బ్యాచX లుగా చేసి రాత్రి పొద్దు పోయినప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.

కడప, ఎర్రముక్కపల్లె : ఉపాధ్యాయ బదిలీల్లో ప్రతి రోజు ఏదో ఒక విడ్డూరం జరుగుతూనే ఉంది. రోజుకో సమస్యతో ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు. సోమవారం జరిగిన కౌన్సెలింగ్ ఉపాధ్యాయులకు జాగరణ తప్పలేదు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ప్రక్రియ మంగళవారం తెల్లవారు జాము 3 గంటల వరకు కొనసాగింది. తిరిగి ఉదయం యథావిధిగా 8 గంటలకు ప్రారంభమైంది. రాత్రంతా జాగరణతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకారం జులై 31తో ముగియాల్సి ఉంది.. ఆగస్టు ఒకటో తేది నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల్లో కొలువు తీరాలి. అయితే విద్యాశాఖ అనాలోచిత నిర్ణయాలు, సాంకేతిక ఇబ్బందులు తో జిల్లాలో బదిలీల కౌన్సెలింగ్ మందకొడిగా సాగింది. గడువు ముగిసేటప్పటికి అధిక సంఖ్యలో ఎస్‌జీటీ బదిలీలు ఇంకా జరగాల్ని ఉన్నందున డీఈవో శైలజ కౌన్సెలింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించింది. బుధవారం రాత్రికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో సోమవారం రాత్రంతా జాగరణ చేయించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మంగళవారం కూడా ఇతే పద్ధతిలో కొనసాగించాలని అధికారులు సూచించారు. మంగళవారం 1301 నుంచి 2500 వరకు గల ర్యాంకులను పిలిచారు.

సర్వర్ కష్టాలు.. బదిలీల కౌన్సెలింగ్ లో సర్వర్ కష్టాలు తప్పలేదు. దీంతో ఆప్షనX్స ఎంచుకోవడంతో ఉపాధ్యాయులకు కొంత ఇబ్బంది ఎదుర్కొక తప్పలేదు.

నేడు 2501 నుంచి చివరి వరకు

ఎస్‌జీటీ కౌన్సెలింగ్‌కు సంబంధించి బుధవారం 2501 నుంచి చివరి సంఖ్య వరకు నిర్వహిస్తామని డీఈవో శైలజ తెలిపారు. అలాగే బుధవారం కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి చేసే అవకాశముందని తెలిపారు.

ముస్లిం ప్రాంతాల్లో అంగనX వాడీ కేంద్రాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌భాను

కడప, అర్బన్/క్రైం : ముస్లిం మైనార్టీలు వున్న ప్రాంతాల్లో ఉర్దూ అంగనX వాడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని అలాగే ఉర్దూ భాషను రెండో అధికార భాషగా అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆంధ్రప్రదేశX రాష్ట్ర మహిళా కమిషనX సభ్యురాలు పర్వీనX భాను అన్నారు. కడప జిల్లాలో రెండురోజుల పర్యటనలో భాగంగా ఆమె మంగళవారం ఉదయం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేఖరులతో మాట్లాడుతూ మహిళల్లో ఉద్యోగావకాశాలు కల్పించడానికి మహిళా కమిషనX పాటుపడుతోందని అన్నారు. జిల్లాలో గల్ఫ్‌కు వెళ్లే మహిళలు దోపిడీకి గురవుతున్నారని, ఇందుకు వారిలో అక్షరాస్యత లేకపోవడమే కారణమన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి ఆర్థికంగా వారిని ఆదుకున్నప్పుడే సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించగలరన్నారు. అనంతరం ఆమె కలెక్టర్ బాబూరావు నాయుడును కలిశారు. మైనార్టీ మహిళలు వున్న ప్రాంతాల్లో ఉర్దూ అంగనX వాడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందిస్తూ కలెక్టర్ ఐసీడీఎస్‌పీడీని అంగనX వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడ నుంచి ఆమె మహిళా పోలీస్‌స్టేషనX ను సందర్శించారు. ఆమెకు మహిళా పోలీసుస్టేషనX డీఎస్పీ వాసుదేవనX కేసు వివరాలను తెలియజేశారు.అక్కడికి వచ్చిన కొంతమంది బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వీరికి న్యాయం జరిగేలా చూడాలని డీఎస్పీని ఆదేశించారు. అక్కడ నుంచి ఆమె కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. అక్కడ సెల్‌లో ఓ కుటుంబానికి చెందిన వ్యక్తులు వున్నారని గుర్తించి వారితో పాటు చిన్నపిల్లలువున్నారని వారిని పాఠశాల, అంగనX వాడీ సెంటర్లకు పంపడానికి ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా ఖైదీల సమస్యలు తెలుసుకున్నారు. వారు తయారు చేస్తున్న ఆహారపదార్థాలను పరిశీలించారు. మహిళా ఖైదీలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సూపరింటెండెంట్‌ను కోరారు. అక్కడ నుంచి రిమ్స్‌కు వెళ్లి అక్కడ ఇటీవల గుడ్‌హార్ట్ ఫౌండేషనX నుంచి వచ్చిన అనాథలకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించి వారితో మాట్లాడారు. సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్ మాట్లాడుతూ జడ్జి చొరవతో 40 మంది గుడ్‌హార్ట్ ఫౌండేషనX బాధితులను రిమ్స్‌లో చేర్చుకొని వారికి మెరుగైన సేవలందిస్తున్నామన్నారు. అక్కడ వున్న ఓ బాలికను ఐసీడీఎస్ పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వనX స్టాఫ్ సెంటర్‌ను పరిశీలించి అక్కడ నమోదవుతున్న గృహహింస కేసులను పరిశీలించారు. కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఐసీడీఎస్ ఇనX చార్జి పీడీ మమత, చైల్డ్ ప్రొటెక్షనX ఆఫీసర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





మీడియాతో మాట్లాడుతున్న పర్వీన్‌భాను, మహిళా ఖైదీలు తయారు చేసిన పదార్థాలను రుచిచూస్తున్న పర్వీన్‌భాను

రాష్ట్రస్థాయి క్రీడా అకాడమీలో ప్రవేశాలకు ఎంపికలు

కడప, స్పోర్ట్స్ : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్రీడా అకాడమీల్లో ప్రవేశాలకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో ఎంఎస్ ఉమాశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడలో ఆగస్టు 5, 6 తేదీలలో జరిగే జూడో, జిమ్నాస్టిక్,వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్, క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిమ్నాస్టిక్స్ జూడో, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారులకు సంబంధించిన క్రీడా అకాడమీ కాకినాడ డీఎస్‌ఏ స్టేడియంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా అథ్లెటిక్ క్రీడా అకాడమీ నెల్లూరు డీఎస్‌ఏ స్టేడియంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో విభాగంలో 20 మంది చొప్పున క్రీడాకారులకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలోని సంస్కృతి, గ్లోబల్ స్కూల్, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 9, 10 వ తేదీన ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి,గ్లోబల్ స్కూలులో ఆర్చరీ, రైఫిల్ షూటింగ్, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్ జూడో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్చరీ, రైఫిల్,షూటింగ్ చెందిన అకాడమీలు విశాఖలోను, బాక్సింగ్ జూడో అకాడమీ అనంతరం డీఎస్‌ఏలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరచిన వారు ఈ ఎంపికల్లో పాల్గొనాలని సూచించారు. ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని తెలిపారు.

13న జిల్లా కార్యవర్గ సమావేశం

కడప, ప్రకాష్‌నగర్ : ఈ నెల 13వ తేదీన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఏపీవీహెచX పీఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నం చిన్నసుబ్బయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో కమిటీ నిర్వహించి జిల్లా, మండల కార్యవర్గాన్ని ఎంపిక చేస్తామన్నారు.

ఎమ్మార్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్


ప్రారంభిస్తున్న కలెక్టర్ బాబురావునాయుడు


వ్యాక్సిన్ వేయించుకున్న విద్యార్థులతో కలెక్టర్, తదితరులు

కడప, వినాయకనగర్ : జిల్లాలో మంగళవారం నుంచి ప్రారంభమైన మిజల్స్, రూబెల్లా టీకా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మొదటిరోజు ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ బాబురావునాయుడు ఎమ్మార్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు తట్టు-రూబెల్లా టీకాను తప్పక తల్లిదండ్రులు ఇప్పించాలన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ఒక వ్యాక్సిన్ ద్వారా రెండు రకాల రోగాలను నివారించవచ్చున్నారు. ఈ టీకాను పిల్లలు చదివే పాఠశాలల్లో, అంగన్ వాడీ కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో కూడా వేస్తారన్నారు.

ఈ టీకా చాలా సురక్షితమైందన్నారు. గర్భంతో వున్న మహిళలకు రూబెల్లా సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. దీని వల్ల పుట్టబోయే బిడ్డకు కంటిలోపాలు, వినికిడి లోపం, మెదడు, గుండె సంబంధిత లోపాలు కలుగుతాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం స్థాపించడానికి హెల్త్ ఇండెక్స్ బాగుండాలని అప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్ వాడీ టీచర్లు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ ఉమాదేవి, డీఎంహెచ్ వో డాక్టర్ మోక్షేశ్వరుడు, డీపీవో డాక్టర్ మల్లేశ్వరి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, డీసీహెచ్ ఎస్ డాక్టర్ ఎస్.జయరాజన్, డీపీవో సుబ్రమణ్యం, స్థానిక కార్పొరేటర్ ఆసం శివకుమారి, టీడీపీ నాయకుడు ఆసం నరసింహారెడ్డి, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

గల్ఫ్‌లో ఇబ్బందులు పడుతున్న వారిని రప్పిస్తాం

'బంధం' యాప్ ప్రారంభంలో కలెక్టర్, ఎస్పీ

కడప, కోటిరెడ్డిసర్కిల్ : రెవెన్యూ, పోలీసు, డీఆర్‌డీఏ శాఖల సమన్వయంతో జిల్లాలో గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి స్థితిగతులను తెలుసుకునేందుకు వారి కుటుంబీకులతో సంబంధం పెంచేందుకు బంధం అనే యాప్ ఉపయోగపడుతుందని అందుకే దీనిని తయారుచేశామని కలెక్టర్ బాబూరావునాయుడు తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బంధం యాప్‌ను ఎస్పీ అట్టాడ బాబూజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి వివరాలను ఎస్‌హెచ్ జీల ద్వారా గ్రామ స్థాయిలో సేకరించి డేటా బేస్ తయారు చేయడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే వారికి ప్రభుత్వపరంగా చేయూతనందించి వారిని మన జిల్లాలకు తిరిగి రప్పించడానికి వారిని ఆదుకునేందుకు చర్యలు చేపడతామన్నారు. డీఆర్‌డీఏ ద్వారా పెద్దఎత్తున నడుస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఎస్‌హెచ్ జీలకు గ్రామాలలో గల్ఫ్‌కు వెళ్లిన వారి వివరాలు తెలుస్తుంది కావున వారి సమన్వయంతో జాబితా తయారు చేస్తామని అక్కడ వెళ్లిన వారు ఇబ్బందుల్లో వుంటే వారిని తిరిగి రప్పించడానికి చర్యలు చేపడుతామన్నారు. గల్ఫ్‌కు వెళ్లే వారు ఏ ఏజెన్సీల ద్వారా వెళుతున్నారో వారి వివరాలు ఈ యాప్‌లో పొందుపరచి సమగ్ర సమాచారాన్ని తయారు చేస్తామన్నారు. దీనివల్ల చట్టబద్ధత లేని ఏజెన్సీలను తొలగించడానికి వీలవుతుందన్నారు. ఎస్పీ బాబూజీ మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే వారి సమస్యలను పరిష్కరించేందుకు బంధం కార్యక్రమం చేపట్టామని పోలీసుశాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు.


బంధం యాప్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో

రాయచోటి విద్యార్థులకు బంగారు పతకాలు

రాయచోటి టౌన్: జూలై 28, 29వ తేదీల్లో విశాఖపట్టణంలోని స్టేడియంలో జరిగిన మూడవ రాష్ట్ర స్థాయి బాలబాలికల తైక్వాండో కాడెట్ పోటీల్లో రాయచోటికి చెందిన క్రీడాకారులు బంగారు పతకాలు సాధించినట్లు తైక్వాండో అసోషియేషన్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సింగర సాంబశివయ్య తెలిపారు. ఈ సందర్భంగా అండర్-61 కేజీల విభాగంలో ఎ.సాయిరాం, ఓవర్ 65 కేజీల విభాగంలో షాహిద్‌హుస్సేన్‌లు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అలాగే అండర్-65 కేజీల విభాగంలో పునీత్‌రెడ్డి కాంస్యపతకం సాధించారన్నారు. బంగారు పతకాలు సాధించిన తైక్వాండో క్రీడాకారులను పీఆర్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాజు, ఎస్ఐ రమేష్‌బాబు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మడితాటి నరసింహారెడ్డి, పీడీ, వాలీబాల్ కోచ్ మనోహర్‌రెడ్డి అభినందించారు. అలాగే సాయిరాం అనే క్రీడాకారుడికి వృక్షరక్షణ సమితి అధ్యక్షుడు తులసీశ్వర్‌రెడ్డి రూ.2 వేలు నగదు బహుమతి ఇవ్వగా పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు రూ.1000 నగదు బహుమతిని అందజేశారు.


బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

అంతర్జాతీయ రాపిడ్ చెస్‌రేటింగ్‌లో రూపేష్



కడప, స్పోర్ట్స్ : నగరానికి చెందిన 8 ఏళ్ల రూపేష్‌రెడ్డి చదరంగంలో 1065 అంతర్జాతీయ రాపిడ్ చదరంగం రేటింగ్ సాధించాడు. ప్రపంచ చదరంగ సమాఖ్య ఎఫ్ఐడీఈ వారు ఆగస్టు నెల రేటింగ్ లిస్టులో రూపేష్‌రెడ్డిని ప్రకటించారు. రూపేష్ జూలై 22, 23వ తేదీలలో చెన్నై నగరంలో జరిగిన మొదటి దక్షిణమూర్తి స్మారక ర్యాపిడ్ పీడీ రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొని 9 మంది క్రీడాకారులతో తలపడి మూడున్నర పాయింట్లు సాధించాడు. దీంతో రూపేష్‌కు ఈ రేటింగ్ లభించింది. ఈయన సాధించిన అత్యున్నత ప్రతిభపై జిల్లా చదరంగం కార్యదర్శి అనీస్‌దర్బారీ, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

జాతీయ చదరంగం పోటీల్లో రాణించిన తృష్ణతేజ



కడప, స్పోర్ట్స్ : కడప జిల్లా ఎర్రగుంట్లకు చెందిన తృష్ణతేజ జాతీయ స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరచి రెండోస్థానంలో నిలిచింది. గత నెల 29 నుంచి 31వ తేదీ తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్ నగరంలో జరిగిన మొదటి ఐసీఎస్, ఎంసీఏ ఎఫ్ఐడీఈ రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో 9 రౌండ్లలో 5 పాయింట్లు సాధించింది. దీంతో బెస్ట్ ఉమెన్ ప్లేయర్ ఆఫ్ టోర్నమెంట్‌లో రెండో స్థానంలో నిలిచింది. ఈ క్రీడాకారిణి గత మూడేళ్ల నుంచి జిల్లా ఉమెన్ ఛాంపియన్ గా కొనసాగుతోంది. తృష్ణతేజ విజయానికి జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్‌దర్బారీ, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

పార్లమెంటులో బిల్లుపెట్టకపోతే టీడీపీని ఓడిస్తాం

కొండాపురం : వచ్చే శీతాకాల సమావేశాల్లో పార్లమెంటులో బిల్లు పెట్టకపోతే తెలుగుదేశం పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తులసిరాముడు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట 8వ రోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమనాయకుడు మందకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటానికి సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, రమేష్‌బాబు, గంగాధర్, రమణ, ఓబులేసు, కుళాయప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా కొత్త భవనం

● ఆస్పత్రిలో వసతులు నిల్

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు పట్టణంలో ప్రభుత్వ ఆస్పత్రి కొత్త భవనం అలంకారప్రాయంగా మారింది. రంగులు వేసి అలంకరించారు. దాదాపుగా కొత్త భవనం పూర్తయింది. అయితే ఆస్పత్రిలో కనీస వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

మంచినీటి సమస్య ఉన్నట్లు రో గులు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని డాక్ట ర్లు సమయపాలన పాటించడంలేదని ఎక్కువ శాతం వారి వారి ప్రైవేటు క్లీనిక్‌ల కే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ సమయంలో కరెంటు లేక టార్చిలైటు వేసి ఆపరేషన్ విజయవంతం చేసిన విషయం తెలిసిందే. అలాగే ఆస్పత్రి ఎదురుగా పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగించాలని, ప్రధాన రోడ్డు ఇరుకుగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

ఇప్పటికైనా కొత్తగా నిర్మించిన భవనం ఎప్పు డు ప్రారంభిస్తారోనని డాక్టర్లు, సిబ్బంది ఎ దురుచూస్తున్నారు.



క్యూలో నిలబడి ఉన్న రోగులు, ఆస్పత్రి భవనం లోపల దృశ్యం

ఎర్రగుంట్ల హిందూ శ్మశానవాటికను పరిరక్షించండి

● పాత ప్రహరీపైనే కొత్త ప్రహరీని నిర్మించాలని డిమాండ్

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్లలోని హిందూ శ్మశాన వాటికను పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు నియోజవర్గం ఇన్‌చార్జి వి.సులోచనారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.గంగిరెడ్డి నగరపంచాయతీ చైర్మన్ ముసలయ్యను డిమాండ్ చేశారు. మంగళవారం ఎర్రగుంట్ల చైర్మన్ కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిదులు మంజూరు అయ్యి ఆరునెలలు దాటినా ఇప్పటి వరకు ప్రహరీగోడ నిర్మించకపోవడం దారుణమన్నారు. ఇతర అవసరాలకు విచ్చలవిడిగా ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే నగర డంపింగ్ యార్డుకు కూడా స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నశ్మశాన వాటికను కూడా ఆక్రమిస్తే ఇక దహనక్రియలు ఎక్కడ నిర్వహించుకోరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ఓబయ్య, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



నగరపంచాయతీ ఛైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న జమ్మలమడుగు ఇన్‌చార్జి సులోచనారెడ్డి

పింఛన్ల పంపిణీలో జాప్యం జరగనివ్వం

● 10 దాటితే పనిచేయని సర్వర్ - వృద్ధులు పడిగాపులు

ఎర్రగుంట్ల : పింఛన్ల పంపిణీ జాప్యం కానివ్వమని నగరపంచాయతీ కమిషనర్ విజయసింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జడ్పీ పాఠశాల, మరికొన్ని పింఛన్ పంపిణీ కేంద్రాలను తనిఖీలు చేశారు. మొత్తం 2256 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. 1వ తేదీ వచ్చిందంటే చాలు పింఛన్ల పంపిణీ కేంద్రానికి ఉదయం 6 గంటల నుంచే వృద్ధులు చేరి పాస్‌పుస్తకాలను క్యూలో ఉంచుతున్నారు. ఉదయం 10గంటలలోపు సర్వర్ బాగా పనిచేస్తుందని, తరువాత మొరాయిస్తుందని అధికారులు తెలిపారు. సర్వర్ సమస్య ఉన్నప్పటికి వృద్ధులు, వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పంఛన్ల పంపిణీ పూర్తయ్యే వరకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. సర్వర్ సమస్య వల్లే ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచివుండాల్సి వస్తోందని వృద్ధులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వరకు వృద్ధులకు జడ్పిపాఠశాల కేంద్రలో తాగునీరు కూడా ఏర్పాటు చేయలేదు.



.పింఛన్‌కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు

ప్రతిరోజు ఏఎన్‌ఎం ఎంలు గ్రామాలకు వెళ్లాలి

కొండాపురం : ప్రతి రోజు ఏఎన్‌ఎం ఎంలు గ్రామాలకు వెళ్లాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగలక్ష్మిరెడ్డి తెలిపారు. స్థానిక పీహెచ్‌ సీని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో అబేట్ పిచికారీ చేయాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో మధుకుమార్, బాలనరసింహులు, హెచ్ ఎస్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



కొండాపురం పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న మలేరియా సబ్‌యూనిట్ అధికారి

లారీ, ట్రాక్టర్ ఢీ డ్రైవర్‌కు గాయాలు

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు రామిరెడ్డిపల్లె దారివద్ద మంగళవారం రాత్రి లారీ ట్రాక్టర్ ఢీకొని ఆనంద్ అనే వ్యక్తికి కాలు, చెయి విరిగాయి. వెంటనే 108 లో డ్రైవర్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. గాయపడిన వ్యక్తి పాలూరు గ్రామానికి చెందిన వారు. మెరుగైన చికిత్సకోసం తరలించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ● ఎర్రగుంట్ల - 9441112349
- ●ముద్దనూరు - 8099575259
- ●జమ్మలమడుగుటౌన్ - 9948300003
- ● జమ్మలమడుగురూరల్- 9848855313
- ● మైలవరం - 9912265711
- ● పెద్దముడియం - 9494835608
- ● కొండాపురం- 9440941345

గ్రంథాలయ అభివృద్ధికి రూ.లక్ష వితరణ



చెక్కును అందజేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ ఎం.ఎల్. నారాయణరెడ్డి కుమార్తె డాక్టర్ మామిళ్ల ఇందిర, అల్లుడు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పట్టణంలో కొత్తగా తయారవుతున్న ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో ఫర్నీచర్, అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బండారు శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఇంగ్లాండ్ దేశంలో నివశిస్తూ జన్మభూమి మీద అభిమానంతో మన పట్టణ గ్రంథాలయానికి విరాళం ఇచ్చిన ఇలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకుని గ్రంథాలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరా. రాష్ట్రంలోనే అత్యుత్తమ గ్రంథాలయంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. అలాగే ఇంతటి భారీ విరాళాన్ని ప్రకటించినందుకు డాక్టర్ ఎం.ఎల్.నారాయణరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శివగణపతి, సభ్యులు ఎం.వి.కొండారెడ్డి, ఎ.చంద్రహాసరెడ్డి, ఎం.ఎల్.నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాజా ఫౌండేషన్‌కు రూ.2 లక్షలు విరాళం

మైలవరం : మండల కేంద్రంలోని రాజా ఫౌండేషన్‌లో అనాథ చిన్నారులకు పలువురు దాతలు రూ.2 లక్షలు విరాళాన్ని రాజా ఫౌండేషన్ అధినేత రాజారెడ్డికి, చిన్నారులకు మంగళవారం చెక్కును అందించారు. తెగులపల్లి అచ్చమ్మ సేవా సదన్ వ్యవస్థాపకులు డాక్టర్ సదాశివారెడ్డి, యూఎస్‌ఎస్‌లో ఉంటున్న నరసింహారెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఎంఎల్ నారాయణరెడ్డి తదితరులు రాజా ఫౌండేషన్‌ను సందర్శించి అనాథ చిన్నారులకు ఈ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాజా ఫౌండేషన్ సిబ్బంది గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ చిన్నారులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

5వ రోజు రిలే దీక్షలు

మైలవరం : స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదురుగా నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంకు అయిదవ రోజుకు చేరాయి. 5వ రోజు వర్గీకరణ దీక్షలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు శేషయ్య, దస్తగిరి, శివరామయ్య, వెంకటేష్, రవి, గురునాథ్‌లు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గురుస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు మాదిగలపట్ల నిర్లక్ష్య ఆలోచన ధోరణి విడనాడి వెంటనే జరగబోవు అసెంబ్లీలో తీర్మాణం చేసి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు.

లైసెన్సు లేకుంటే కేసులు నమోదు చేస్తాం

పెండ్లిమర్రి: వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా వుండాలని, లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రోషన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కడప-పులివెందుల ప్రధాన రహదారిపై వెయ్యినూతల కోన క్రాస్ వద్ద ఎస్సై సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్ వారికి జరిమానా విధించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	7989554548
పెండ్లిమర్రి	9550811311
వీఎన్ పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: అంధగాడు
చెన్నూరు	
కృష్ణ	: గౌతమ్‌నంద

చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

చెన్నూరు: మండల వ్యాప్తంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వున్న చిన్నారులందరికీ మీజిల్స్-రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ అందిస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ ను చిన్నారులకు వేశారు. బాలుర ఉన్నత పాఠశాలతో పాటు, ఉర్దూ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. అలాగే వ్యాక్సిన్ గురించి, వాటివల్ల కలిగే ఉపయోగాల గురించి తహసీల్దార్ వైఎస్ సత్యానందం, ఎంపీడీవో మహబూబ్‌బీ, మండల ఉపాధ్యక్షుడు కె.విజయభాస్కర్‌రెడ్డిలు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు.

అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ తో తట్టు, రూబెల్లా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి.రాజేశ్వరి, హెల్త్ ఎడ్యూకేటర్ జయరామ్, సూపర్‌వైజర్ రామాంజులరెడ్డి, సీహెచ్ వో భాగ్యమ్మ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరులో విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

వీరపునాయునిపల్లె

స్థానిక పీహెచ్ సీ సెంటర్‌లో మంగళవారం ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి కృష్ణచైతన్య ప్రారంభించారు. మీజిల్స్, రూబెల్లా టీకాలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, ఆసుపత్రి, తదితర ప్రాంతాలలో వేయడం జరుగుతుందన్నారు. కావున 9 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న ప్రతి చిన్నారికి ఈ టీకాను తప్పక వేయించాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

వల్లూరు

అర్హత కలిగిన ప్రతి పిల్లలకు ఎంఆర్ టీకాను వేయించాలని స్థానిక డాక్టర్ లక్ష్మీ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ టీకాను విద్యార్థిని, విద్యార్థులకు వేయించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ రామక్రిష్ణారెడ్డి, సర్పంచ్ శారద హాజరై పిల్లలకు టీకాను వేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన విద్యార్థులకు ఈ ఎంఆర్ టీకా వేయిస్తే మంచిదని పేర్కొన్నారు. ఈ టీకా వేయించడం వలన తట్టు, రూబెల్లా వ్యాధులను నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి

ఎంఆర్ టీకా వేయించడం వల్ల మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నయం చేయవచ్చని పెండ్లిమర్రి పీహెచ్ సీ వైద్యుడు బాలకొండ్రాయుడు తెలిపారు. మంగళవారం 352 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. సెప్టెంబరు 8వ తేదీలోపు 15 సంవత్సరాలలోపు వున్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా టీకా వేయించుకోవాలన్నారు.

భూములు కోల్పోయిన వారికి పరిహారమివ్వాలి

వీరపునాయునిపల్లె : భారతి సిమెంటు ఫ్యాక్టరీతో భూములు కోల్పోయిన వారికి ఎకరాకు రూ.7.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతి సిమెంటు భూ నిర్వాసితుల సమస్యలపై 2014 నుంచి పోరాడుతున్నా హామీలు అమలుకావడం లేదన్నారు. భూమి కోల్పోయిన వారికి కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిని కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇవన్నీ నెరవేరడం లేదన్నారు. ఇప్పటికి రెండు దఫాలుగా భారతి యాజమాన్యం మోసపూరిత వైఖరి మూలంగా రైతులు, రైతు బిడ్డలు, నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. చర్చలు జరపడం తప్పా ఆచరణలో వారికి నష్టపరిహారం చెల్లించిన పాపాన పోలేదన్నారు. భూ నిర్వాసితుల కుటుంబాల వారికి పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్టు దినసరి కూలీగా పనిచేస్తున్న వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతన చట్టం జీవో 11ను వర్తించాలని కోరారు. భారతి సిమెంటు నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి ప్రకృతి పైన, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. అంతేకాకుండా ఫ్యాక్టరీ చుట్టూ 15 కిలోమీటర్ల వరకు ఉన్న పంటలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. కావున ఈ సమస్యలన్నిటిపై భారతి సిమెంటు యాజమాన్యం పరిష్కారం చూపాలని, లేకుంటే పోరాటం జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య

స్వచ్ఛపక్షం ప్రారంభించిన విద్యార్థులు

కమలాపురం రూరల్ : భారత ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛపక్షంను స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛపక్షం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆగస్టు 1 నుంచి 15వ తేది వరకు పాటించాలని తెలిపిందని, ఇందులో భాగంగా స్వచ్ఛ శిబిరాన్ని ఎన్ ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు, కళాశాల విద్యార్థులు ప్రారంభించి ప్రతిజ్ఞ చేశారన్నారు. పరిశుభ్రతే ధ్యేయంగా ఈ 15 రోజులు అంకితం కావాలని దేశాన్ని పరిశుభ్రంగా తీర్చేందుకు వారానికి రెండు గంటల చొప్పున 2017-18 సంవత్సరంలో దాదాపు వంద గంటలు పరిశుభ్రత కోసం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బరాయుడు, పీఆర్‌వో ప్రభుదాసు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి



ప్రధానోపాధ్యాయుడు సాలవరాజును సన్మానిస్తున్న ఎంఈవో

సీకేదిన్నె: ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని బదిలీపై వెళ్లిన చోట మంచి పేరు తెచ్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి నాగమునిరెడ్డి అన్నారు. జమాల్‌పల్లె హైస్కూల్ నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు సాలవరాజు, క్రిష్ణప్రసాద్, ఖాదర్‌బాషా తదితర ఉపాధ్యాయుల కృషి వల్ల ఉన్నత పాఠశాలగా మారిందన్నారు. వారి కృషిని మిగతా ఉపాధ్యాయులు నిలబెట్టాలన్నారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు బాగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.

రేపు ఉత్తరద్వార దర్శనం

కమలాపురం రూరల్: మండల పరిధిలోని రామాపురం క్షేత్రంలో ఆగస్టు 3వ తేదిన ఉత్తరద్వార దర్శనం నిర్వహించనున్నారు. ప్రతి నెల శుక్ల ఏకాదశికి ఈ ఆలయంలో ఉత్తరద్వార దర్శనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పుణ్యభూమి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సాయినాధశర్మ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

చిన్నారులకు టీకాలు

సీకేదిన్నె : మండలంలో రూబెల్లా, మిజల్స్ టీకా కార్యక్రమంలో తొలిరోజు 685 మందికి వేసినట్లు మండల వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. కమ్మవారిపల్లె సబ్‌సెంటర్ పరిధిలోని కమ్మవారిపల్లె, గోపాలపురం, అప్పరాజుపల్లె గ్రామాలలోని పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. తల్లిదండ్రుల సహకారం బాగా వుందని, వారి పిల్లలను స్వచ్ఛందంగా తీసుకొచ్చి వ్యాక్సిన్ వేయించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా డాక్టర్ తిరుమలయ్య బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ ప్రతి పాఠశాలలో వేయించాలి

కమలాపురం రూరల్ : ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి పాఠశాలలో వేయించేలా చూడాలని ఎంఈవో ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఆయన దాదిరెడ్డిపల్లె ఎంపీపీ పాఠశాలలో పాల్గొని మాట్లాడారు. ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి విద్యార్థికి వేసే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.

ఈ టీకాల వల్ల తట్టుతో పాటు ఇతర వ్యాధులు రావన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

చక్రాయపేట: బుధవారం నుంచి పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయమ్మ తెలిపారు. ఎంపీడీఓ, తహసీల్దార్ ఒక్కొక్క టీంగా ఏర్పడి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. పక్కా గృహాలు, మరుగుదొడ్లపై చర్చిస్తామన్నారు. మంజూరై వచ్చిన జాబితాలో పేర్ల ను చదివి అర్హులని తేల్చి ఇళ్లు, మరుగుదొడ్లు మంజూరు చేస్తామన్నారు. 2న అద్దాలమర్రి, చక్రాయపేట, 3న కల్లూరుపల్లె, చిలేకాంపల్లె, 4న కె ఎర్రగుడి, వైబి పల్లె, 5న కె రాజుపల్లె, గండి కొవ్వూరు, 7న కుమార్లకాల్వ, గొట్లమిట్ల, 8న కుప్పం, మారెళ్లమడక, 9న సురభి, 10న నెర్సుపల్లె, కొండప్పగారిపల్లెల్లో సభలు ఉంటాయన్నారు.

ఎస్సీ కాలనీల దత్తత

చక్రాయపేట: మండలంలోని ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాలు గుర్తించి అభివృద్ధి పరిచేందుకు అధికారులు దత్తత తీసుకున్నారు. కుమార్లకాల్వ ఎస్సీ కాలనీని భగీరథ మ్మ, చిలేకాంపల్లె కాలనీని రాజశేఖర్‌రెడ్డి, కుప్పంను శంకరాచార్యులు, నెర్సుపల్లె ఎస్సీ కాలనీని సంజీవరెడ్డి, మహదేవపల్లె ఎస్సీ కాలనీని శ్రీనానాయక్, కె ఎర్రగుడి ఎస్సీ కాలనీని రవీంద్రనాయక్, సురభి ఎస్సీ కాలనీని కృష్ణ య్య, చక్రాయపేట ఎస్సీ కాలనీని భారతికుమార్, కె రాజుపల్లె ఎస్సీ కాలని షబ్బీర్ బాష, గండికొవ్వూరు ఎస్సీ కాలనీని డాక్టర్ జ్వాలాపతి, ఎర్రబొమ్మనపల్లె ఎస్సీ కాలనీని వీరాంజనేయులు, మారెళ్లమడక ఎస్సీ కాలనీని ఆదెప్ప దత్తత తీసుకున్నారు. సమస్యలను గుర్తించి ఉన్నతాధికారులకు తెలియజేసి కాలనీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఏ మేరకు చేస్తారో వేచిచూడాల్సి ఉంది.

వ్యాక్సిన్ ను తప్పక వేయించాలి



పులివెందులలో చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్లు, వేంపల్లె చైతన్య హైస్కూల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

పులివెందుల టౌన్: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ ను చిన్నారులకు తప్పక వేయించాలని నలపురెడ్డిపల్లె పీహెచ్ సీ డాక్టర్ షాలిని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వ్యాక్సిన్ ను మొదటి రోజు స్థానిక స్వామి వివేకానంద పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఈ టీకాను తప్పక వేయించాలన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ టీకాలు నెలరోజులు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులందరికీ వేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి, సూపర్‌వైజర్ సతీష్, పాఠశాల కరస్పాండెంట్ పద్మలత, డైరెక్టర్ సోమశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో...

సింహాద్రిపురం: ఎంఆర్ వ్యాక్సిన్ తో దేశ సంపదను కాపాడినట్లేనని ఉపసర్పంచు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సింహాద్రిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభోత్సవాన్ని ఉపసర్పంచు రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచు మాట్లాడుతూ ప్రస్తుతం చిన్నపిల్లలు భవిష్యత్తులో కాబోయే దేశ సంపద అన్నారు. అలాంటి పిల్లలను వ్యాధుల బారిన పడకుండా వ్యాక్సిన్ ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. డాక్టర్ మల్లికార్జునయ్య మాట్లాడుతూ ఈ ఎంఆర్ వ్యాక్సిన్ ను మంగళవారం నుంచి సెప్టెంబర్ 8 వరకు ప్రతి చిన్నారికి వేస్తామన్నారు. హెచ్ ఎస్ సుకుమార్, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో...

తొండూరు: మల్లేలలో ఎంఆర్ టీకాలను ఎంపీపీ భూమిరెడ్డి జయప్రద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15ఏళ్ల లోపున్న ప్రతి ఒక్కరికీ ఈ టీకాను వేస్తామన్నారు. మండలంలో జరుగుతున్న ఎంఆర్ టీకా పంపిణీపై జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేష్‌కుమార్ పర్యవేక్షించారు.

వేంపల్లెలో...

వేంపల్లె: వేంపల్లెలోని చైతన్య హైస్కూల్లో మంగళవారం 1200 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించినట్లు వైద్యాధికారి తాజుద్దీన్ తెలిపారు. ఆ పాఠశాలలో వైద్యసిబ్బంది మంగళవారం ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి దగ్గరుండి విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ ను వేయించారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు పిల్లలకు రాకుండా ముందు జాగ్రత్తగా వేయిస్తున్నామని వైద్యసిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ ఓ సుబ్బారావు, సూపర్‌వైజర్లు బాబా ఫకృద్దీన్ , వెంకటేశ్వర్లు, కవిత, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

వేంపల్లె: రోగులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని పులివెందుల ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీకి ఎంపికైన నంద్యాల హేమాద్రిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఉన్న సతీష్‌రెడ్డిని కలిశారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గండి ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గండి దేవస్థాన సభ్యులు పసుపులేటి బాబు హేమాద్రిరెడ్డిని పూలమాలలతో సత్కరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ట్రిపుల్ఐటీలో స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ



స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేస్తున్న డైరెక్టర్ భగవన్నారాయణ, విద్యార్థులు

వేంపల్లె: మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ డైరెక్టర్ భగవన్నారాయణ విద్యార్థులకు సూచించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు క్యాంపస్ ఆవరణలో మొక్కలు నాటడం, 6 నుంచి 14వ తేదీ వరకు దత్తత గ్రామాల్లో పర్యటించి మొక్కలు నాటి సంరక్షించడం ప్రజల బాధ్యత అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్య పరుస్తామన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఓ అమరేంద్రకుమార్, ఎన్ ఎస్ఎస్ అధికారులు బ్రహ్మానందయ్య, భాస్కరయ్య, వెంకటరమణ, వెంకటేశ్ , రమేష్, శాంతరాజ్, మీనాక్షిదేవి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇన్ పుట్ సబ్సిడీ పరిహారం ఇంకెప్పుడిస్తారో ?



బ్యాంకు వద్ద ఇన్‌పుట్ సబ్సిడీ పత్రాలతో రైతులు

పులివెందుల టౌన్: ప్రభుత్వం రైతులకు 2016 పెట్టుబడి రాయితీ పత్రాలను ఇచ్చారు కానీ పరిహారం ఎప్పుడిస్తారో అని ఎదురు చూస్తున్నారు. 2016-17 ఖరీఫ్ సీజన్ లో సాగుచేసిన వేరుశనగ, పత్తి పంటలు తీవ్ర వర్షాభావంతో ఎండిపోయాయి. దీంతో ప్రభుత్వం మండలంలోని ఆరు పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలకు కలిసి 1718 మంది రైతులను గుర్తించి ఇన్ పుట్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ పత్రాలు పంపిణీ చేసి నెలరోజులు దాటిపోయినా పరిహారం మాత్రం రైతుల ఖాతాల్లో జమకాలేదు. ఈ పత్రాలు తీసుకుని బ్యాంక్ ఖాతాలను పరిశీలిస్తే జమ కాలేదని బ్యాంకర్లు చెబుతున్నారని పలువురు రైతులు అంటున్నారు. దీంతో పత్రాలు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు చేయూత

కుమార్తె పేరిట డిపాజిట్

వేంపల్లె: గత నెలలో సీబీఆర్ డ్యాంలో పడి మృతిచెందిన షేక్ బాబావల్లి కుటుంబానికి రోషిణి ట్రావెల్స్ నిర్వాహకులు మౌలా చేయూత ఇచ్చారు. రోషిణి ట్రావెల్స్‌లో అసిస్టెంట్ షేక్ బాబావల్లి విహార యాత్రకు వెళ్లి డ్యాంలో పడి మృతి చెందాడు. దీంతో రోషిణి ట్రావెల్స్ నిర్వాహకులు మౌలా కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాడు. మృతుడి కుమార్తె చాందిని పేరు మీద లక్ష రూపాయలు పోస్టాఫీసులో డిపాజిట్ చేసి బాండును టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు షబ్బీర్ ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు. ఖర్చుల కోసం మరో రూ. 10వేలు అందజేశారు. చంద్రన్న బీమా ద్వారా రూ. 5లక్షలు, టీడీపీ సభ్యత్వ నమోదు కార్డు ద్వారా మరో రూ. 2లక్షలను మంజూరు చేయించేందుకు శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి కృషిచేస్తున్నట్లు తెలిపారు.

ఎరువుల డీలర్లకు ఇ-పాస్ యంత్రాల పంపిణీ



డీలర్లకు ఇ-పాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్న ఏడీఏ వెంకటరమణారెడ్డి

పులివెందుల టౌన్: పులివెందుల డివిజన్ పరిధిలోని 48 మంది ఎరువుల డీలర్లకు ఇ-పాస్ యంత్రాలను ఏడీఏ వెంకటరమణారెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు రైతుల ఆధార్‌కార్డు ఆధారంగానే ఎరువులు విక్రయించాలన్నారు. అలాగే రైతులు అవసరం ఉన్న ఎరువులు పిఓఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాల ద్వారానే ఎంఆర్‌పీ ధరలకు ఇస్తామన్నారు. ఈ విధానాన్ని ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పంపిణీ చేస్తారన్నారు. ఈ యంత్రాల ద్వారా ఎలాంటి అక్రమాలకు తావు ఉండదన్నారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలుకు వచ్చే సమయంలో ఆధార్ కార్డు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఎరువుల డీలర్లు ఇ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని, అలా కాకుండా మాన్యువల్‌లో విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఓ మధుసూదన్ రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

సహకార సంఘం మాజీ సొసైటీ అధ్యక్షుడి మృతి

ఖాజీపేట : మండల పరిధిలోని కోటంగురువాయపల్లెకు చెందిన బత్తెన మల్లేశ్వరరరెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. మల్లేశ్వరరెడ్డి గతంలో కె.అగ్రహారం సహకార సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. మండల నేతలు గుజ్జల రామక్రిష్ణయ్య, డి.శ్రీనివాసుల్‌రెడ్డి (వాసు), డి.గంగాధర్‌రెడ్డి తదితరులు ఆయన వెంట వున్నారు.

ఇలా ఉంటే... నీరు పారేదెలా.?

చాపాడు: మండల కేంద్రమైన చాపాడులోని చాపాడు ఛానెల్‌కు సంబంధించిన 1వ నెంబరు ఉప కాలువ కంపచెట్లు, మట్టి, ఇతర వ్యర్థాలతో నిండి ఉంది. సుమారు ఒక కిలోమీటరు దూరం కాలువ పూడిక పేరుకుపోయింది. ఈ ఉపకాలువ కింద సుమారు 15 వందల ఎకరాల భూములు ఉన్నాయి. కాలువల్లో ఇలాగే పూడిక ఉంటే చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందవని రైతు లు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


పూడిక తీయని కేసీ కాలువ

ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ


రేషన్ బియ్యం ఉచితంగా అందచేస్తున్న నాయకులు

మైదుకూరు : తెలుగుదేశం ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇస్తున్న 5 కిలోల బియ్యంను ఉచితంగా పంపిణీ చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని చిన్నయ్యగారిపల్లెలో మంగళవారం పార్టీ నాయకులు ఎ చంద్ర ఓబుళరెడ్డి (టీకే) మరియు చంద్రోబుళరెడ్డిలు తమ 24వ రేషన్ షాపు పరిధిలోని తెల్లరేషన్ కార్డు కల్గిన వారందరికి మనిషికి 5 కిలోల చొప్పున బియ్యంను ఉచితంగా అందచేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన కుమారుడు మహేష్‌యాదవ్ ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల కొనసాగిస్తామని, బియ్యం ఉచితంగా ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ మేరకు వారు మంగళవారం ఉచితంగా బియ్యం అందచేశారు.

ప్రమాదకరంగా బావి



దువ్వూరు : మండల పరిధిలోని గుడిపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో పురాతన బావి ప్రమాదకరంగా ఉంది. పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు బావిలో పడే ప్రమాదం ఉంది. పాఠశాలకు అడుగు దూరంలో బావి ఉందని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదున్నారు. బావి అధిక లోతు ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, బావిని పూడ్చాలని కోరుతున్నారు.

ఎన్టీఆర్ గృహాలపై తనిఖీ

బి.కోడూరు : మండల పరిధిలోని మున్నెల్లి పంచాయతీ, ఐత్రంపేట పంచాయితీల్లో ఎన్టీఆర్ గృహాలపై తహసీల్దార్ దుగ్గిరెడ్డి మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నెల్లి పంచాయితీకి 190 గృహాలు, ఐత్రంపేట పంచాయతీకి 50గృహాలు మంజూరయ్యాయని, వాటిని లబ్ధిదారులు ప్రభుత్వనిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని ఆయన తెలిపారు. హౌసింగ్ ఏఈ చిన్నారెడ్డి, వీఆర్వో విజయ్‌కుమార్, ఔషింగ్ వర్కింగ్ ఇన్సిపెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో ప్రైవేటుపాఠశాలలు బంద్

రైల్వేకోడూరు : పట్టణంలోని ప్రైవేటుపాఠశాలలు సోమవారం బంద్ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు ఫైర్‌ఎన్‌వోసీ ప్రతిఏటా కాకుండా పదిసంవత్సరాలకు ఒక్కసారి రిన్యూవల్ చేయాలని రైల్వేకోడూరు నియోజకవర్గం ప్రైవేటుపాఠశాలల అధ్యక్షుడు ఎంవీకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కమర్షియల్ ట్యాక్సులు, ప్రొఫెషనల్‌ట్యాక్సులు రద్దుచేయాలని డిమాండు చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టాలనే 2017 సెల్ఫ్‌ఫైనాన్స్‌డ్ విద్యా చట్టంలోని మార్పులను విద్యావేత్తలతో చర్చలు జరపాలని కోరుతూ పాఠశాలలను బంద్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ

సుండుపల్లె : ప్రైవేటు పాఠశాలల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సోమవారం ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వర్‌రావుకు వినతి పత్రం అందించారు. ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్ ఆధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి అభిషేక్, సభ్యులు రెడ్డెయ్యరాజు పాల్గొన్నారు.

భారతదేశం భౌగోళిక పరిస్థితులపై అవగాహన


ఆదర్శపాఠశాలలో భారతదేశం నమూనా ముందు విద్యార్థులు

పుల్లంపేట : భారతదేశం చిత్రపటా న్ని బంకమట్టితో ఏర్పాటు చేసి భౌగోళిక పరిస్థితుల గురించి స్థానిక ఆదర్శపాఠ శాలలో ప్రిన్సిపాల్ ఫిజోహైకెల్ విద్యార్థు లకు అవగాహన కల్పించారు. స్వాతం త్ర్య దినోత్సవాన్ని పరిష్కరించుకొని ముందస్తుగా విద్యార్థులతో బంకమట్టి తెప్పించి భారతదేశ చిత్రపటాన్ని వేయించామన్నారు. దేశంలోని ఏయే ప్రాంతాల్లో ఎండునేలలు ఉన్నాయి, ఎ క్కడెక్కడ ఏయే పంటలు పండుతాయి, నదులు, అడవులు, ఎడారులు తదితర వాటి గురించి చిత్రపటాన్ని విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కల్పించారు. సురేంద్ర, రేంజX , ఇమాంషావల్లీ తదితర విద్యార్థులు చిత్రపట్టాన్ని బంకమట్టితో ఏర్పాటు చేశారు.

పుట్టాకు కృతజ్ఞతలు


పుట్టాకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

మైదుకూరు : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మX , వైస్ చైర్మX గా ఎంపికైన బీపీ సుధాకర్‌రెడ్డి, గౌస్‌లు హైదరాబాదులో ఉన్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం పాటు పడుతన్న తమను ఆయన గుర్తించి పదవులు ఇవ్వడంతో మాకు మరింత బాధ్యత అప్పగించారని, అభివృద్ధి పథకాలను ప్రజల్లో తీసుకుపోయి 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని, మిమ్ములను గెలిపించి తీరుతామని పుట్టా సుధాకర్‌యాదవ్‌కు తెలిపారు. ఆయనకు పూలమాల వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి బాబు, నాయబ్, షరీఫ్, గుండంరాజు సుబ్బయ్య, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి మూసివేతపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

పుల్లంపేట : మండల పరిధిలోని కొండ్లోప ల్లె గ్రామంలో రైతు సాంబయ్య రోడ్డుకు అ డ్డంగా కంచె వేసి మూసివేశారని తహ సీల్దార్ గౌరీశంకర్‌కు సోమవారం దొం డ్లోపల్లె గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.
తన పట్టా భూమిలో రోడ్డు వేశాడని సాంబయ్య గ్రామస్తులను బెదిరిస్తున్నారన్నారు. 2009 సంవత్సరంలో ప్రభుత్వం రోడ్డు కూడా వే సిందన్నారు. రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు.

ఆంధ్రజ్యోతి
4
ప్రొద్దుటూరు
కడప, బుధవారం 2 ఆగస్టు 2017
ప్రొద్దుటూరు, రాజుపాళెం

ముంపువాసులతో నేడు కలెక్టర్ రెండోవిడత సమావేశం

కొండాపురం : రెండోవిడత ముంపువాసులతో బుధవారం కలెక్టర్ బాబురావు నాయుడు సమావేశం కానున్నట్లు తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సాయింత్రం 3 గంటలకు యర్రగుడి, సాయింత్రం 4 గంటలకు చామలూరు, 5 గంటలకు తాళ్ళప్రొద్దుటూరు గ్రామాల ప్రజలతో సమావేశమవుతారన్నారు. ముందుగా నిర్ణయించిన మేరకే వారి సమస్యలను చర్చించేందుకు కలెక్టర్ హాజరవుతారని తహసీల్దార్ తెలిపారు.

విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు

● తొలిరోజు 14 పాఠశాలలో 82 శాతం మందికి టీకాలు



వ్యాక్సినేషన్ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ ఎం.లింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్ : ప్రాణాంతక వ్యాధులైన తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించడానికి మిజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం మంగళవారం పాఠశాలలో ప్రారంభించారు తట్టు వల్ల న్యూమోనియా, డయేరియా, మెదడువాపు వ్యాధులు సంక్రమించి ప్రాణాంతకంగా మారుతాయి. గర్భిణులకు రూబెల్లా వ్యాధి సోకినపుడు పిల్లలకు వినికిడి లోపం, కంటి జబ్బులు, గుండె సంబంధ రోగాలు కలుగుతాయి. ఈ రెండు వ్యాధులను నివారించడానికి ప్రభుత్వం మిజిల్స్ రూబెల్లా టీకా కార్యక్రమం చేపట్టింది. మొదట పాఠశాల విద్యార్థులకు, ఆ తర్వాత అంగన్వాడీ చిన్నారులకు, బడి బయట ఉన్న పిల్లలకు కూడా టీకాలు వేయనున్నారు. క్రమంలో మొదటి రోజు పట్టణంలోని 14 పాఠశాలల్లో 2,083 మంది విద్యార్థులకు టీకాలు వేయాలనేది లక్ష్యం కాగా 17,012 మందికి టీకాలు వేయడం జరిగింది. గురవయ్యతోటలోని గౌతమ్ హైస్కూలులో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ ఎం.లింగారెడ్డి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఎస్‌వీవీ ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి టీకాల కార్యక్రమాలను ప్రారంభించారు.

9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలు టీకాలు వేయించుకోవాలని, టీకాల వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని వైద్యులు చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సత్యరంగయ్య, హనీఫ్‌బాబా, వెంకటశ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్తలు, పాఠశాల హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇళ్లు తీసుకుంటే అప్పులపాలే

లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించే ప్రభుత్వ ఇళ్ల తీసుకుంటే పేదలు అప్పులపాలు అవుతారని ఎమ్మెల్యే ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. స్థానిక 5వ వార్డులో సోమవారం ఇంటి లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్ధ సెంటు స్థలంలో నిర్మించే ఇళ్లకు లబ్ధిదారుని వాటాగా 300 చ.అ. ఇంటికి రూ.500, 360 చ.అ.ల ఇంటికి రూ.50 వేలు, 430 చ.అ. ఇంటికి రూ.లక్ష లబ్ధిదారుని వాటాగా చెల్లించాలన్నారు. ప్రభుత్వం కేంద్రం వాటాగా రూ.1.50 లక్షలు, రాష్ట్రం వాటాగా రూ.1.50 లక్షలు రాయితీ ఇస్తుందన్నారు. మిగిలిన నాలుగు లక్షలు బ్యాంకు రుణం ఉంటుందన్నారు. రూ.4 లక్షలు రుణం 30 యేళ్లలోపు చెల్లించాలని, అంతవరకు ఆ ఇంటిపై లబ్ధిదారునికి ఎలాంటి హక్కులు ఉండవన్నారు. పిచ్చుక గూళ్ల లాంటి ఇళ్లలో పేదలు నివసించాలని ప్రభుత్వం భావించడం వారిని అవమానపరచడమేనన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం టీడీపీ ప్రభుత్వంలోని పెద్ద స్కాం కాబోతోందన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల నుంచి పైసా వసూలు చేయకుండా బ్యాంకు ద్వారా అప్పు లేకుండా ఇంటిపైన హక్కు కల్పించి రెండు సెంట్లలో డబుల్ బెడ్‌రూం కట్టించి ఇవ్వాలన్నారు. దీనిని చంద్రబాబు ఎలాగో చేయలేరని, 2019లో జగన్ అధికారంలోకి రాగానే పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూం ప్లాట్ కట్టించి ఇస్తారన్నారు. కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రసాద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



5వ వార్డులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

117వ అంశంపై
డీసెంట్ నోట్ ఇచ్చిన టీడీపీ కౌన్సిలర్లు



కమిషనర్‌కు డీసెంట్ నోట్ ఇస్తున్న టీడీపీ కౌన్సిలర్లు

ప్రొద్దుటూరు అర్బన్: సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని 117వ అంశంపై 14 మంది టీడీపీ కౌన్సిలర్లు డీసెంట్ నోట్‌ను కమిషనర్ శేషన్నకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ 117వ అంశం మహిళా కళాశాల స్థలం 8.47 ఎకరాలను నివాస స్థలంగా మార్పు చేయడానికి అజెండాలో చేర్చిన అంశంపై తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మహిళల అభివృద్ధి కోసం నెలకొల్పిన ఉమెన్స్ కాలేజీకి చెందిన ఆస్తుల్లో 11 ఎకరాలు మేనేజ్‌మెంట్ విక్రయించిన వ్యవహారంలో కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయన్నారు. విక్రయించిన సొమ్ము కూడా కాలేజీ ట్రస్టు ఖాతాలో జమ కాలేదని, ఇదంతా కొందరు రాజకీయ నేతలు మేనేజ్‌మెంట్‌లో ఉన్న వ్యక్తులు కుట్రపన్ని స్వార్థ ప్రయోజనాల కోసం విక్రయించుకుని కోట్లు కొల్లగొట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఆరోణలు ఉన్న స్థలాన్ని నివాస స్థలాలుగా మార్చడానికి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించి దోపిడీలో భాగం కావాలనా అని వారు విమర్శించారు. ఈ డీసెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, మున్సిపల్ మంత్రి నారాయణ, కలెక్టర్ బాబూరావునాయుడులకు పంపారు. 117వ అంశంపై టీడీపీకి చెందిన కౌన్సిలర్లు ముక్తియార్, బాబయ్య, రాందాసు, సీతారామిరెడ్డి, భ్రమరాంబ, గంగాదేవి, జయశంకర్, పద్మావతి, రామాంజనేయరెడ్డి, శ్రీనివాసులు, క్రిష్ణవేణి, చెన్నకృష్ణమ్మ, ఖలీల్, సాదకూన్, వెంకటలక్షుమ్మ, రఫిలు డీసెంట్ ఇచ్చినవారిలో ఉన్నారు. ఈ 15 మందితోపాటు 9 మంది వైసీపీ కౌన్సిలర్లు డీసెంట్ ఇచ్చారు. మొత్తం 40 మంది కౌన్సిలర్లు ఉండగా 24 మంది 117వ అంశంపై డీసెంట్ ప్రకటించారు.

సి లాంగ్వేజీలో నూతన ఆవిష్కరణ

ప్రొద్దుటూరు టౌన్: వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సీఎస్‌సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం.కాంచన సి.లాంగ్వేజీలో నూతన ప్రోగ్రామింగ్‌ను ఆవిష్కరించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కాంచన మొదటి సంవత్సరం నుంచి వివిధ రకాల పుస్తకాలను చదివి ఉపాధ్యాయుల సహాయంతో సి.లాంగ్వేజీపై పట్టు సాధించి నూతన ఆవిష్కరణ చేసిందన్నారు. కాంచనను కళాశాల కరస్పాండెంట్ జి.హుస్సేన్‌రెడ్డి, ప్రిన్సిపాల్, డైరెక్టర్ బాబాజీ, హెచ్‌వోడీ రామమోహన్, బాలకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

సినిమా గైడ్
ప్రొద్దుటూరు

సుధ :	గౌతమ్‌నంద
వెంకటేశ్వర :	గౌతమ్‌నంద
బీవీఎస్:	బాహుబలి-2
ఆరవేటి:	మాయామహల్
అర్చన :	తేనెటీగ
చాంద్ :	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	ఫిదా
స్క్రీన్ -2 :	దువ్వాడ జగన్నాథం
స్క్రీన్ -3 :	వాసుకి

హలో.. ఆంధ్రజ్యోతి

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

● ప్రొద్దుటూరు - 9985411190
● పుట్టపర్తి సర్కిల్, - 9000885325
● క్రైం - 9490633105
● కల్చరల్ - 9966349431
● టౌన్ - 9866885470
● ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
● రాజుపాళెం - 9642093626

ఎర్రగుంట్లపల్లె గ్రామంలో హౌసింగ్‌పై సర్వే

ప్రొద్దుటూరు కల్చరల్: మండలంలో రెవెన్యూ గ్రామాలైన ఎర్రగుంట్లపల్లె గ్రామంలో మంగళవారం హౌసింగ్ పై సర్వే చేశారు. తహసిల్దారు వెంకటరెడ్డి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పల్స్ సర్వే జరిగింది. ఈసర్వేలో రేగళ్లపల్లె గ్రామంలో 34మందికి గృహాలు అవసరంగా గుర్తించామని హౌసింగ్ ఏఈ ఆంధ్రజ్యోతికి చెప్పారు. ఎర్రగుంట్లపల్లె గ్రామంలో నిర్వహించిన సర్వేలో 90 మందికి గృహాలు అవసరంగా గుర్తించామన్నారు. చౌడూరు రెవెన్యూ గ్రామ పరిధిలో ఎంపీడీవో సుబ్రమణ్యం, హౌసింగ్ డీఈ నాగరాజు ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈసర్వే రెండు రోజుల పాటు కొనసాగుతుందని డీఈ చెప్పారు.

మున్సిపల్ విద్యార్థులకు
త్వరలో తెలుగుమీడియం పాఠ్యపుస్తకాలు

ప్రొద్దుటూరు టౌన్: మున్సిపల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు త్వరలో తెలుగుమీడియం పాఠ్యపుస్తకాలు పంపిణీ అవుతాయని ఎంటీఎఫ్ జిల్లా కన్వీనర్ రఫీవుద్దీన్ తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సచివాలయంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కరికాల వలవెన్ దృష్టికి తెచ్చారు. పాఠశాలలు ప్రారంభమై 50 రోజులు గడిచినా తెలుగుమీడియం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదని తెలుపడంతో రెండు వారాల్లో సరఫరా చేస్తామని ప్రిన్సిపాల్ సెక్రటరీ పేర్కొన్నారని తెలిపారు. వారంలోపు అన్ని మున్సిపాలిటీల నుంచి పీఎఫ్ నివేదికలు తెప్పించుకుని జీపీఎఫ్ సౌకర్యం కల్పిస్తామన్నారు మున్సిపల్ హెడ్మాస్టర్లకు డీడీవో అధికారాలు ఇచ్చే అవకాశం పరిశీలిస్తామని, బదిలీలు, పదోన్నతులు కోసం సీనియార్టీ లిస్టు ప్రకటించే విధంగా ఆర్‌డీఎంఏతో మాట్లాడుతామని తెలిపారన్నారు. బదిలీలపై మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి సిద్ధార్థ, కార్యదర్శి వెంకటరెడ్డి, సభ్యులు రఘు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీతో మాట్లాడుతున్న ఎంటీఎఫ్ జిల్లా కన్వీనర్ రఫీవుద్దీన్

గిరిజన సంక్షేమ హాస్టళ్లకు మినరల్ వాటర్ ప్లాంట్

కడప, వైవీయూ : జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమశాఖ వసతి గృహాలలోని విద్యార్థులకు స్వచ్ఛమైన మంచి నీరు తాగేందుకు ప్రభుత్వం మినరల్ వాటర్ ప్లాంటు (ఆర్‌వో)ను మంజూరు చేసింది. ఒక్కొక్క వసతి గృహానికి దాదాపు రూ. 2 లక్షలు ఖర్చు చేసింది. ఈసందర్భంగా ప్రభుత్వ గిరిజన కాలేజ్ హాస్టల్ విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్స్‌కు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో మంచి నీరు అయితేపోతే ఎక్కడో దూరంగా వెళ్లి తీసుకురావాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ హాస్టళ్లలోని వాటర్ ప్లాంట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని విద్యార్థులు నీటిని వృథా చేయకుండాచూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 హాస్టళ్లకు వాటర్ ప్లాంట్ మంజూరు చేశారు.

జీవో నెంబర్ 279 రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న సీఐటీయూ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు

కడప, అర్బన్ : రాష్ట్రంలో జీవో నెంబర్ 279తో ప్రభుత్వం కార్మికులను తొగించే ప్రయత్నం చేస్తోందని ఆ జీవోను రద్దు చేయాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి పీవీ సుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక పాత బస్టాండులో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల కడుపు కొట్టేందుకు ఈ జీవోను అమలు చేస్తున్నారన్నారు. నగర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 279ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో భారి ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నగర ప్రధాన కార్యదర్శి జీపీ చెన్నయ్య, నగర కోశాధికారి నారాయణరెడ్డి, అధ్యక్షుడు బాబు, నాయకులు కేశవులు, విజయభాస్కర్, గోపీ, బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు' రాయలసీమ వాసుల హక్కు



దీక్షల్లో పాల్గొన్న డాక్టర్ ఉషారాణి తదితరులు

కడప, అర్బన్ : జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం రాయలసీమ ప్రజల హక్కు అని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఉషారాణి అన్నారు. ఉక్కు పోరాట కమిటీ నిర్వహిస్తున్న దీక్షలు మంగళవారం 26వ రోజుకు చేరుకున్నాయని దీక్షలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ దీక్షల్లో ప్రముఖ సంఘ సేవకురాలు అనిత, రమ, సాలమ్మ, లక్ష్మీదేవి, రాధిక, రామలక్షుమ్మ, విజయమ్మ, ఆజీమూన్ కూర్చున్నారు. కార్యక్రమంలో నాయకులు రవిశంకర్‌రెడ్డి, మగ్బూల్‌బాష, ఓబయ్య, చంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మ.భో.కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కడప, అర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్‌బాష, ఉపాధ్యక్షుడు కేసీ బాదుల్లా డిమాండ్ చేశారు. స్థానిక హోచిమెన్ భవన్‌లో మంగళవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ కార్మికుల ఐక్య సాధనకు 6వ తేది తిరుపతి, బైరాగిపటెడలో ఏఐటీయూసీ కార్యాలయం గంధమనేని శివయ్య భవన్‌లో ఉదయం 10 గంటలకు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి సులోచన, నాయకుడు లింగన్న పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

అధ్వానంగా రవీంద్రనగర్ రోడ్లు

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో నాశనం ● పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు


దుస్థితిలో మురుగు కాలువ

కడప, అర్బన్ : స్థానిక రవీంద్రనగర్ పరిధిలోని రోడ్లు చాలా అధ్వాన స్థితిలో ఉండిస్థానిక ప్రజలు నడవ లేని స్థితిలో వున్నాయి. మహిళలు, వృద్ధులు, పిల్లలు ఆరోడ్లలో చాలా అప్రమత్తంగా నడవాల్సిన పరిస్థితి లేకుంటే గాయాల పాలు కావాల్సిందే. 2005 వరకు అక్కాయపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న రవీంద్రనగర్ ఒక్క నీళ్ళ ఇబ్బంది తప్ప మరే చీకు చింతా ఉండేది కాదు. కానీ కార్పొరేషన్ లో ఎప్పుడు విలీన మైందో అప్పటి నుంచి పన్నులు పెరిగాయికాని వసతులు మాత్రం నాస్తి. పైగా గల్లీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులతో బాగున్న రోడ్లన్నీ నాశనమయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు రెండు పర్యాయాలు కార్పొరేషన్ ఎన్నికలలో ఆగల్లీల్లో రోడ్లకు నోచుకోలేదు. ఇంకోక విషయమేమంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు ప్రారంభమైన రవీంద్రనగర్ - పాతబస్టాండును కలిపే బ్రిడ్జి పనులు తిరిగి టీడీపీ అధికారంలోకి వచ్చాక పూర్తయ్యాయి. అయితే రవీంద్రనగర్ కిరణ్‌బార్ ముందు అంటే బ్రిడ్జి చివరి భాగం 25 మీటర్ల


రోడ్డుపై నిలబడిన వర్షం నీరు


విలాస బావి వీధిలో ...

మార్గంలో రోడ్డు నిర్మించని కారణంగా గుంత ఏర్పడింది. దానిప్రక్కనే నిర్మాణానికి నోచుకోని పెద్దమురుగుకాలువ ఉంది. వాహన చోదకులు అప్రమత్తంగా లేకపోతే కాలువలో పడే ప్రమాదం ఉంది. రవీంద్రనగర్‌లో విలాసం బావి వీధిలో డోరు నెంబర్ 48/242-8 గల్లీలో రోడ్డు, 48/431 కాటికాపరి గల్లీలోని రోడ్డు 48/507 డోరు నెంబర్ వద్ద రోడ్డు నాశనమైంది. వర్షం కురిసినప్పుడల్లా గుంతల్లో నీరు చేరి పాదాచారులకు చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని కారణంగా ఈ దుస్థితి ఏర్పడిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్మికులను ఇబ్బంది పెట్టే జీవో రద్దు చేయాలి

కడప, అర్బన్ : కార్మికులను ఇబ్బంది కలిగించే జీవో 279 వద్దని వెంటనే రద్దు చేయాలని మేలు కలిగించే 151 జీవోను అమలు చేయాలని ఆర్‌టీయూ అనుబంధ సంస్థ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపాల్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనలు 22 వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కంచుపాటి శ్రీరామ్, పిసి వెంకటసుబ్బయ్య, రమేష్, అజ్మద్దున్ , కిరణ్, కార్మికులు పాల్గొన్నారు.

రుణాల దరఖాస్తు గడువు పెంచాలి

కడప,అర్బన్ : స్వయం ఉపాధి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి రుణాల మంజూరుకు దరఖాస్తు చివరి తేదీ 31తో ముగిసిందని, సర్వర్లు పనిచేయని కారణంగా చాలా మంది దరఖాస్తు చేసుకోలేకపోయారని గడువు పెంచాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటశివ కోరారు. కలెక్టరేట్‌లో డీఆర్‌వో నరసింహారావును కలిసి మంగళవారం వినతి పత్రం సమర్పించారు.

బీఏఎస్ పథకాన్ని గిరిజన విద్యార్థులకూ వర్తింపు చేయాలి

కడప, ఐటీఐసర్కిల్ : బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని గిరిజన విద్యార్థులకు కూడా వర్తింప చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఐ.శివానాయక్ జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి లలితాబాయి డిమాండ్ చేశారు. కడపకు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్ నరహర వరప్రసాద్‌కు మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సంఘం సభ్యులు రామూర్తినాయక్,అశోక్ నాయక్, హెచ్ డబ్ల్యూవో సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

'కేసీ' చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి నిర్మాణమే శరణ్యం

కడప, అర్బన్ : కేసీకెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి నిర్మాణమే శరణ్యమని అందుకు నిధులు కేటాయించాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఏవీరమణ, చంద్ర డిమాండ్ చేశారు. సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. క్రిష్ణానీటిలో 399టీఎంసీలు కేసీకెనాల్‌కు అనుబంధంగా ప్రాజెక్టుల నిర్మాణం జరగాల్సిన అవసరం వుందన్నారు. నూతనంగా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 25 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల ప్రాజెక్టు రాజోలి ఆనకట్టను 2.9 టీఎంసీల సామర్థ్యం పెంచాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి పెద్దక్రిష్ణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం నాయకులు

4న వీరభద్రాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

రాయచోటిటౌన్: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 4వ తేదీన శ్రావణ శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి పట్టణంలోని భద్ర కాళీ సమేత వీరభద్రాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం ఉంటుందని ఆలయ ఈవో మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. వరలక్ష్మీ వ్రతానికి హాజరయ్యే ముత్తైదువులు తమవెంట తట్ట, రెండు గ్లాసులు, రెండు టెంకాయలు, ఆకు, వక్క, కర్పూరం, పూలు, పండ్లు, అగ్గిపెట్టె తీసుకురావాలన్నారు. ఈ వ్రతంలో పాల్గొనేందుకు ఎటువంటి రుసుం లేదని, పట్టణంలోని ముత్తైదువులంతా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఆరోగ్యవంతమైన బాల్యం దేశానికి అవసరం



ఎంఆర్ టీకాలు వేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు

రామాపురం: ఆరోగ్యవంతమైన బాల్యం మనదేశానికి అవసరమని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలల్లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్నతనం నుంచి ఆరోగ్యవంతంగా ఉండే పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఒక ఎంఆర్ టీకాతో ప్రాణాంతకరమైన రెండు వ్యాధులు దూరం చేసుకోవచ్చన్నారు. పిల్లలు తప్పకుండా ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. మండల వైద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ మొదటి రోజు ఆదర్శ పాఠశాలతో పాటుగా కేజీబీవీ, గురుకులం, ఎంపీపీ స్కూల్, బీసీ కాలనీలో ఆర్‌సీయం స్కూల్‌లోని 1241 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు తెలిపారు. మండలంలో ఆరోగ్య సిబ్బంది 8 టీంలుగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌వో రామాంజులు, పీహెచ్‌ఎన్ సుజాత, హెల్త్ సూపర్‌వైజర్లు లత, రఘునాథరాజు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను వేగవంతం చేయాలి

● రాయచోటి నియోజకవర్గ ప్రత్యేకాధికారి డాక్టర్ కె.జయకుమార్

గాలివీడు: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను వేగవంతం చేయాలని రాయచోటి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు కె.జయకుమార్ అధికారులకు సూచించారు. ఆయన మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, రాయచోటి మండలాల్లో పర్యటించామని, వివిధ పథకాల అమలు తీరుపై అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎన్‌టీఆర్ గృహకల్ప, ఉద్యానవన పంటలు, మంచినీటి సమస్య, ఉపాధి పనులపై సమీక్షను నిర్వహించామన్నారు.



అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

టీకాల ద్వారా గొంతువాపు వ్యాధిని నివారించవచ్చు

పశువులకు సోకుతున్న గొంతువాపు వ్యాధిని టీకాల ద్వారా నివారించవచ్చని పశుసంవర్ధకశాఖ జిల్లా సంచాలకుడు కె.జయకుమార్, రాయచోటి పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గుణశేఖర్‌పిళ్లైలు పేర్కొన్నారు. మండలంలోని తూముకుంట పంచాయతీ ప్రకాష్‌నగర్ కాలనీలో గొంతువాపు వ్యాధితో పశువులు మరణిస్తున్నాయని తెలిపారు. ఈ గ్రామంలో పశువైద్య శిబిరాలను రెండు రోజుల పాటు నిర్వహించామని, అయితే అక్కడున్న గిరిజనులు పశువైద్యులు చెప్పే సలహాలు, సూచనలను పాటించకుండా పశువైద్యశాలకు రాకుండా నిరాకరించారని తెలిపారు. డాక్టర్లు ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తే వ్యాధులు నియంత్రించవచ్చన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ అనే పథకం త్వరలో అమల్లోకి రానున్నదని, దీని ద్వారా పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు పెరటికోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల మందల యూనిట్లు వంటి పథకాలను అమలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఏడీ వెంకటేష్, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు అమృతంతో సమానం



ముర్రుపాల గురించి వివరిస్తున్న సూపర్‌వైజర్ గుర్రమ్మ

రామాపురం: పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గుర్రమ్మ, సుబ్బరత్నమ్మలు అన్నారు. మండలంలోని గువ్వలచెరువు, సరస్వతిపల్లె దళితవాడలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పవనకుమారి, విజయలక్ష్మి, రహజాన్, నాగవేణి, గంగమ్మ, సుజాత, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాయచోటిరూరల్: మండల పరిధిలోని శిబ్యాల గ్రామం తురకపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. రాయచోటి పట్టణానికి చెందిన విజయ బుక్‌స్టాల్ యజమాని సహకారంతో వంద నోటు పుస్తకాలను పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్‌పీ రవిప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకుని బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం పిల్లలకు నోటుపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, సహోపాధ్యాయులు రెడ్డెయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు

రామాపురం: మండలంలోని కొండావాండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా సమీర్‌బాషా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా ఈయన ఇక్కడికి వచ్చారు.

సంబేపల్లె : పెద్ద జంగంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా నారాయణరెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సుండుపల్లె మండలం గుంతరాచపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

అర్హులైన వారందరికీ

ప్రభుత్వ పథకాలను అందిస్తాం

గాలివీడు: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలను అందజేస్తామని నూలివీడు సొసైటీ అధ్యక్షుడు పొట్టి వెంకట్రమణారెడ్డి (పెద్ద బుల్లెట్) పేర్కొన్నారు. ఆయన మంగళవారం నీళ్లపల్లె పంచాయతీతో పాటు మండలంలోని గ్రామ పంచాయతీల్లో నెలకొన్న వివిధ రకాల సమస్యలపై ఎంపీడీవోతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ముఖ్యంగా తాగునీటి ఎద్దడికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ఉపాధి పనులను వంద రోజుల నుంచి 150 రోజులకు పెంచడానికి మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. 2016వ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించడంతో పాటు బీమా సౌకర్యాన్ని కూడా అందిస్తున్నదని పేర్కొన్నారు.



ఎంపీడీవోతో మాట్లాడుతున్న నూలివీడు సొసైటీ అధ్యక్షుడు వెంకట్రమణారెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ మోపూరి వెంకట్రమణ, నూలివీడు టీడీపీ అధ్యక్షుడు కానాల రామక్రిష్ణారెడ్డి, టీడీపీ నాయకులు చీపాటి క్రిష్ణారెడ్డి, కెరెడ్డప్పరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో వ్యాధులను తరిమికొడదాం

● యండపల్లె వైద్యాధికారి సునీల్‌కుమార్‌నాయక్



పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్లు అందజేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్‌నాయక్

రాయచోటిటౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ ద్వారా అందజేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌తో పిల్లలను పట్టి పీడించే ప్రాణాంతక వ్యాధులైన తట్టు, రూబెల్లాలను తరిమికొడదామని యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సునీల్‌కుమార్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం పీహెచ్‌సీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఎన్నో రకాల వ్యాధులు ప్రజలను, చిన్న పిల్లలను పట్టిపీడిస్తున్నాయన్నారు. వాటి నుంచి రక్షణ కోసం ప్రభుత్వం రెండు వ్యాధులకు ఒకే టీకా అనే నినాదంతో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు చేపడుతున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలన్నారు. తల్లిదండ్రులు కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి పిల్లలకు మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లను ఇచ్చి భవిష్యత్తులో వ్యాధులను పిల్లల దరి చేరకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాడి పశువులతో ఎంతో లాభదాయకం

లక్కిరెడ్డిపల్లె: ప్రతి రైతు రెండు పాడిపశువులను పెంచుకుంటే అవి ఆ కుటుంబాన్ని పోషిస్తాయని పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె పశువైద్యశాల, దిన్నెపాడు పంచాయతీలోని నరసింహరాజుగారిపల్లెలో రైతు నాగేంద్రరాజు పశువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, వేడినీళ్లతో పశువులను శుభ్రం చేయాలన్నారు. జిల్లాలోనే పాల ఉత్పత్తిలో నాగేంద్రరాజు బెస్ట్ అన్నారు. ప్రతి నెల రూ.లక్షా 50 వేలు లాభాలు పొందుతున్నారని, రోజుకు 270 లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. నాగేంద్రరాజును ఆదర్శంగా తీసుకుని ప్రతి రైతు పాడిపశువులపై మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ వెంకటేష్, డీడీ గుణశేఖర్‌పిళ్లై, పశువైద్యాధికారిణి శశికళ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ముప్పాల నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆవులను పరిశీలిస్తున్న జేడీ జయకుమార్

సూరేపల్లె దళితుల సమస్యల పట్టించుకోరా?

గోపవరం : మండలంలో ముంపు గ్రామమైన సూరెపల్లె దళితులపట్ల రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాలమహాసభ జిల్లా అధ్యక్షుడు మీసాల రవి పేర్కొన్నారు. పదేళ్ల కిందట సూరేపల్లె ముంపుకు గురైందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు దళితులకు ముంపు జీవో ప్రకారం ఏ ఒక్క సదుపాయం కల్పించిన దాఖలాలు లేవన్నారు. సుమారు 80 కుటుంబాల వారు దూరప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకోవాల్సి వస్తోందని, కనీసం ఉపాధి పనులు కూడా కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. వీరి సమస్యలపై పలుమార్లు ఉన్నతాధికారులకు, మండల రెవెన్యూ అధికారులకు వినతులు సమర్పించినా స్పందించలేదన్నారు. ఇప్పటికైనా దళితులకు ఇళ్లపట్టాలు, గృహాలు కల్పించి ఆదుకోవాలన్నారు.

శ్రీనివాసపురంలో తీరని దాహం...

- పారిశుధ్యం అధ్వానం
- సిమెంటు రోడ్లకు నోచుకోని రహదారులు

బద్వేలు : మండలంలోని శ్రీనివాసపురం, శ్రీరామ్‌నగర్ గ్రామాల్లో ప్రజలు సమస్యలతో అల్లాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టిసారించి పరిష్కరించడంలో నిర్లక్ష్యధోరణి వ్యవహరిస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు కూడా అదే స్థాయిలో తిష్టవేశాయి. శ్రీనివాసపురం, శ్రీరామ్‌నగర్ గ్రామాల్లో తాగునీటి సమస్య, పారిశుధ్యం, వెలగని వీధిలైట్లతో ఆగ్రామ ప్రజలు అల్లాడుతున్నారు. 2గ్రామాలకు కలిపి శ్రీరామ్‌నగర్‌లో ఒక్కటే బోరు ఉంది. వర్షాభావంతో భూగర్భజలాలు అడుగంటిపోయి బోరులో నీరు రాకపోవడంతో గ్రామస్థులు తాగునీటికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. బిందెడు నీటి కొరకు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి. గ్రామాల్లో వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో రాత్రివేళల్లో అంధకారం నెలకొనడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పారిశుధ్యం అధ్వానంగా ఉంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీటితో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో బాటసారులు, ద్విచక్రవాహనదారులు అవస్థలు పడుతున్నారు. రెండు గ్రామాల్లో పారిశుధ్యలోపం అధ్వానం ఉండటంతో అపరిశుభ్రత నెలకొంది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు, ప్రజాప్రతిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు వెలగడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శ్రీనివాసపురం, శ్రీరామ్‌నగర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


వ్యవసాయ బోర్ల వద్ద నుంచి నీరు తెచ్చుకుంటున్న మహిళలు


గ్రామంలో నిరుపయోగంగా ఉన్న వీధిలైట్లు


సిమెంట్‌రోడ్డుకు నోచుకోని రహదారి

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలి


రూపరాంపేట గ్రామంలో మహిళలతో మాట్లాడుతున్న ఓబులేసు

బద్వేలు : బద్వేలు పట్టణ ప్రాంతంలో ఉన్న పేద మహిళలను గుర్తించి వారికి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించి, అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని రాయలసీమ కమ్యునిస్టుపార్టీ బద్వేలు డివిజన్ కార్యదర్శి ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం రూపరాంపేట గ్రామంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో అనేక మంది పేద మహిళలు ఉపాధి అవకాశాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని, ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదన్నారు. మహిళలకు బ్యాంకు రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా బద్వేలు పట్టణంలో ఉన్న పేద మహిళలను గుర్తించి వారికి టైలరింగ్, కొవ్వొత్తుల తయారీ, బ్యూటీపార్లర్, పిండి వంటలు, నర్సరీ, చాపల తయారీ, కుట్లు, అల్లికలు, వంటివి ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాళ్లు చెన్నమ్మ, పుల్లమ్మ, శారధ, చంద్రకళ, భవాణి, సుశీలమ్మ, ఓబుళమ్మ, లక్ష్మీదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

క్రిష్ణమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే

పోరుమామిళ్ల : రాష్ట్ర మహిళ ఆర్థిక సహకారసంస్థ మాజీ చైర్మన్ క్రిష్ణమ్మను ఎమ్మెల్యే జయరాములు పరామర్శించారు. ఇటీవల క్రిష్ణమ్మ కాలుకు ఆపరేషన్ జరగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జయరాములు మంగళవారం ఆమెను పరామర్శించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల సహకారసంఘం అధ్యక్షుడు చెరకూరి చెన్నరాయుడు, మాజీ జడ్పీటీసీ నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ ఆరోపణలు అవాస్తవం

పోరుమామిళ్ల : మద్దిమాను గుర్రప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రమణారెడ్డి తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని దేవాదాయశాఖ ఈఓ మారుతీప్రసాద్ అన్నారు. దేవాదాయశాఖ అభివృద్ధికి సంబంధించి అంచనాల మేరకే పనులు చేస్తామంటే ఆయన ఒప్పుకోలేదన్నారు. అంచనాలకు విరుద్ధంగా చేస్తామంటే, అవి తన పరిధిలో లేవన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే నడుచుకుంటానని తెలిపారు. ఓర్వలేకే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈవో తెలిపారు.

మున్సిపల్‌కార్మికుల ఉపాధిని

దెబ్బతీసే జీవోలను రద్దు చేయాలి


మున్సిపల్‌గేటు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

బద్వేలు : మున్సిపల్ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే జీవోనెంబర్లు 159, 160, 279లను రద్దు చేయాలని మంగళవారం మున్సిపల్‌వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం గేట్ ఎదుట నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు నాగేంద్రబాబు మాట్లాడుతూ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెంబర్లను రద్దు చేయాలని, 18 నెలలుగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలను నిర్వహించిన ఫలితంగా కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి, జీవో నెంబర్లను రద్దు చేస్తామని మాట ఇచ్చిందని వారన్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన జీవోనెంబర్ 150 ప్రకారం పెరిగిన వేతనాలను కేటగిరిలుగా విభజించి, వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు హరి, శివకుమార్, శ్రీనివాసులు, దేవమ్మ, నాగరాజు, నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గృహ నిర్మాణంపై గ్రామ సభలు

గోపవరం : గృహనిర్మాణం స్మార్ట్ పల్స్‌సర్వేపై బుధవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈల ఆధ్వర్యంలో ఆయాశాఖల అధికారులతో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. 2న టి. సండ్రపల్లె, 3న బ్రాహ్మణపల్లె, ఎస్. రామాపురం, బేతాయిపల్లె, 4న రాచాయిపేట, గోపవరం, 7న కాలువపల్లె గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయని తెలిపారు. గ్రామసభల్లో గృహాలు లేని వారిని గుర్తించి వివరాలు సేకరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాలు అందేలా ఈ సభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

పట్టించుకోకుంటే.. ప్రమాదమే


ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకున్న కంపచెట్లు

అట్లూరు : మండల పరిధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో విద్యుత్తుశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన అట్లూరు అరుంధతీవాడ దగ్గర ఉన్న 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంపచెట్లు పెరిగి గాలికి ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అగ్గిరవ్వలు ఎగసి పడుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న ప్రదేశంలో ప్రతి నిత్యం చిన్నపిల్లలు, పశువులు తిరుగుతుంటాయి. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌన్	9640614371
బద్వేలు రూరల్	9989552974
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	: గౌతమ్‌నంద
నౌషాద్	: ఫిదా
లక్ష్మీనరసింహ	: నిన్నుకోరి
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: ఫిదా
దేశాయి	: గౌతమ్‌నంద

స్థానిక సంస్థల ఎన్నికల హామీలు హుళక్కేనా

జమ్మలమడుగు రూరల్: స్థానిక సంస్థల ఎన్నికలు నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడి రసవత్తరంగా సాగాయని అందరికి తెలిసిందే. కౌన్సిలర్లను, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఏ పార్టీవారు ఆ పార్టీకి చెందిన స్థానిక సంస్థల సభ్యులను పిలుచుకుని క్యాంప్ రాజకీయాలు చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే అప్పట్లో అధికార పార్టీవారు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గెలుపు కోసం ఎన్నో తంటాలు పడ్డారని కూడా ప్రజలు తెలిపారు. 'రా' అనే ప్రజాప్రతినిధి గెలుపుకోసం జిల్లాలోని అధికార పార్టీకి చెందన అందరూ కృషి చేశారని, అందులో ఇటీవల మంత్రి పదవి పొందిన నేత కూడా కష్టపడ్డారని ప్రజలు చె ప్పుకునేవారు. ఆయన గెలుపే మంత్రి పదవి కూడా వరించిందని పలువురు చెప్పుకోవడం విశేషం. ఏది ఏమైనా జమ్మలమడుగులో ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు కొంతవరకు హామీలు నెరవేరినట్లు జమ్మలమడుగులోని కౌన్సిలర్లు తెలిపారు. అయితే జమ్మలమడుగు నగర పంచాయతీకి చెందిన కౌన్సిలర్లకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని, అన్యాయం జరుగుతోందని ఓ కౌన్సిలర్ తెలిపారు. అప్పట్లో రూ.20 లక్షలకు తగ్గకుండా పనులు ఇస్తామని చెప్పి ఇప్పటికి హామీని పట్టించుకోలేదని వాపోతున్నారు. కౌన్సిలర్లు అప్పట్లో ఇచ్చిన హామీలకోసం రెండు కళ్లతో ఎదురు చూస్తున్నట్లు ప్రతి కౌన్సిలర్‌కు రూ.20 లక్షలు పనులు ఇవ్వాలని కోరుతున్నారు. ఆ పనులు కట్టబెడుతారా, లేక పట్టించుకోరా అని కౌన్సిలర్లు వాపోతున్నారు ఎన్నికలేమో అయిపోయి అధికార పార్టీకి చెందిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గెలుపు అయిపోయినా ఇచ్చిన హామీలు మాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

ఆ గ్రామస్థులకు కోనేటి నీరే ఆధారం


రాజుల కాలం నాటి చెక్కుచెదరని కోనేరు, లోయ వద్ద నుంచి పైపులు లాగిన దృశ్యం

జమ్మలమడుగు రూరల్: మంచినీటి పథకం ఉన్నా ఆ గ్రామంలో ఎక్కువ మంది రాజుల కాలం నాటి కోనేటి నీరే ఆధారంగా మారిందని, గండికోట గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్య అప్పుడప్పుడు ఏర్పడుతూనే ఉంటుందన్నారు. లోయ వద్ద బోరు వేసి ఇనుప పైపులు లాగి గ్రామానికి మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. అయితే గండికోటలో మంచినీటి సమస్య ఏడాదిలో కనీసం పదిసార్లు అయినా వస్తుందని స్థానికుల ద్వారా తెలుస్తోంది. జిల్లాస్థాయి అధికారులు వస్తున్నప్పుడు నీటి సమస్యను పరిష్కరిస్తారు. అయినా తమకు, పశువులకు కోనేటి నీరే చాలా ఉపయోగకరంగా మారిందని తెలిపారు. ఇటీవల కోనేటిలో నీరు తగ్గిందని తెలిపారు. గండికోట పర్యాటక ప్రదేశం కావడంవల్ల ప్రతిరోజు దూర ప్రాంతాల నుంచి పర్యాటకులు అధికంగా వస్తున్నారని, మంచి నీటి సమస్య పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

కొండ దిగుతున్న టమోటా, మిర్చి


టమోటా, మిర్చి

ముద్దనూరు: స్థానిక మార్కెట్‌లో కొద్ది నెలలుగా వినియోగదారులకు దడ పుట్టించిన టమోటా, మిర్చి కొండ దిగుతున్నాయి. గత కొద్ది రోజులుగా దాదాపు కిలో రూ.100 టమోటా, మిర్చి కొండ ఎక్కడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు వాటి జోలికి వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. రెండు రోజులుగా టమోటా, మిర్చి దర తగ్గు ముఖం పట్టింది. మదనపల్లె, చిన్న మండెం ప్రాంతాల్లో ఎక్కువగా మార్కెట్‌కు టమోటా వస్తుండటంతో తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం మార్కెట్‌లో వినియోగదారునికి టామోటా కిలో రూ.50, మిర్చి రూ.50 అందుతున్నాయి.

మండలంలోని పంటలు వస్తే మార్కెట్‌లో టమోటా, మిర్చి ధర దారుణంగా పడిపోయె అవకాశాలు లేకపోలేదు. నెలలోపు మండలంలో సాగు చేసిన పంటలు మార్కెట్‌కు వచ్చే సూచనలు కన్పిస్తున్నాయి.

మాలతీ హొళ్ళ ఆదర్శాన్ని చాటి చెప్పాలి

ముద్దనూరు: దివ్యాంగ చిన్నారులను మాలతీ హొళ్ళను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమ్మేళిత ఉపాధ్యాయుల పై ఉందని ఉపాధ్యాయ సంఘం సమన్వయ వేధిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక భవిత సెంటర్‌ను మంగళవారం ఒంటేరు సందర్శించారు. అందులో భాగంగా దివ్యాంగ చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. మాలతీ హొళ్ళ అంగవైకల్యం ఉన్న ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిందన్నారు. వీల్ చైర్ ఒలంఫిక్ పోటీలు 158 బంగారు పథకాలను, ప్రశంసలు అందుకున్నారన్నారు. భవిత సెంటర్‌కు పక్కా భవనం లేదని ఎమ్మార్సీ భవనంలో నడుపుతున్నామని ఐఈఆర్‌టీ శారద ఆయన దృష్టికి తెచ్చారు. స్టేషన్ స్కూల్ ఆవరణలో నున్న భవనాన్ని మరమ్మతులు చేయించి దివ్యాంగ చిన్నారులకు ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్మన్ గూడూరు రవితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీడీ సహదేవరెడ్డి, ఎంఈఓ విజయ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బలహీనపరిచేది వైసీపీని కాదు..

ప్రజాస్వామ్యాన్ని - ఎమ్మెల్యే


విలేకరులతో మాట్లడుతున్న ఎమ్మెల్యే ప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్: 50 యేళ్లకే ఉద్యోగులను తొలగించే చర్యలకు టీడీపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, ఇందువల్ల 2019 ఎన్నికల నాటికి అధికారులందరిని టీడీపీ నేతల గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తోందని స్థానిక ఎమ్మెల్యే ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ వైసీపీని బలపరిచేందుకు చంద్రబాదు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు తిప్పికొడుతారన్నారు. చంద్రబాబు విధానాలు, బలహీన పరిచేది వైసీపీని కాదని, ప్రజాస్వామ్యాన్ని అనేది తెలుసుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగులకు 60 యేళ్ల వయోపరిమితి పెంచడం, పీఆర్‌సీలు అమలు చేయడం లాంటివి హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారన్నారు. తిరిగి 2019లో ఎలాగైనా ఉద్యోగులను తన చెప్పుచేతుల్లో ఉంచుకోవడానికై 50 యేళ్లకే ఉద్యోగులను తొలగించే సర్వీసు రూల్స్ విధానాలను మార్చాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఉద్యోగులు చంద్రబాబు కుటిల నీతిని గుర్తించి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధిచెప్పాలన్నారు. సమావేశంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులకు స్పందించిన పోలీసులు


సీఐ వద్దకు డిప్యూటీ తహసీల్దారును తీసుకెళుతున్న పోలీసు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో పోలీసుస్టేషన్‌కు ఎదురుగా, దారికి అడ్డంగా ఎలాంటి వాహనాలు నిలుపకుండా అధికారులు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. గత వారం క్రితం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో స్టేషన్ ఎదురుగా ద్విచక్ర వాహనాలు నిలుపుతున్నా పోలీసులు చర్యలు లేవు అన్న కథనం ప్రచురితమైంది. తర్వాత కూడా కథనాలు వచ్చాయి. దాంతో పోలీసులు స్పందించారు. మంగళవారం ఉదయాన్నే అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్ పోలీసుస్టేషన్ ఎదురుగా ద్విచక్ర వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకునేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అంతలోపే డిప్యూటీ తహసీల్దారు ద్విచక్ర వాహనం నిలుపుతుండగా ఓ పోలీసు అడ్డుకుని ఆయనను సీఐ దగ్గరకు తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులు వారి ఆవరణానికి బండలు నాటుకుని ప్రజలకు, పోలీసులకు ఇబ్బంది పెట్టడం, తిరిగి ఆ కార్యాలయానికి చెందిన అధికారులే రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలుపడం మంచిదే అని పోలీసులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తిచేస్తున్నారు.

4న లక్ష పుష్పార్చన

ప్రొద్దుటూరు టౌన్: పాత మార్కెట్‌లోని శ్రీ లలితాదేవి రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో 4వ తేది శ్రావణమాసం, వరలక్ష్మీవ్రతంను పురష్కరించుకుని లలితాదేవి అమ్మవారికి లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. పుష్పార్చనలో పాల్గొనే మహిళలు ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని, 4 పండ్లు, 2 తాంబులాలు, రెండు టెంకాయలు, విడిపూలు తెచ్చుకోవాలని సూచించారు. 4వ తేదీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా స్వామివారు, అమ్మవారు పూలంగిసేవ అలంకారంలో దర్శనమిస్తారని తెలిపారు.

4న లక్ష పుష్పార్చన

ప్రొద్దుటూరు టౌన్: పాత మార్కెట్‌లోని శ్రీ లలితాదేవి రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో 4వ తేది శ్రావణ మాసం, వరలక్ష్మివ్రతాన్ని పురష్కరించుకుని లలితాదేవి అమ్మవారికి లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

అయ్యో.. ప్రొఫెసర్స్ కాలనీ...

- నాసిరకం డ్రైనేజీ కాలువలు
- మూడు నెలలకే ధ్వంసం
- రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు
- అవస్థల్లో కాలనీవాసులు



కూలిపడ్డ డ్రైనేజీ కాలువ

కడప రూరల్ : కడప నగరం 17 డివిజన్ పరిధిలోని ప్రొపెసర్స్‌కాలనీ. టీజీపీ మెయిన్ రోడ్డు పక్కనున్న ప్రభుత్వ పాఠశాల మీదుగా ఈ కాలనీలోకి వచ్చే రహదారిలో ఇటీవల డ్రైనేజీ ఏర్పాటుచేశారు. ఇది నాశిరకంగా ఏర్పాటుచేయడంతో ఎక్కడబడితే అక్కడ 20 అడుగుల నుంచి 30 అడుగుల వరకు కాలువలోని మురుగునీరు వెళ్లడానికి వీలులేకుండ విరిగిపడ్డాయి. దీంతో కాలువలోని మురుగునీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. విద్యుత్ స్తంభాల మధ్యనే కాలువను ఏర్పాటుశారు. ఇదేరహదారిలోని సిమెంట్ రోడ్డు పూర్తిగా పాడైవుంది. ఇటీవల మంచినీటి పైపులైన్ మరమ్మతు పేరుతో సిమెంట్ రోడ్డును 40 అడుగుల మేర పగలగొట్టారు. దీంతో ఈ రోడ్డు మట్టిరోడ్డుగా మారింది. దీంతో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు పలుమార్లు అధికారులకు పాడైన డ్రైనేజీకాలువలు, రోడ్ల దుస్థితిని పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడంతో స్థానికులు మండిపడుతున్నారు

నాసిరకంగా డ్రైనేజీ కాలువలను ఏర్పాటుచేశారు



టీజీపీ మెయిన్ రోడ్డు నుంచి ప్రభుత్వ పాఠశాల మీదుగా ప్రొఫెసర్స్ కాలనీలోకి వచ్చే రహదారిలో ఇటీవల డ్రైనేజీ కాలువలను నాశిరకంగా ఏర్పాటుచేశారు. దీంతో కాలువలు నిర్మించిన మూడు నెలలకే అక్కడక్కడా 20 అడుగుల వరకు కూలిపోయాయి. దీంతో కాలువలోని మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోం ది. అధికారులు తక్షణం మరమ్మతు పనులను చేసి మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసు కోవాలి

కొమ్మినేని వేణుగోపాల్, అడ్వకేట్.

సిమెంట్ రోడ్లను పాడుచేశారు



కాలనీలోని సిమెంట్ రోడ్లను వాటర్ పైపులైన్ల మరమ్మతుల పేరుతో పాడు చేశారు. దీంతో సిమెంట్ రోడ్డు మట్టిరోడ్డుగా మారింది. రోడ్డుపై సిమెంట్ కంకర రాళ్లు, తేలిఉన్నాయి. కాలనీలోని సిమెంట్ రోడ్డంతా ఇదేపరిస్థితి. వాహనాలు అదుపుతప్పుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే మరింత ఇబ్బందిగా మారుతోంది. దెబ్బతిన్న సిమెంట్ రోడ్డు స్థానంలో కొత్త రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకవాలి

ఇక్బాల్, ప్రొఫెసర్స్ కాలనీ.



పాడైన సిమెంట్ రోడ్డు

వైవీయూ విద్యార్థులను చూస్తే గర్వంగా ఉంది



శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

కడప, వైవీయూ : భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు వైవీయూలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం వైవీయూలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వీసీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైవీయూ విద్యార్థులను చూస్తే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్, బయోటెక్నాలజీ, బయోఇన్ ఫర్మాట్రిక్స్, జెనిటిక్స్, జినోమిక్స్, జర్నలిజం విభాగం విద్యార్థులు హెల్త్ సెంటర్ వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, ఎన్ ఎస ఎస్ ప్రోగ్రాం అధికారుల డాక్టర్ ఉస్మాన్ బాష, డాక్టర్ రామక్రిష్ణ, జర్నలిజం శాఖ కోఆర్డినేటర్ శ్యాంస్వరూప్, అకడమిక్ కన్సల్‌టెంట్స్ రామసుధ, స్వప్న, మణికర్ణిక విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలు పట్టిద్దాం, బిడ్డ ఆరోగ్యానికి రక్షణ కల్పిద్దాం



తల్లి ముర్రుపాలు గురించి వివరిస్తున్న శాస్త్రవేత్త స్వర్ణలత

కడప, అర్బన్ : తల్లిపాలు బిడ్డకు పట్టించి ఆరోగ్యరక్షణకు సహాయ పడతామని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త స్వర్ణలత అన్నారు. స్థానిక అక్కాయపల్లె విద్యానికేతన్ ఎయిడెడ్ పాఠశాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమంలో నిర్వహించారు. ముర్రుపాలు బిడ్డలకు తాపించడం వల్ల శిశుమరణాలు అరికట్టవచ్చన్నారు. జేవీవీ సిటీ అధ్యక్షుడు మహబూబ్, కార్యదర్శి కామేశ్వరమ్మ, వసంత, సత్యనారాయణ, సమత, నిర్మల, స్వర్ణలత, శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

కడప క్రైం : కడప నగరం ఐటీఐసర్కిల్ వద్ద తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఆర్సీ, లైసెన్స, ట్రిపుల్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో పాటు హెల్మెట్‌లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేశారు. ఈమేరకు 50 మందిపై కేసు నమోదు చేసి రూ.12,200లు జరిమానా విధించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స లేని ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

కాంట్రాక్టు కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

కడప, మారుతీనగర్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ 327 రీజనల్ సెక్రటరీ కె.నరసింహయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఈ నెల 4 నుంచి తిరుపతిలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒప్పంద కార్మికుల నియామక పద్ధతి కేవలం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ద్వారానే జరపాలన్నారు. ఈ సమావేశంలోయూనియన్ రీజనల్ అధ్యక్షుడు సీవీ ప్రసాద్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి రమేష్‌బాబు, డివిజనల్ అధ్యక్షులు ఎస్‌వీ రమణ, ఎంఆర్‌టీ కార్యదర్శి చలపతి, కోశాధికారి శేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకోవాలి

ఎస్టీ కమిషన్ సభ్యుడు నరహరి వరప్రసాద్



మాట్లాడుతున్న నరహరి వరప్రసాద్

కడప, మారుతీనగర్ : ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని సమాజంలో మిగతా వర్గాల వలే అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నరహరి వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకుడు స్వర్గీయ జేసీ సుబ్బరాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వర్ధంతి సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరహరివరప్రసాద్ హాజరై మాట్లాడారు. ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేసే రుణాల మంజూరులో జాప్యం జరిగినా బ్యాంకుల్లో డిపాజిట్ విషయంలో సమస్యలు ఎదురైనా చట్టపర చర్యలు తీసుకునే విధంగా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళుతామన్నారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ విషయంలో అర్హులైన ప్రతి ఎస్టీకి మంజూరయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఇదిలా వుండగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు.

కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జప్ప, నగర అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు బాలకొండయ్య, సురేష్, మహిళా అధ్యక్షురాలు సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు జిల్లా క్రీడాకారులు



నాగశృతిలయ, నాగప్రియస్వప్న,పుష్పలత

కడప, స్పోర్ట్స్ : గత నెల 30వ తేదీన నగరంలోని డీఎస్‌ఏ మున్సిపల్ మైదానంలో జరిగిన జిల్లా యోగా పోటీలలో చక్కటి ప్రతిభకనబరచిన జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కడప నగరంలోని హోలిట్రీనిటీ పాఠశాల విద్యార్థులు జిల్లాపోటీలలో అండర్-8-11 విభాగంలో జి.నాగప్రియస్వప్న మొదటిస్థానంలో, జి.నాగశృతిలయ రెండోస్థానంలో నిలిచారు. కపుల్ యోగా విభాగంలో జి.పుష్పలత, నాగప్రియ స్వప్న చక్కటి ప్రతిభ కనబరచి తిరుపతిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై కరస్పాండెంట్ ఆంథోని రాజ్, పీఈటీ భాస్కర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదకర మలుపులో బావి...!

చిన్నమండెం: ఈ చిత్రాలు చూశారా... ప్రమాదకర మలుపులో రక్షణగోడ లేక ప్రమాదకరంగా ఉన్న బావి...దగ్గరకు వచ్చే వరకు ఇక్కడ బావి ఉన్న విషయం ఎవరికీ తెలిసే అవకాశమే లేదు.. ఆదమరచి వస్తే బావిలో పడాల్సిందే, ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే... ఇంతకీ ఈ బావి ఎక్కడ ఉందో చెప్పనే లేదు కదూ...!! చిన్నమండెం మండలం వండాడి గ్రామం పరిధిలోని గాండ్లపల్లెకు వెళ్లే దారిలో ఉందండి. మండలంలోని మారుమూల గ్రామం గాండ్లపల్లె. ఇక్కడ విద్యాధికులు ఎక్కువే. అయితే ఈ పల్లెకు గుండ్రాజు కుంటమీదుగా వెళ్లాలి. గ్రామ ప్రజల దాహం తీర్చేందుకు దారిలో నీటిపథకం ఏర్పాటు చేశారు. ఈ నీటి పథకానికి ఎదురుగా ప్రమాదకర మలుపు ఉంది. మలుపులో పెద్ద బావి ఉంది. బావిగట్టున చెట్లు ఉండటంతో బావి కానరాదు. ఆదమరిచి వెళ్లినా, మలుపులో అదుపు తప్పినా బావిలో పడటం ఖాయం. ఇంత ప్రమాదకరంగా ఉన్న ఈ బావికి రక్షణ గోడలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షణగోడను నిర్మించి ప్రమాదాల నుంచి కాపాడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.


మలుపులో ప్రమాదకరంగా ఉన్న బావి


బావి పక్కనే ఉన్న ప్రమాదకర మలుపు

రైతులకు ఇన్సూరెన్స్ వెంటనే ఇవ్వాలి


విలేకర్లతో మాట్లాడుతున్న సర్పంచుల సంఘం ప్రతినిధి రవిరాజు

లక్కిరెడ్డిపల్లె: రైతులకు ఇన్సూరెన్స్ బీమా వెంటనే ఇవ్వాలని సర్పంచుల సంఘం ప్రతినిధి రవిరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం లక్కిరెడ్డిపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17.65 లక్షల మంది రైతులకు 10.830 కోట్ల పంటల బీమాను చేసినా రైతులకు ఇవ్వకుండా బీమా సంస్థలు లాభపడుతున్నాయే తప్పా రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకుళారం సర్పంచ్ దేవనాథరెడ్డి, కస్తూరాజుగారిపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ నాగులయ్య, వైసీపీ నాయకులు నారాయణరాజు, యువనాయకుడు సాయికుమార్‌రాజు, ఓబుల్‌రెడ్డి, గుర్రయ్య పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరం

సంబేపల్లె: ఎంఆర్ టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధులు దూరమవుతాయని ప్రాథమిక వైద్యాధికారిణి సునీత తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ టీకాలను ఆగస్టు 1వ తేదీ మంగళవారం నుంచి వేస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారిణి సునీత తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ ఈ టీకాను తప్పక ఇప్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ పక్షోత్సవాలు ప్రారంభం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

రాయచోటిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వచ్ఛభారత్ పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు కళాశాల ప్రిన్సిపాల్ మునిశేఖర్‌రెడ్డి, ఎన్‌ఎస్ఎస్ పీవో నరసింహారెడ్డిలు అధ్యాపకులు, విద్యార్థుల చేత స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బహిరంగ మల విసర్జనను రూపుమాపి మరుగుదొడ్లను వినియోగించాలన్నారు. ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు కళాశాలతో పాటు పరిసరాలను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ ఇంటికొక్క మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.

మొక్కల పెంపకంతోనే మనుగడ : ఎంపీడీఓ


మొక్కలు నాటుతున్న ఎంపీడీవో వెంకట్రమణారెడ్డి

చిన్నమండెం: మొక్కలు నాటి పెంచినప్పుడే మానవ మనుగడ ఉంటుందని ఎంపీడీవో వెంకట్రమణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నడిగడ్డపల్లె ప్రాథమిక పాఠశాలలో స్థానిక వైద్యాధికారి మధుసూదన్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్నట్లు ఉపాధ్యాయులు రాజశేఖర్ తెలిపారు. చెట్లు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత పిల్లలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

నాణ్యతగా భోజనం పెట్టాలి

విద్యార్థులకు వంట ఏజెన్సీలు నాణ్యతగా భోజనం పెట్టాలని ఎంపీడీవో వెంకట్రమణారెడ్డి సూచించారు. నడిగడ్డపల్లె ప్రాథమిక పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, అపరిశుభ్రత ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. మండల నాయకుడు ఆనందరెడ్డి, ఎంపీడీవో వెంకట్రమణారెడ్డి, వైద్యులు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాక్సిన్

మండలంలోని చిన్నమండెం, కొత్తపల్లె పీహెచ్ సీ పరిధిలో మంగళవారం 264 మంది విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేశామని వైద్యాధికారులు మధుసూదన్‌రెడ్డి, ముస్తాక్ అహమ్మద్‌లు తెలిపారు. మండలంలోని నడిగడ్డపల్లె పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను ఎంపీడీవో వెంకట్రమణారెడ్డి, మండల నాయకులు ఆనందరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఆరోగ్య వైద్య సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

టీకాలను తప్పనిసరిగా వేయించాలి

లక్కిరెడ్డిపల్లె: ప్రతి పిల్లవాడికి మిజిల్స్, రుబెల్లా టీకాను తప్పనిసరిగా వేయించాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వై.ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జడ్పీ బాలుర, బాలికల, కస్తూర్బా బాలికల పాఠశాల, దేవళంపల్లె గురుకుల పాఠశాలల్లో మిజిల్స్, రుబెల్లా టీకాలను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రతి గ్రామంలోనూ అంగన్వాడీ వర్కర్, ఆయా, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహించి 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ టీకా అన్ని రోగాలకు నివారణ అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, తహసీల్దార్ దేవలానాయక్, ఉపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, ఎంపీహెచ్ఈవో రేఖానాయ్, హెచ్ఈ బలరామరాజు, సీహెచ్‌వో రవిశంకర్‌ప్రసాద్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రధాయణి ఎంఆర్ టీకాలు

గాలివీడు: ప్రస్తుత కలుషిత వాతావరణ సమాజంలో ఎంఆర్ టీకాలు చిన్నపిల్లలకు ఆరోగ్య ప్రధాయణి లాంటివని ఎంపీపీ బండి చిన్నరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన గరుగుపల్లె గ్రామం ఇడుపులచేనుపల్లె ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని నూలివీడు, గాలివీడు పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు సూర్యనారాయణరెడ్డి, సునీతారెడ్డి, సీహెచ్‌వో ఇందిరాదేవి, పీహెచ్ఎన్ కమలమ్మ, సూపర్‌వైజర్లు మహేశ్వర్‌రెడ్డి, ఉపేంద్రారెడ్డి, దేవేంద్రారెడ్డి, గంగులమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి

ప్రసాద్	: ఫిదా
గౌతమ్	: గౌతమ్‌నంద
సాయి	: డీజే-దువ్వాడ జగన్నాథం
సోనీరాజ్	: ట్యూబ్‌లైట్

గాలివీడు

పావని	: బాహుబలి-2

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

బద్వేలు టౌన్ : మీజిల్స్, రూబెల్లా వ్యాధులు ప్రాణాంతకరం అని, ఈ వ్యాధులను నివారించేందుకు పిల్లలకు ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని డిప్యూటీ సివిల్ సర్జన్ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చిన్నారులకు ఎంఆర్ టీకాను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లోని వైకల్యాలు, మరణాలకు గల ప్రధాన కారణాల్లో తట్టు ఒకటని, తట్టుసోకిన వ్యక్తి దగ్గినా, తుమ్మినా ఇది ఇతరలకు వ్యాపిస్తుందని తెలిపారు. న్యుమోనియా, డయే రియా, మెదడు సంక్రమణల వంటి ప్రాణాంతక రోగాలకు తట్టు ఒక ప్రధాన కారణమని అన్నారు. అమ్మ కడుపులో ఉండగానే రూబె ల్లా సంక్రమించడం వలన శిశువులు బుద్ధిమాంద్యానికి గురికావచ్చని తెలిపారు. పిల్లలకు ప్రాణాంతకరమైన ఈ రెండు వ్యాధులను ఎంఆర్ టీకాతో నివారించవచ్చని తెలి పారు. ఈటీకాలు సెప్టెంబర్ 9వ తేదీ వరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేం ద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, వైద్య, ఆరోగ్య కార్యకర్తలు ఈటీకాలు వేస్తా రని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శిరీష, దుర్గాభవాణి, వాసుదేవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


పోరుమామిళ్లలో టీకా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయరాములు


చిన్నారులకు ఎంఆర్‌టీకా వేస్తున్న డిప్యూటీ సివిల్‌సర్జన్ రాంప్రసాద్

తప్పని సరిగా టీకా వేయించాలి

అట్లూరు : ఒక్క టీకాతో మీజిల్స్, రూబెల్లా వ్యాధులు పిల్లలకు సోకకుండా ఉంటాయని మండల వైద్యాధికారి డాక్టర్ జబీఉల్లా పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలల వయసు నుంచి 15 సంవత్సరాల వయసుగల ప్రతి చిన్నారికి ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలన్నారు. దీంతోపాటు ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరికీ, గ్రామాల్లో టీకా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఏపీఎంఓ రామచంద్రారెడ్డి, సీహెచ్ఓ దిబ్బన్న, ఆశావర్కర్లు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా వేయించుకోండి..ఎమ్మెల్యే

పోరుమామిళ్ల : ప్రాణాంతక వ్యాధుల భారిన పడకుండా ముందుజాగ్రత్తగా 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరూ ఎంఆర్‌టీకా వేయించుకోవాలని ఎమ్మెల్యే జయరాములు, ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోరుమామిళ్లలోని మహర్షి ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఆర్‌టీకా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీజి ల్స్, రూబెల్లా వంటి వ్యాధుల భారిన పడకుండా ప్రభుత్వం ఉచితంగా పాఠశాలల్లో వేయిస్తున్న టీకా కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఇన్‌చార్జి వైద్యాధికారి శివక్రిష్ణ, సాదు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మీజెల్స్, రూబెల్లా వ్యాధులు రాకుండా టీకా వేయించాలి

కలసపాడు : మండల కేంద్రమైన కలసపాడులోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇన్‌చార్జి వైద్యాధికారి వెంకటసుబ్బయ్య ఎంఆర్ టీకాలను విద్యార్థులకు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజెల్స్, రూబెల్లా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా 9 నుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

229 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

బి.కోడూరు : మండల పరిధిలోని సగిలేరు గురుకుల పాఠశాలలో మంగళవారం వైద్యాధికారి శివక్రిష్ణ ఆధ్వర్యంలో 229మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. తట్టు, రూబెల్లా వ్యాధులు సోకకుండా విద్యార్థులకు సూదులు వేశారు. అనంతరం విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీహెచ్ఓ నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పసల్ బీమా డీడీలు తీసుకునేందుకు నిరాకరణ

- ఎల్‌టీడీ నమోదు కాలేదని అనుమతించని ఇన్సూరెన్స్ కంపెనీ
- ఆందోళనలో రైతులు

పోరుమామిళ్ల : రైతులు పంటలకు సంబంధించి డీడీల్లో ఇన్సూరెన్స్ కంపెనీకి సంబంధించి లిమిటెడ్(ఎల్‌టిడి) అనే అక్షరాలు నమోదు కాకపోవడంతో కంపెనీ ప్రతినిధులు రైతుల నుంచి ఆడీడీలను తీసుకునేందుకు నిరాకరించడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. పోరుమామిళ్ల మండలంలో రైతులు తమ పంటలకు ప్రధాన మంత్రి పసల్‌బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ చేయించేందుకు జులై 31వ తేదీ చివరి రోజు కావడంతో చాలా మంది రైతులు బ్యాంకుల్లో డీడీలు కట్టారు. కానీ డీడీలు స్వీకరించడంలో చాలా మంది రైతులకు సంబంధించిన డీడీల్లో ఇన్సూరెన్స్ కంపెనీ పేరుతో పాటు లిమిటెడ్ అనే అక్షరాలు నమోదు కావాల్సి ఉంది. కానీ దాదాపు 400 మంది రైతుల డీడీల్లో లిమిటెడ్ అనే అక్షరాలు నమోదు కాకపోవడంతో వ్యవసాయ కార్యాలయం వద్ద డీడీలు స్వీకరించే ఇన్సూరెన్స్ ప్రతినిధులు కంపెనీ రూల్స్ ఒప్పుకోవని చప్పడంతో వారిలో ఆందోళన మొదలైంది. డీడీలు మార్చుకోవాలన్నా, గడువు లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండిపోయారు. కొందరు రైతులకు బ్యాంకు అధికారులు ఆ డీడీలపైనే లిమిటెడ్ అని రాసి, సైన్ చేసి షీల్ వేశారు. అయినా కూడా ప్రతినిధులు ఆన్‌లైన్ లో నమోదు అయితేనే కంపెనీవారు అనుమతిస్తారని చెప్పడంతో సమస్యను ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే రైతుల సమస్యలను వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన జిల్లా వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ కంపెనీ వారితో చర్చలు జరపడంతో సాయంత్రానికి డీడీలు స్వీకరిస్తారని చెప్పడంతో సమస్య పరిష్కారమైంది.



వ్యవసాయ కార్యాలయం వద్ద డీడీలను నిరాకరించడంతో ఆందోళనలో రైతులు

ఆ సిమెంట్‌రోడ్డుపై ఎప్పుడూ.. మురుగునీరే


ఎగువతంబళ్లపల్లెలో సిమెంట్‌రోడ్డుపై మురుగునీరు నిలిచి ఉన్న దృశ్యం

కలసపాడు : మండలంలోని ఎగువతంబళ్లపల్లెలో సిమెంట్‌రోడ్లపై మురుగునీరు నిలిచి రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగువతంబళ్లపల్లెలో 3వేల వరకు జనాభా నివశిస్తున్నారు. గ్రామంలో ఎక్కడా మట్టిరోడ్లు కన్పించవు. సిమెంట్‌రోడ్లను నిర్మించారు, అయితే అధికారుల అనాలోచితంగా సైడు కాలువల నిర్మాణాలను మరిచారు. దీంతో ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు ఎప్పుడూ సిమెంట్‌రోడ్లపై నిలుస్తోంది. మురుగునీటిలో దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు. కనీసం మురుగునీరు నిలిచినచోట బ్లీచింగ్ కూడా చల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి మురుగునీటి నుంచి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి
12
జమ్మలమడుగు
కడప । బుధవారం 2 ఆగస్టు 2017
జమ్మలమడుగు । పెద్దముడియం । మైలవరం । కొండాపురం । ముద్దనూరు । ఎర్రగుంట్ల

ఎమ్మార్పీఎస్ రిలేదీక్షకు బీజేపీ మద్దతు

ముద్దనూరు : స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు చేపడుతున్న రిలే దీక్షలకు మంగళవారం బీజేపీ నాయకులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. అందులో భాగంగా జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి గంగులయ్యమాదిగ మాట్లాడుతూ జరగబోవు పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టాలన్నారు.లేని పక్ష్యంలో 2019లో జరగబోవు ఎన్నికల్లో మాదిగల సత్తా చూపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రైతుల సంఘం నాయకులు రామాంజనేయరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మధు, సురేష్, రాంబాబు, మునుస్వా మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా వ్యాక్సినేషన్ ప్రారంభం





జమ్మలమడుగులో టీకాను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ తులసి, ఎర్రగుంట్లలో టీకాలు వేయిస్తున్న కమిషనర్ విజయసింహారెడ్డి, కొండాపురంలో టీకాలను ప్రారంభిస్తున్న సీఐ, తహసీల్దార్, ఉపసర్పంచు తదితరులు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణంలని బాలాజీ హైస్కూలు నందు మంగళవారం మీజిల్స్ రూబెల్లా కార్యక్రమంలో భాగంగా యూఎస్‌డబ్ల్యూసీ ఆధ్వర్యంలో ఎంఆర్ టీకాలను చైర్‌పర్సన్ తులసి ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు, పిల్లలు ఈ టీకాలు వేయించుకోవాలని ఆమె కోరారు. 1717 మందికిగాను 1705 మంది విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల..

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్లలో 12,275 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేసేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు ఎం.శిల్ప తెలిపారు. మం గళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభించారు. కమిషనర్ విజయసింహారెడ్డి, ఎంఈవో బాలశౌరమ్మ, కొత్తగా వచ్చిన హెచ్‌ంలు వసుంధరాదేవి, నారాయణలు వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్, ఎంఈవో, వైద్యురాలు మాట్లాడుతూ ఒకే వ్యాక్సిన్‌తో (ఎంఆర్) తట్టు, రూబెల్లా(అంధత్వం, వినికిడిసమస్య, గుండెసంబంధ వ్యాధులు, గర్భశ్రావం, బుద్ధిమాం ద్యం) లాంటి వ్యాధులు రాకుండా ఈ వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 09 నెలల నుంచి -15ఏళ్లలోపు చిన్నారులు ఎవరైనా వ్యక్సిన్ వేయించుకోవచ్చునన్నారు. పిహెచ్‌సీ పరిధిలోని విద్యార్థులకు ఇతర చిన్నారులకు 12,275మంది విద్యార్థులను గుర్తించి వారికి వ్యాక్సినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం బలరామిరెడ్డి, సూపర్‌వైజర్ శ్రీను, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆదరణసంస్థ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు..

ముద్దనూరు: మండలంలో మంగళవారం ప్రారంభించిన తట్టు, రూబెల్లా కార్యక్రమం విజయవంతమయ్యింది. ఎంపీపీ అగుడూరు కళావతి ఎంఆర్ కార్యక్రమాన్ని ప్రా రంభించారు. మండల కేంద్రంలోని 7 పాఠశాలల్లో విద్యార్థులకు టీకా అందించారు. పిల్లలకు దాదాపు 1010 మందికి టీకా అందించారు. సెప్టంబర్ 8వ తేదీ వరకు కా ర్యక్రమం కొనసాగుతుందని, తల్లి దండ్రులు పిల్లలకు తప్పక టీకా వేయించాలని డాక్టర్ సృజన కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ వరప్రసాద్ , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపురం..

కొండాపురం : మీజిల్స్, రుబెల్లా టీకాను తప్పక వేయించాలని కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య పేర్కొన్నారు. కొండాపురం ఉపసర్పంచు విశ్వనాతరెడ్డితో కలిసి కొండాపురం జడ్పీ హైస్కూల్లో ఈ టీకాను మంగళవారం ఆయన ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న ప్రతి చిన్నారికి ఈ టీకాను ఈనెల 8వ తేదీ లోపు వేయించాలన్నారు. ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను రక్షించేందుకు ఈ టీకా ఎంతగానో ఉపయోగపడుతుందని పీహెచ్X సీ డాక్టర్ కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబలేసు, తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, హెచ్X ఎం ఈశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దముడియం..

పెద్దముడియం : తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలని పెద్దముడియం ఇన్‌ఛార్జి వైద్యాధికారి సురేష్‌రెడ్డి కోరారు . మండల పరిధిలోని పెద్దపసపుల, పెద్దముడియం గ్రామాల్లో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. మండలంలో మొత్తం 484 మంది విద్యార్థులకు టీకాలు వేయడం జరిగిందని, వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఓబులేసు, ఇందిర, ఎఎన్ఎంలు దేవామని, ప్రశాంతి, ఎఎన్ఎంలు, రామతులశ మ్మ, బుజ్జమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం..

మైలవరం : ప్రతి విద్యార్థికి ఎంఆర్ టీకాలు తప్పనిసరి. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని అందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని మైలవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హజరయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా పరిషX ఉన్నత పాఠశాలలో ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హజరయ్య మాట్లాడుతూ ఒక టీకాతో రూబబెల్లా, తట్టు రాకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరయ్య, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్

జమ్మలమడుగు రూరల్ : వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మలమడుగులో ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలందరిని ఏకం చేసి వర్గీకరణ పోరాడే వరకు ప్రాణాలు అయినా అర్పిస్తామన్నారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, వెంకటేష్, పాపోడు, ఓబులేసు, పుల్లన్న, చిన్నయ్య, జంగాల మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండలానికి 562 గృహాలు మంజూరు

ముద్దనూరు: మండలానికి సంబంధించి 2017-18 సంవత్సరానికి గాను 562 ఎన్‌టీఆర్ గృహాలు మంజూరైనట్లు గృహనిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ముద్దనూరు 262, ఉప్పలూరు 122, యామవరం 20, బొందలకుంట 14, దేనేపల్లి 9, తిమ్మాపురం 13, కొలవలి 8, మాదన్నగారిపల్లె 22, మంగపట్నం 7, నల్లబల్లె 14, ఓబులాపురం 5, ఆర్‌జీపల్లె 9, శెట్టివారిపల్లె, 49, వేల్పుచర్ల 8 మంజూరైనట్లు ,ఒక్కొక్క ఇంటికి రూ. 1.50లక్షలు లబ్ధిచేకూరనున్నట్లు, లబ్ధిదారులు అను బంధ పత్రాలు పొంది గృహాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఏఈ తెలిపారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి

జమ్మలమడుగు రూరల్: ఆగస్టు 7వ తేదీ కడప జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ కోరారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపడుతున్నామన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు, విద్యార్థులు హాజరై మహాధర్నా జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎర్రగుంట్ల బాలుర ఉన్నతపాఠశాలకు ఇద్దరు హెచ్‌ఎంలు

● విదుల్లో చేరిన 28 మంది ఉపాధ్యాయులు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల బాలుర ఉన్నతపాఠశాలకు ఇద్దరు హెచX ఎంలు వచ్చారు. ఈబదిల్లో వసుంధరాదేవి, నారాయణలు కొత్తగా మంగళవారం ఇక్కడ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే 28 మంది ఉపాధ్యాయులు కూడా బదిలీపై ఇక్కడికివచ్చినట్లు తెలిపారు. మరో 5 మంది ఉపాధ్యాయులు నూతనంగా చేరాల్సివున్నట్లు తెలిపారు. హెచ్ఎంలు ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యాప్రకారం మరో మంది ఉపాధ్యాయులు రావాల్సి వుందన్నారు. పోట్లదుర్తి హెచ్ఎంగా అరుణకిరణ్, చిలమకూరు హెచ్ఎంగా నాగిరెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు.

7న కడపలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

మైలవరం : జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కరించి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన కడప కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. మంగళవారం మైలవరం జూనియర్ ప్రభుత్వ కశాలలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో వినాయకం అవినీతిలో తహసీల్దార్లను విచారించాలి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో ఆర్డీవోగా పని చేసి అక్రమాల్లో ప్రభుత్వానికి సరెండర్ అయిన ఆర్డీవో వినాయకం అవినీతి దందాలో ఉన్న తహసీల్దార్లపైన విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండాపురంలోని గండికోట ప్రాజెక్టు ముంపువాసుల ప్యాకేజీ విషయంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. అక్రమాల్లో జరిగిన బ్యాంకు అకౌంట్లకు తిరిగి డబ్బులు చేరుతున్నాయని, ఆ డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎవరేశారనది విచారించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పెన్షన్ కోసం పడిగాపులు



పడిగాపులు కాస్తున్న పెన్షన్‌దారులు

జమ్మలమడుగు రూరల్ : పెన్షన్ డబ్బుల కోసం వృద్ధులు, వితంతువుల, వికలాంగులు పడిగాపులు కాశారు. 1వ తేదీ ఉదయాన్నే అధికారులు వచ్చి పెన్షన్ ఇస్తారని పెన్షన్‌దారులు ముందుగానే చేరుకున్నారు. కొంతమంది ముఖం కూడా కడుగుకోకుండానే డబ్బుల కోసం వచ్చి కూర్చున్నట్లు తెలిపారు. అయినా అధికారులు మాత్రం మంగళవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక పెద్దపోస్టాఫీసు వెనుక భాగాన రద్దుకాబడిన మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి చేరారు. అప్పటికే పెన్షన్ దారులు సుమారు వంద మందికిపైగా వేచి ఉన్నారు. ఉదయం 7.30 నుంచి పెన్షన్‌దారులు ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఓ వృద్ధుడు కళ్లు తిరుగుతుండగా శక్తిలేక అదే ఆవరణలో గోడకింద పడిపోయాడు. 11 గంటలు అయినా ఈపాస్ మిషన్‌తో పనిచేయక అధికారులు, పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆన్‌లైన్ రావడంలేదని అధికారులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పంధించాలని పెన్షన్‌దారులు వాపోయారు.

కలమల్ల, సున్నపురాళ్లపల్లెలో 559 మందికి ఇళ్లులేవు

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలంలోని కలమల్ల, సున్నపురాళ్లపల్లెలో 559 మందికి ఇళ్లులేవని స్మార్ట్‌పల్స్ సర్వేలో అధికారులు సేకరించారు. వీటిపై మంగళావారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా కలమల్లలో మంగళవారం గ్రామసభను సర్పంచి నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో ఎవరైనా అభ్యంతరాలు చెప్పాలని ఎంపీడీవోతో కూడిన బృందం కోరింది. అయితే ఎవరూ తెలుపలేదు. ఇళ్లు మంజూరు కాని కొందరి దరఖాస్తులు స్వీకరించారు. ఏ ఈ బాలిరెడ్డి, కార్యదర్శి రియాజ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. నేడు చిలమకూరులో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల నుంచి అభ్యంతరాలను, ఇతర వివరాలను స్వీకరించనున్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో కే.శివకుమారి

రైతులు దేశానికి వెన్నెముక

ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి





మాట్లాడుతున్న ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు

కడప, అర్బన్ : రైతులు దేశానికి వెన్నెముకలాంటి వారు మొదటి ప్రాధాన్యం వారికే ఇవ్వాలని వారివిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీఎస్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. విద్యుత్ భవన్ లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులనుంచి ఫిర్యాదులు అనేకంగా వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని సాధ్యమైనంత వరకు తగ్గించాలని అధికారులను హెచ్చరించారు. విద్యుత్ అంతరాయాలపై అధికారులను మందలించారు. ప్రతి ఏడీఏ ఒక 33కేవీ లైన్ ను,ప్రతి ఒక 11 కేవీ లైన్ ను మరమ్మతులు చేసి వాటి మీద సమగ్రమైన నివేదికలిస్తూ అంతరాయాలు తగ్గించాలని హెచ్చరించారు. పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చిన సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణం స్పందించకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఏదైనా సమస్యలుంటే అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఈలు శోభా వలంటీర్ బ్రహ్మానందరెడ్డి, నాగరాజు, విజయన్ , జగన్ మోహన్ రెడ్డి ఏడీఏలు, ఈఆర్వో, ఏఏవో, .జేఏవోలు పాల్గొన్నారు.

వృద్ధుల సహాయార్థం

జిల్లా ప్రధాన జడ్జికి

చెక్కు అందజేత

కడప లీగల్ : గుడ్‌హార్ట్ ఫౌండేషన్ బాధిత వృద్ధుల సహాయార్థం ఏపీ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వి.ఎస్. విద్యాసాగర్ రూ. 10,000 చెక్కును జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ మేరకు జిల్లా జడ్జి తనకు అందజేసిన చెక్కును వెంటనే ఆల్‌షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న గుడ్‌హార్ట్ ఫౌండేషన్ బాధితుల వృద్ధులకు అవసరమైన రీతిలో ఖర్చుచేయాలని వ్యవస్థాపకుడు మహమ్మద్ రఫికి మంగళవారం అందజేశారు.

టీకాతో తట్టు,రూబెల్లా బారినపడకుండా చూడండి

కడప, మారుతీనగర్ : ఒక్కో టీకాతో తట్టు, రూబెల్లా వ్యాధుల బారినపడకుండా పిల్లలను కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మోక్షేశ్వరుడు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ప్రతి పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జిల్లాలో కొనసాగుతుందన్నారు. సుశిక్షితులైన ఆరోగ్యసిబ్బంది పిల్లలకు టీకా వేస్తారన్నారు. జిల్లా ఆరోగ్య విద్యాధికారి గుణశేఖర్, మైనార్టీ నాయకులు అహ్మద్‌బాష, రహమతుల్లా, ముఫ్తి గౌస్ నిజామ్, ఎంఎం హాస్పిటల్ అధినేత మహబూబ్‌పీరా పాల్గొన్నారు.

వైవీయూ హాస్టల్ విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

కడప, వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలోని జూనియర్ హాస్టళ్లలోని మెస్‌లో ఒక్కొక్క విద్యార్థికి రూ.1500 వసూ లు చేస్తూ మంచి భోజనం కూడా అందించడం లేదంటూ విద్యార్థులు, విద్యార్థి సం ఘాల నేతలు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగార్జున, వైఎస్‌ఆర్ స్టూడెంట్ యూనియన్ నేత శ్రీను, ఆర్‌వీఎస్ విద్యార్థి సంఘం నేత సీమకృష్ణ సంయుక్తంగా మాట్లాడుతూ చెడిపోయిన కూరగాయలు వాడుతున్నారన్నారు. గోబీ, తదితర పదార్థాలను చూస్తే చెడిపోయి ఉన్నాయన్నారు. హాస్టల్ చీఫ్ వార్డన్ ప్రొఫెసర్ గులాంతారిఖ్ మాట్లాడుతూ హాస్టల్స్‌లో విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని, ఫీజులు కూడా ఎక్కువ ఏమీ విధించలేదని అన్నారు. విద్యార్థి సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. పేద విద్యార్థులు కట్టలేమని చెబుతున్నారు. స్కాలర్ షిప్స్ వచ్చిన తరువాత కడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి

చైతన్యానంద స్వామీజీ

కడప, ఎర్రముక్కపల్లె : విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని శౌనక చైతన్యానంద స్వామీజీ పేర్కొన్నారు. కడప సాయిరాం జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశంలో యువశక్తి అధికంగా వుందని దాన్ని సక్రమ మార్గంలో నడిపించి ప్రపంచ దేశంలో అగ్ర భాగంగా నిలపాలన్నారు. కళాశాల డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేస్తే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ కళాశాల కీర్తి ప్రతిష్టలు దశదిశలాచాటాలని సూచించారు. అనంతరం ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.10వేలు నగదు బహుమతి అందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కళాశాల ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న స్వామీజీ

ఎన్‌సీసీ ఎంపికకు విశేష స్పందన

కడప, స్పోర్ట్స్ : 30వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో జరిగిన ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ ఎంపికలకు విశేష స్పందన లభించింది. మంగళవారం 30వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అంబరీష్ గులియా ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు దాదాపు 300మంది హాజరుకాగా అందులో 138 మంది విద్యార్థులను స్పోర్ట్స్, ఏబీ సర్టిఫికెట్స్ వున్న వారిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బనరసయ్య, ఎన్‌సీసీ ఆఫీసర్ నీలయ్య, డాక్టర్ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తగ్రూపు తెలుసుకోవాలి

కడప, ఎర్రముక్కపల్లె : ప్రతి ఒక్కరూ రక్తగ్రూపు తెలుసుకోవాలని డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా అన్నారు. కడప మున్సిపల్ హైస్కూల్‌లో మంగళవారం వెలిన్ క్రిస్టియన్ మైనార్టీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు నవీన్ , కేజే క్రిష్టఫర్, ప్రధానోపాధ్యాయురాలు కవిత,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	: గౌతమ్‌నంద
రవి	: ఫిదా
సుధ	: నాకునేనే
ప్రతాప్	: వాసుకి
అమీర్	: దండుపాళ్యం-2
రమేష్	: గౌతమ్‌నంద
తాహర్	: ముబారకన్
అప్సర	: శమంతకమణి
రాజా	: డీజే
ఎస్ఆర్	: నిన్నుకోరి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే

కఠిన చర్యలు

కడప అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి



కడప, క్రైం : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, వారిపై రౌడీషీట్ తెరుస్తామని కడప అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

Interview ఇంటర్వ్యూ

ప్రశ్న: మీ సర్కిల్ పరిధిలో ఎన్ని పోలీసు స్టేషన్లు వస్తాయి ?

జవాబు: కడప టూటౌన్ , కడప తాలూకా, చెన్నూరు పోలీసుస్టేషన్లు వస్తాయి.

ప్రశ్న: చోరీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు : ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. ప్రతి ప్రాంతంలో నిఘా వుంచి పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం.

ప్రశ్న : అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి చర్యలు చేపట్టారు ?

జవాబు : మట్కా, బెట్టింగ్, జూదం, వ్యభిచారం కార్యకలాపాలపై నిరంతరం నిఘా వుంచాం. కొందరిని అరెస్టు చేశాం.

ప్రశ్న : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎలా స్పందిస్తున్నారు ?

జవాబు : ప్రతి ఫిర్యాదును పరిశీలించి వారికి న్యాయం చేసి చర్యలు తీసుకుంటున్నాం. బాధితులకు అండగా నిలుస్తున్నాం. ప్రజలు, పోలీసులు అనే భావన లేకుండా అంతా ఒకేలా భావించే విధంగా పనిచేస్తాం.

ప్రశ్న : సైబర్‌నేరాలపై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు ?

జవాబు : ప్రస్తుతం వైట్‌కాలర్ నేరాలతో పాటు సైబర్ క్రైం ఎక్కువైంది. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అపరిచిత కాల్స్ నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదని సూచిస్తున్నాం. ప్రజల సహకారంతో నేరాలను పూర్తిస్థాయిలో కట్టడి చేస్తాం.

రైతులకు అవగాహన సదస్సు

తొండూరు: పండ్లతోటల రైతులకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో వర్మీకంపోస్టు, ఫారంపాండ్‌లపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఎంపీడీఓ మల్లీశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభాభవనంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యానశాఖ అధికారులు మాట్లాడుతూ రైతులకు వర్మీకంపోస్టు, ఫారంపాండ్‌లపై సూచనలిచ్చారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద 5 ఎకరాల్లోపున్న రైతులకు 8 రకాల పండ్ల మొక్కలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. డ్రిప్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం, ఉద్యానశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అన్ని వసతులు కల్పిస్తాం

వైద్యవిధాన పరిషత్ అభివృద్ధి కమిటీ చైర్మన్ హేమాద్రిరెడ్డి

పులివెందుల టౌన్: పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అన్ని వసతులు సమకూర్చి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని వైద్యవిధాన పరిషత్ అభివృద్ధి కమిటీ చైర్మన్ హేమాద్రిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో మార్కెట్ యార్డు చైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని టీడీపీ నేతల సహకారంతో ఈ పదవి దక్కిందన్నారు. వంద పడకల ఆస్పత్రి పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, శస్త్రచికిత్స గానీ, ఇతర వ్యాధులు ఇక్కడే నయమయ్యేందుకు కృషిచేస్తామన్నారు. ఆస్పత్రిలో సదుపాయాలు, డాక్టర్ల కొరత, మిషన్ల కొరత, ముఖ్యంగా శానిటేషన్ పై కూడా ప్రత్యేకంగా దృష్టిసారించి ఆస్పత్రిని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఆస్పత్రిలో అన్ని వసతులు కలిగేలా మా నాయకుడు శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకుసాగుతామన్నారు. ఇక్కడున్న సమస్యలను కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా అంకాళ్‌రెడ్డి, మునెయ్యను నియమిస్తూ కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీచేశారన్నారు. కమిటీ చైర్మన్‌గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారాలోకేష్‌కు, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కులశేఖర్‌రెడ్డి, బాష తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హేమాద్రిరెడ్డి

నాటిన మొక్కలను సంరక్షించాలి

24కిలోమీటర్ల మేర మొక్కలు నాటడం లక్ష్యం : ఎస్‌ఈ



అతిథి గృహంలో మొక్కలు నాటుతున్న ఎస్‌ఈ వెంకటేశ్వర్‌రావు

పులివెందుల టౌన్: మొక్కలు నాటి వాటిని సంరక్షించినప్పుడే వాతావరణ కాలుష్యం తగ్గుతుందని ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద వనం-మనంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రహదారులు, భవనాల శాఖ పరిధిలో 160 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. పులివెందుల డివిజన్ పరిధిలో 24కిలోమీటర్ల మేర మొక్కల నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రింగ్‌రోడ్డుకు ఇరువైపులా, మధ్యలో పూలచెట్లు నాటాలని నిర్ణయించామన్నారు. గండి నుంచి తలుపుల మీదుగా బత్రేపల్లె వరకు పెండింగ్‌లో ఉన్న 7కిలోమీటర్ల రోడ్డుకు రూ. 14.20కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే కడప, వేంపల్లె వాసులకు బెంగుళూరు వెళ్లేందుకు దగ్గరవుతుందన్నారు. మొక్కలు నాటిన ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించాలన్నారు. పులివెందులలో రూ. 2కోట్ల నిధులతో పూర్తయితే హామీ అకాడమి, ఆర్‌అండ్‌బీ నుంచి క్రీడల శాఖ స్వాధీనం చేసుకోవాలని అనేకమార్లు లేఖలు రాశామన్నారు. అయినా క్రీడా శాఖ స్పందించలేదన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు వివరించామన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని రోడ్లపై అధికారులతో చర్చించారు. ఆర్‌అండ్‌బీ డీఈలు రమేష్, శ్రీనివాసులు, పీబీసీ ఈఈ గీతారాణి, డీఏఓ జాఫర్ హుస్సేన్, ఏఈ మనోహర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

బీసీల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతున్న అవ్వారు మల్లికార్జున

వేంపల్లె: బీసీల రాజకీయ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున బీసీలకు పిలుపునిచ్చారు. వేంపల్లెలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 10వ తేదీ నుంచి 13 జిల్లాల్లో బీసీల రాజకీయ చైతన్య యాత్రలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బీసీలకు రాజకీయంగా తీరని అన్యాయం చేస్తున్నామన్నారు.

వందసీట్లు ఇచ్చామని చెప్పడం తప్ప ఆచరణలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే అందరు ఏకమై యాత్రలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర, డాక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740
ఎంపీడీఓ	9959558658
ఎస్ఐ	9440796978
పీఆర్ ఏఈ	9440979754
విద్యుత్ ఏఈ	9440811936
హౌసింగ్ ఏఈ	7093931133
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎంఈఓ	9966452012
ఏఓ	9966438569

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: వాసుకి
రాఘవేంద్ర	: వైశాఖం
శ్రీనివాస	: గౌతంనంద
సుజాత	: నిన్నుకోరి
వేంపల్లె	
తిరుమల	: నిన్నుకోరి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: పటేల్ సర్

ఫసల్ బీమాపై మంత్రితో చర్చిస్తా

వేంపల్లె: ప్రధాన మంత్రి ఫసల్ బీమా విషయంపై వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో మాట్లాడుతానని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. బ్యాంకుల్లో రుణాలు పొందని రైతులు ఫసల్ బీమా చెల్లించాలనుకున్నా గడువు పూర్తవడంతో చాలా మంది చెల్లించలేకపోయారని పలువురు రైతులు మండల తెలుగు యువత అధ్యక్షుడు సాంబశివారెడ్డి తదితరులు సతీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మంత్రితో మాట్లాడి ఇప్పటికి బీమా చెల్లించని రైతుల దరఖాస్తులను తీసుకునేలా మాట్లాడతానన్నారు. వేంపల్లెలో సతీష్‌రెడ్డిని నియోజకవర్గ నేతలు, ప్రజలు కలిసి అభివృద్ధి పనులు, వ్యక్తిగత సమస్యల గురించి చెప్పుకొన్నారు. పలు సమస్యలను పరిష్కరించారు.



ప్రజల సమస్యలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

శ్రీమహాలక్ష్మి దేవస్థానంలో శ్రావణ మాస పవిత్రోత్సవాలు



పులివెందుల టౌన్: శ్రావణ మాసం సందర్భంగా పులివెందులలో వెలసిన శ్రీచక్ర సహిత శ్రీమహాలక్ష్మి ఆలయంలో శ్రావణ మాస పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గత నెల 28వ తేదీ మొదటి శుక్రవారం ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు పంచాంగం రామ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆగస్టు 2న బుధవారం గణేశ విశ్వక్సేనపూజ, స్వస్తివాచనం, గోపూజ యాగశాల ప్రవేశం, పంచగవ్యం, సర్వదేవతా ఆహ్వానం, కలశస్థాపనం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. 3న పుణ్యానదీతీర్థ, సముద్రతీర్థ, సుగంధద్రవ్య, పంచామృత, పంచగవ్య సహిత అష్టోత్తరశత (108) కలశ మహాస్నపనము, శతశ్రీసూక్త పారాయణం, శ్రీమన్నారాయణ మహాసుదర్శన హోమం తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. 4వ తేదీ ఆస్థాన మండప ప్రారంభోత్సవం ఉదయం నుంచి ఉత్సవమూర్తి చరప్రతిష్ఠ, ద్వార గణేశమూర్తి ప్రతిష్ఠ, అమ్మవారి ఉత్సవమూర్తి అభిషేకం, శ్రీమహాలక్ష్మియాగం, మహాపూర్ణాహుతి, శిఖర కలశ సంప్రోక్షణం మహదాశీర్వచరనం, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయి. మధ్యాహ్నం మహాప్రసాదం, సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం జరగనున్నాయి. 5న శనివారం శ్రీమహాలక్ష్మి శ్రీమన్నారాయణుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

దువ్వూరు : మండల పరిధిలోని బాలాయపల్లెకు చెందిన ఎం.వెంకటమ్మ (80) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. సోమవారం ఏకోపల్లె వద్ద కడప- కర్నూలు జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వెంకటమ్మను చాగలమర్రిలోని కేరళ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విద్యాసాగర్ తెలిపారు.

ఎమ్మార్ టీకా... పిల్లలకు వరం



మైదుకూరు వాసవీ హైస్కూల్‌లో ఎమ్మార్ టీకా వేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగసింహ



మైదుకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో టీకా వేస్తున్న వైద్యులు

మైదుకూరు : ప్రాణాంతకరమైన తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు సంబంధించిన ఎమ్మార్ టీకా పిల్లలకు వరం అని మండల తహసీల్దారు నాగేశ్వరావు పేర్కొన్నారు. వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం వివిధ పాఠశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేసి టీకా వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దారు నాగేశ్వరరావుతో పాటు మున్సిపల్ చైర్మన్ రంగసింహా, కమిషనరు కృష్ణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ గుండం రాజు సుబ్బయ్యలు వివిధ ప్రాంతాల్లో చేపట్టిన టీకా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఒకే టీకా ద్వారా తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చని పేర్కొన్నారు. మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు టీకా వేస్తారన్నారు. ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. న్యూమోనియా, అతిసారం, అంధత్వం, వినికిడి లోపం, బుద్ధిమాంద్యం, పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాదులను నివారించవచ్చని వైద్యులు సూచించారని తెలిపారు. పట్టణంలోని వాసవీ,సెయింట్‌జాన్స్, గ్లోబల్ తదితర పాఠశాలల్లో పాటు పట్టణంలోని వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిలోనూ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పిల్లలకు టీకా ద్వారా వేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి సుధావాణి, ప్రాజెక్టు అదికారి కొండయ్య, వైద్యులు వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది రాజ, సీతామహాలక్ష్మి, సుబ్బరాయుడు, జనార్ధన్,పుష్పాంజలి,రెడ్డమ్మ తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు...

దువ్వూరు : 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎమ్మార్ టీకాలు వేయించుకోవాలని స్థానిక వైద్యాధికారి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న 2444 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఎంఆర్ టీకాలు వేయడం ద్వారా తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా ఉండడమే కాకుండా, భవిష్యత్‌ లో వాటి లక్షణాలు కూడా కనిపించవన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆపోహలు వీడి తమ పిల్లలు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు శ్రీరామయ్య, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం కోసమే ఎమ్మార్ టీకా

బ్రహ్మంగారిమఠం : పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు బాలబాలికలకు తప్పనిసరిగా ఎంఆర్ టీకాను వేయించాలని మండలాధ్యక్షుడు దేవర్ల చక్రవర్తి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చైర్మన్ డాక్టర్ బాలాగౌడ్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లాపరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఎంఆర్ టీకాను వేశారు. అలాగే బస్వాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎన్ వి రమణయ్య, గురుకుల పాఠశాలలో స్థానిక అంగన్వాడీ టీచర్ అనురాధతోపాటు, వైద్యబృందంచే విద్యార్థులకు టీకాలను వేశారు. అనంతరం బాలాగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన టీకాను తప్పనిసరిగా వేయించాలని వారు తెలిపారు. అనంతరం వైద్యాధికారిణి మేరి సుజాత మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 9 పాఠశాలల్లో 2,716 మందికి వేయాల్సి ఉండగా, 2,235 మందికి రూబెల్లా వ్యాక్సిన్ ను వేశామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.పుల్లయ్య, హెల్త్‌సూపర్‌వైజర్ రమణ, హెల్త్‌అసిస్టెంట్లు రామతీర్థం, వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

ప్రతి పిల్లవాడికి ఎంఆర్ టీకా వేయించండి

ఖాజీపేట: 9 నెలలు నుంచి 15 ఏళ్ల లోపు వున్న చిన్నారులందరికీ ఎంఆర్ టీకా తప్పని సరిగా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి ఎన్.కొండయ్య పేర్కొన్నారు. స్థానిక టీచర్స్ కాలనీలోని ఎంఆర్ టీకా వేసే సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ టీకా గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతి పిల్లవాడికి టీకా వేయించి వ్యాధులను దూరం చేయాలన్నారు. అనంతరం మండల వైద్యాధికారి ఫణీంద్ర మాట్లాడుతూ ఖాజీపేట, రంగాపురం, కె.సుంకేసుల, మిడుతూరు, తుడుమలదిన్నె, కేంద్రాలలో వైద్య బృందం పర్యటించి సలహాలు, సూచనలు తెలిపారన్నారు. మొదటి రోజు 2090 మంది పిల్లలకు టీకా వేశామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు ఎమ్.రాఘవయ్య, పి.శివశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఖాజీపేటలో టీకా సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారిర కొండయ్య



టీకాలు వేస్తున్న వైద్యశాఖ అధికారి



ఎంఆర్‌టీకా సదస్సులో పాల్గొన్న మండలస్థాయి అధికారులు

కల్వర్టు నిర్మించారు...పూడిక తీయడం మరిచారు



కాలువలో పూడికను అలాగే వదిలేసిన కాంట్రాక్టర్లు

మైదుకూరు రూరల్ : కాంట్రాక్టర్లకు పనులు పూర్తి అయ్యి కాకమునుపే బిల్లు చేసుకుంటే చాలు.. ఇక మిగతా పనులు గాలికి వదిలేస్తారు. ఇందుకు నిదర్శనం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని పాత బాల శివ బాలికల పాఠశాల భవనం పక్కన ఉన్న కడ్డీల వంకపై నిర్మించిన కల్వర్టు పనులు పూర్తి అయ్యాయి. కల్వర్టుపై వాహనాలు తిరిగుతున్నాయి. కానీ కల్వర్ట్ కింద ఉన్న కాలువలో నిర్మాణంలో భాగంగా కుప్పలు తెప్పలుగా ఉన్న మట్టిని కాలవలో అలానే వదిలేశారు.

అసలే వర్షాకాలం ఏ సమయంలోనైనా వర్షం పడితే మాత్రం వర్షం నీరు అంతా మురుగునీరుతో కలిసి అటువైపు దిగువ ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి వస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి పూడికను తీయాలని స్థానికులు కోరుతున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

సినిమాగైడ్

మైదుకూరు

విజయ్	: నిన్నుకోరి
భారత్	: శమంతకమణి
వెంకటేశ్వర	: డీజే (దువ్వాడ జగన్నాధం)

ఖాజీపేట

రాజ్	: ఫిదా

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

బీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌ను సందర్శించిన విదేశీ విద్యార్థులు



విద్యార్థులతో కలిసి వున్న విదేశీ బృందసభ్యులు

ఖాజీపేట : మండల పరిధిలోని కొత్తనెల్లూరు సమీపంలో వున్న బీరం శ్రీధర్ రెడ్డి స్కూల్‌ను మంగళవారం ఇంటెన్ అండ్ జాబ్ ఇంటర్నేషనల్ స్టాకప్ వారి ద్వారా విదేశీ విద్యార్థుల బృందం పరిశీలించింది. బిజినెస్ మేనేజ్‌మెంట్ చదువుతున్న పోర్చుగల్‌కు చెందిన కత్రినా, టొనిషియాకు చెందిన మౌన, ఈ జిప్టుకు చెందిన షకీర్ మోసెన్, ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్, మలేషియాకు చెందిన పీకే, చైనాకు చెందిన బెన్నిలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అధ్యయనంచేయడానికి వచ్చారు. వారు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని భారతీయ సంస్కృతి విశిష్టతను కొనియాడారు. చిన్న పిల్లలతో కలిసి వారు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. విదేశీ సభ్యులను పాఠశాల కరస్పాండెంట్ భీరం సుబ్బారెడ్డి డైరెక్టర్ బీరం శ్రీకాంత్ రెడ్డిలు సన్మానించారు.